జూన్, 2014

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 5 పేజీలు: 68 వెల: రూ. 20/-

## గ్రామాభివృద్ధికి పంచాయితీ ప్రభుత్వాలను బలపరచాలి



UNEP

THINK·EAT·SAVE
WORLD ENVIRONMENT DAY 5 JUNE

## పర్యావరణ పరిరక్షణ – ఆహార భద్రత ప్రజల సాధికారికత దిశగా పయనం




మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ ఆర్. రేమండ్ పీటర్ ఐ.ఏ.ఎస్., ఆ శాఖ కమీషనర్ శ్రీ శశిభూషణ్ కుమార్, ఐ.ఏ.ఎస్., అదే శాఖ డైరెక్టర్ శ్రీమతి కరుణ, ఐ.ఏ.ఎస్., ఎ.ఎమ్.ఆర్ - అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఏ.ఎస్., తదితరులు.




బహుమతులు అందుకుంటున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు అమలుచేయు అధికారులు

ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 5

జూన్, 2014

ఎడిటర్
**జి.డి. ప్రియదర్శిని** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**డా॥ సి. నాగరాజు**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్టన్ ఆఫ్సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

AMR-APARD Estd. 1954

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం .......... 4
మండల పరిషత్ అభివృద్ధి అధికారి విధులు – బాధ్యతలు .......... 5
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జెడ్‌పిటిసి – ఎంపిటిసి ఎన్నికల ఫలితాలు .......... 13
మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు .......... 14
ప్రపంచీకరణ – వినియోగదారుల హక్కులు – సవాళ్ళు .......... 15
ఆంధ్రప్రదేశ్ విభజన .......... 19
మండల పరిషత్ సామాజికాభివృద్ధి .......... 24
ప్రధానమంత్రి నరేంద్రమోడి .......... 27
కేంద్ర కేబినెట్ మంత్రివర్గం .......... 28
కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు .......... 29
సార్వత్రిక ఎన్నికలు – 2014 ఫలితాలు .......... 30
అభివృద్ధి పథకాలలో సామాజిక తనిఖీ .......... 31
ఎవరెస్ట్‌ను గురుకుల విద్యార్థులు అధిరోహించారు .......... 33
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు .......... 34
మానవ హక్కులు – స్థానిక ప్రభుత్వాలు .......... 36
పంచాయితీ రాజ్ వ్యవస్థలు – పర్యావరణ పరిరక్షణకు మహిళలు పూనుకోవాలి .......... 39
స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల శిక్షణా కార్యక్రమాలు–ఆవశ్యకత .......... 40
వాటర్ షెడ్ యాజమాన్యాన్ని మెరుగు పరచుకోవడం ఎట్లా ? .......... 42
అధికార వికేంద్రీకరణ – మూడంచెల పి.ఆర్. ప్రభుత్వం .......... 44
ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సంస్థలు పి.ఆర్.ఐ. ప్రజా ప్రతినిధుల దృక్పదం .......... 49
మండల పరిషత్ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ .......... 53
గ్రామ పంచాయతీపాలన సంబంధిత చట్టాలు .......... 60

# పర్యావరణ పరిరక్షణకు స్థానిక ప్రభుత్వాల కృషి

భారతీయ జీవన విధానంలో స్థానిక పంచాయితీ ప్రభుత్వాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. కాని వాటికి ప్రత్యేక గుర్తింపు లేదు. కారణం అభివృద్ధి అనేది అబ్‌స్ట్రాక్ట్/అవ్యక్తీకృత భావన, ప్రజలకు కనిపించదు. రోడ్లు, గృహాలు, మరుగుదొడ్లు కడితే వాటి భౌతిక స్వరూపం కనిపిస్తుంది. విజ్ఞానం, తెలివితేటలు, సత్ ప్రవర్తన అనేవి కనిపించని అంశాలు. వీటి ఆధారంగానే మన శాస్త్రవేత్తలు వారి పనితీరును నిర్ణయిస్తారు. వాతావరణ సమతౌల్యంను స్థానికంగా నిర్వహించకపోతే ఆయా ప్రాంతాలలో వెలితి కలిపిస్తుంది. ఆ వెలితిని పూడ్చేందుకు స్థానిక పంచాయితీలు చొరవ తీసుకొనవలయును. ముఖ్యంగా కొన్ని గ్రామాలలో త్రాగునీరు లభించక కలుషితనీరునే త్రాగడం జరుగుతుంది. భూగర్భజలాలో సున్నం, ఇసుక, ఖనిజ లవణాలుండుట ద్వారా క్షయ వాధికి గురి అవుతుంటారు. లేదా పేగు సంబంధమైన వ్యాధులు లేదా పేగుల్లో రాళ్ళు ఏర్పడటంలాంటివి రాగా వాటికి సరియైన వ్యాధి నిర్ధారణ లేకపోవడంతోను, వ్యాధి గ్రస్తులకు సరియైన నివారణ చర్యలు తీసుకోలేకపోతున్నారు. తమ వారిని వ్యాధుల నుండి పరిరక్షించని స్థితి, త్రాగు నీటి చెరువుల్లో, వాగులు, కుంటల్లో నీరు మంచిగా ఉన్న వాటిని వినియోగించడం. మూలంగా పలు వ్యాధులకు గురి అగుచున్నారు. కనుక పంచాయితీ సర్పంచులు వార్డు మెంబర్లు ఆ చెరువులో త్రాగునీరుపై కాలుష్యం ముఖ్యంగా చేపల పెరుగుదలకు వాడే రసాయనాల వలన ఆ నీరు కలుషితమై ప్రజలపై పలు రకాల ప్రభావం చూపటాన్ని గమనించాలి. వాటి నివారణ పంచాయతీ ప్రభుత్వాల బాధ్యత. కాని గ్రామ రాజకీయాలు, పరిస్థితుల ప్రభావం వలన గ్రామ, స్థానికగా నిర్ణయలు చేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ముఖ్యంగా ఆర్థిక దిగ జారుడు స్థితి, ఆరోగ్యంతో బాధ పడుతూ సహాయం కొరకు ఎదురుచూసే స్థితిని పంచాయతీ ప్రభుత్వాలు ఆదుకుని పరిష్కారం చూపాలి. అందుకు గ్రామసభ ఐక్యతతో పనిచేయాలి. గ్రామ సభలో వ్యక్తం చేసిన కాలుష్య నివారణ చర్యలు చేపట్టి వాటి బారి నుండి కాపాడాలి. ఇందుకు స్థానిక ప్రభుత్వాలకు కేరళలలో పనిచేస్తున్న పంచాయతీల వలె స్వయం ప్రతి ప్రత్తి, స్వావలంబనను ప్రోత్సహించి, నిధుల సమకూర్చడం రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి. అంతేగాక పర్యావరణ సమతౌల్యంను కాపాడేందుకు యిచ్చే నిధులు గ్రామ పంచాయతీలకు చేరే విధంగా చూడవలసిన బాధ్యత పర్యావరణ శాఖాధికారులపై ఉంది.

దేశంలో గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే పట్టణాలు పతిష్టంగా ఉంటాయి. ఇందుకు ప్రతి పౌరునికి గ్రామ సభ ద్వారా అవగాహన కల్పించి కనీస రీతిన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొనేలా చూసుకొనవలయును. అందుకు ప్రభుత్వం సహాయం అందించుతున్న శౌచాలయ ఆర్థిక సహాయంను ఉపయోగించుకొని పరిశుభ్రతను పాటించవచ్చు. ప్రతికుటుంబం అలా చేసినయెడల గ్రామమంతా బాగుపడుతుంది. గ్రామం స్థాయిలో శ్రద్ధ చూపిస్తే ప్రతి వాతావరణ కాలుష్యంను నివారించవచ్చును ఉదా॥ ప్రవహించే నీటి త్రాగడం వలన ఉపయోగాలు ఎన్నో ఉంటాయి, ఈత అడ్డం వలన మనిషి శరీర ఆరోగ్యం ఎంతో మెరుగవుతుంది. ప్రకృతి అందించిన ఎన్నో మూలకాల వలన, కాలానుగుణంగా ఆహారనియామాలు అవలంభించుట వలన ఎన్నో ఫలితాలున్నాయి. ప్రకృతి మన తల్లి ఒడి లాంటిది ఆ పకృతి వాతావరణ సమతౌల్యంను కాపాడుకుంటుంటే అదే మనలను కాపాడుతుంది.

( జి.డి. ప్రియదర్శిని )

# మండల పరిషత్ అభివృద్ధి అధికారి విధులు - బాధ్యతలు

**మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మండల పరిషత్తు యొక్క ముఖ్య కార్యనిర్వాహణాధికారిగా వుంటాడు. మండల పరిషత్తుకు సంబంధించిన దైనందిన వ్యవహారములన్నింటిని యం.పి.డి.ఓ. నిర్వహిస్తాడు. మండలములోని గ్రామ పంచాయితీలపై పర్యవేక్షణాధికారమును కలిగివుంటారు. 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టమునందలి సెక్షన్ 167 ప్రకారము ఈ క్రింది అధికారములు మరియు బాధ్యతలు కలిగియుంటాడు.**

**1. చట్టపరమైన అధికారాలు :**

- మండల పరిషత్తు తీర్మానములను అమలు పరిచే ప్రధానమైన బాధ్యతను కలిగియుంటారు.
- అధ్యక్షుని అనుమతితో నెలకు ఒక సర్వసభ్య సమావేశము జరుగునట్లు ఏర్పాటు చేయవలెను.
- గత సమావేశపు తేదీ నుండి 90 రోజులలోపు మరియొక్క సమావేశము ఏర్పాటు చేయనిచో సంబంధిత నియమముల క్రింద క్రమ శిక్షణ చర్యకు బాధ్యుడగును.
- **90 రోజులలోపు సమావేశము జరుపుటకు అధ్యక్షుడు అనమతించనిచో యం.పి.డి.ఓ. స్వయముగా సమావేశము ఏర్పాటు చేయవచ్చును.**
- మండల పరిషత్తు సమావేశమునకు హాజరై, చర్చలలో పాల్గొనవచ్చును. ఓటు చేయుటకు తీర్మానమును ప్రతిపాదించుటకు అర్హత లేదు.
- గత సమావేశము యొక్క ప్రొసీడింగ్స్‌ను (చర్య తీసుకొన్న నివేదికను) తదుపరి సమావేశమునందు మండల పరిషత్ సభ్యులందరికి సర్క్యులర్ రూపంలో అందించాలి.
- యం.పి.డి.ఓ. ప్రతి సం॥ము నవంబరు 30వ తేదీలోపల మండల బడ్జెట్ తయారు చేసి మండల పరిషత్ ఆమోదం పొంది జిల్లా పరిషత్ ఆమోదము కొరకు జనవరి 15వ తేది లోపల పంపవలెను.
- సంవత్సరిక లెక్కలను తయారు చేసి మండల పరిషత్ ఆమోదముతో ఏప్రిల్ 30వ తేదీ లోపు లోకల్ ఫండ్ ఆడిటర్ మరియు జిల్లా పరిషత్‌నకు సమర్పించాలి.
- యం.పి.డి.ఓ. మండల పరిషత్ పరిపాలనా నివేదికను (అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు) తయారు చేసి మండల పరిషత్ ఆమోదము పొంది ప్రతి సం॥ము మే నెల 30వ తేది లోపల జిల్లా పరిషత్తుకు పంపవలెను.

**2. పరిపాలనా అధికారాలు :**

- మండల పరిషత్తునందు పనిచేయు మొత్తము సిబ్బంది యం.పి.డి.ఓ. నియంత్రణ క్రింద వుంటారు.
- గవర్నమెంట్‌చే బదిలీ చేయబడిన సంస్థల యొక్క సిబ్బంది కూడా యం.పి.డి.ఓ., పర్యవేక్షణ క్రింద వుంటారు.
- పంచాయితీ సెక్రటరీలు యం.పి.డి.ఓ. నియంత్రణలో వుంటారు.
- ఎం.పి.డి.ఓ. నెలకు 16 రోజులు పర్యటన చేయాలి. తప్పనిసరిగా రెండు రాత్రులు గ్రామాలలో బస చేయాలి.
- ఎస్.టి./ఎస్.సి./బి.సి. హాస్టళ్ళను తనిఖీ చేసే అధికారాము వుంది.
- మండల పరిషత్తు అభివృద్ధి అధికారి యావత్తు రికార్డులకు కస్టోడియన్‌గా వుంటాడు (మినిట్స్ పుస్తకములతో సహా-జి.ఓ.ఎం.ఎస్.నెం. 218, తేదీ : 31-3-1995).
- ప్రభుత్వ నయమ నిబంధనలకు మరియు చట్టానికి విరుద్ధంగా మండల పరిషత్ చేసిన తీర్మానాలను రద్దుపరచుటకు యం.పి.డి.ఓ. గారు జిల్లా కలెక్టరు, అవసరమైతే ప్రభుత్వము దృష్టికి తీసుకుపోవలెను (సెక్షన్ 243)
- మండల పరిషత్తుకు సంబంధించిన సాధారణ ముద్ర (కామన్ సీల్) యం.పి.డి.ఓ. కస్టడీలో వుండి, వ్యక్తిగతముగా జవాబుదారీ వహించి, అవసరం వచ్చినప్పుడు న్యాయబద్ధముగా ఉపయోగించాలి.

**3. విద్యా సంబంధిత అధికారాలు :**

- మండల పరిషత్తు పాఠశాలలకు సెక్రటరీ మరియు కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తారు.
- మండల విద్యా కమిటీకి వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.
- మండల పరిధిలో టీచర్ల బదిలీలందు మెంబరుగా వ్యవహరిస్తారు.
- మండల పరిషత్ పాఠశాలలను సందర్శించి, విద్యా ప్రమాణాలన మెరుగుపర్చాలి.

**4. ఆర్థిక నిర్వహణ సంబంధిత అధికారాలు :**

- అధ్యక్షుని సంప్రదించి 500 రూపాయలకు మించకుండా మండల పరిషత్తు చరాస్థిని విక్రయించవచ్చును.
- రూ॥ 500 ఖర్చును అధ్యక్షుని అనుమతితో మంజూరు చేయవచ్చును.
- మండల పరిషత్ చేసిన తీర్మానాలకు అనుగుణంగా ప్రతిపనికి పరిపాలనా ఆమోదం ఇవ్వాలి.

**5. గ్రామ పంచాయితీలపై నియంత్రణ :**

- యం.పి.డి.ఓ. గ్రామ పంచాయితీకి సంబంధించిన మొత్తము

రికార్డులను, డాక్కుమెంట్లు, పంచాయితీ, ప్రభుత్వ గ్రాంటు ద్వారా చేపట్టు వివిధ పనులను తనిఖీ చేయవచ్చును.

- మండల అభివృద్ధి అధికారి మండల పరిధిలో కనీసం నెలకు 3 గ్రామ పంచాయితీలను తనిఖీ చేసి సదరు నివేదికలను జిల్లా పంచాయితీ అధికారికి నివేదించాలి. (సర్క్యూలర్ 115/సిపిఆర్.)

**6. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయుట :**

- ఎస్.జి.ఆర్.వై. స్కీమ్ 1 మరియు 2 లకు కేటాయించిన నిధుల ద్వారా జరుగుచున్న పనులపై పూర్తి పర్యవేక్షణ, నియంత్రణాధికారమును కలిగియుంటారు.
- మండల పరిధిలో డ్వాక్రా/స్వయం సహాయక సంఘాలు/ సి.ఎం.ఇ.వై./యువశక్తి సంఘాలు/ పేదరిక నిర్మూలనలో ప్రభుత్వము చేపట్టు వివిధ సంక్షేమ కార్యక్రమములపై పూర్తి పర్యవేక్షణ అధికారమును యం.పి.డి.ఓ. కలిగి యుంటారు.
- మండల పరిషత్తు నిధులు, ప్రభుత్వము ద్వారా మండల పరిషత్తుకు వచ్చే నిధుల ద్వారా జరుగు అభివృద్ధి పనుపై పూర్తి తనిఖీ, పర్యవేక్షణ అధికారమును యం.పి.డి.ఓ. కలిగియుంటాడు.
- వివిధ పథకములకు లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా బ్యాంకర్లతో కలిసి సంయుక్తముగా ఎంపిక చేసే మండల కమిటీకి కన్వీనరుగా వ్యవహరిస్తాడు.
- మండల పరిషత్తుకు రావలసిన బకాయిలను జప్తుల ద్వారా వసూలు చేయుటకు అనుమతికొరకు బాకీ అంశముల గురించి ఒక ప్రత్యేక నివేదికను జిల్లా కలెక్టరుకు పంపాలి. (సెక్షన్ 254)

## మండల పరిషత్తు సమావేశములు (సెక్షన్-160)

(జి.ఓ.ఎం.ఎస్.నెం. 218, పి.ఆర్. & ఆర్.డి.రిలీఫ్ (మండల్స్ -2) శాఖ తేది : 31-09-95)

మండల పరిషత్తు తన సమావేశాలలో వివిధ అంశాల మీద, సమస్యల మీద నిర్ణయాలు తీర్మాణాల రూపంలో తీసుకుంటుంది. చట్ట పరంగా తీసుకొనే ఈ నిర్ణయాలు ఆయా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తాయి. ఇంతటి ప్రాముఖ్యత వున్న నిర్ణయాలు ప్రజా స్వామ్య బద్ధంగా ఒక పద్ధతిని పాటించి తీసుకోవలసి వుంటుంది. కార్యవిధానాన్ని పాటించని నిర్ణయాలకు చట్ట బద్ధత ఉండదు. కాబట్టి మండల పరిషత్ సమావేశాలు నిర్వహించే విధానం గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉంది.

**సమావేశాల నిర్వహణలో అధ్యక్షుని పాత్ర :**

మండల పరిషత్ అధ్యక్షులు ప్రజాసామన్యల గురించి చర్చించడానికి, ప్రజలకు సౌకర్యాలను కలుగజేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడానికి, అమలులో ఉన్న కార్యక్రమాలు సమీక్షించడానికి నెలకొక సమావేశం నిర్వహిస్తారు. అవసరమనుకుంటే ఎన్ని సార్లయిన అధ్యక్షులవారు సమావేశం నిర్వహించవచ్చు.

**సమావేశంలో పాల్గొనుటకు అర్హత ఉన్న సభ్యులు :**

- యం.పి.టి.సి. సభ్యులు (సెక్షన్ 151)
- ఆయా నియోజక వర్గాల పరిధిలో పూర్తి కానీ, పాక్షికంగా కాని ఉన్న ఆయా మండల పరిధి కలిగి ఉన్న శాసన సభ్యులు, లోక్‌సభ సభ్యులు (సెక్షన్ 149-1)
- మండల పరిధిలో ఓటరుగా నమోదు కాబడిన శాసన మండలి సభ్యులు మరియు రాజ్యసభ సభ్యులు (సెక్షన్ 149-2)
- కో-ఆప్ట్ చేయబడిన మైనారిటీలకు సంబంధించిన ఒక సభ్యుడు/సభ్యురాలు.

**శాశ్వత ఆహ్వానితులు :**

జిల్లా పరిషత్ ఛైర్మన్, జిల్లా కలెక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్, జడ్.పి.టి.సి., సభ్యులు, మండల పరిధిలోని అన్నిగ్రామ పంచాయితీల సర్పంచ్‌లు (సెక్షన్ 158)

**ప్రత్యేక ఆహ్వానితులు :**

మండలపరిషత్ సమావేశంలో ఏదైనా ప్రత్యేక విషయం పై చర్చించు సందర్భంలో ఆ విషయంపై ప్రత్యేక అనుభవము మరియు విషయ పరిజ్ఞానం గల ఒక వ్యక్తిని సలహా సంప్రదింపులకు సమావేశ అధ్యక్షుడు ఆహ్వానించవచ్చును. వీరు ఏ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ క్రియాశీల సభ్యులు కాకూడదు (సెక్షన్. 159)

**సమావేశములకు నోటీసు ఇచ్చే విధానము : (జి.ఓ. 506 తేది : 6.8.1994లో వివరించబడినది)**

నోటీసు అందవలసిన సభ్యుడు మండల పరిషత్తు ముఖ్య కార్యస్థానములో నివసిస్తుంటే సాధారణ సమావేశానికి కనీసము 6 రోజులు ముందు అత్యవసర సమావేశానికి కనీనము 2 రోజుల ముందు నోటీసు సభ్యునికి స్వయంగా అందించవచ్చు. సభ్యులు లేకపోతే కుటుంబములో పెద్దలకు గాని, సేవకులకు గాని ఇవ్వవచ్చును. ఇంటిలో ఎవరు లేనిచో నోటీసును ఇంటి ఆవరణలో సరిగా కన్పించునట్లు అతికించవలెను.

నోటీసు అందవలసిన సభ్యుడు మండల ముఖ్య కార్యస్థానంలో నివసించకపోతే, సాధారణ మరియు ప్రత్యేక సమావేశపు నోటీసులను కనీసము 10 రోజుల ముందుగా, అత్యవసర సమావేశపు నోటీసులను కనీసం 6 రోజుల ముందుగా సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగ్ ద్వారా సభ్యుని చిరునామాకు పంపాలి.

**సమావేశము ఏర్పాటు చేసే ముందు పాటించవలసిన కొన్ని ముఖ్య విషయములు:**

- సమావేశము నిర్వహించే తేదీ సమయము, స్థలము మండల పరిషత్ అధ్యక్షుడు నిర్ణయిస్తారు.

- సమావేశము అజెండాను ఎం.పి.డి.ఓ. అధ్యక్షులతో సంప్రదించి తయారుచేయాలి. అజెండా తెలుగులోనే ఉండాలి.
- సమావేశము నిర్వహించే తేది, సమయము, స్థలము, అజెండా సభ్యులకు తెలియపరుస్తూ ఎం.పి.డి.ఓ. సభ్యులకు నోటీసు పంపుతారు. ఈ విధంగా తెలియజేయకుండా ఏ సమావేశము జరుపరాదు.
- పార్లమెంట్ గాని, రాష్ట్ర శాసనసభ సమావేశాలు గాని జరుగుచున్నప్పుడు. మండల పరిషత్తు సమావేశము ఏర్పాటు చేయకూడదు. తప్పని పరిస్థితులలో సెలవు రోజులలో జరుపుకోవచ్చు. అయితే సమావేశం జరిగిన తరువాత 90 రోజులలో మరొక సమావేశం జరుగకుండా కాలము దాటిపోవు సందర్భంలో శాశన సభ కానీ, పార్లమెంటు ఉభయ సభలలో ఏదేని కానీ సామవేశము జరుగుచున్నను మండల పరిషత్ సమవేశము శెలవు దినాలలో ఏర్పాటు చేయవచ్చును.
- సమావేశము తప్పనిసరిగా మండల హెడ్ క్వార్టరులోనే ఏర్పాటు చేయాలి.
- మండల పరిషత్తు సమావేశాలను ప్రత్యేక అనుమతితో ప్రజలు తిలకించవచ్చును. అయితే విశ్వాస రాహిత్యం ప్రకటించే సమావేశంలో మాత్రం రెవెన్యూ డివిజనల్ అధికారి పరిస్థితిని బట్టి మొత్తం ప్రజానీకాన్ని గానీ లేదా ప్రత్యేకంగా ఒక వ్యక్తిని గానీ సమావేశం నుండి బయటకు వెళ్ళవలసిందిగా ఆదేశించవచ్చు.

## వివిధ రకాల సమావేశములు

**సాధారణ సామవేశములు :**

- మండల పరిషత్ సాధారణ సమావేశం ప్రతినెల జరగాలి మరియు మండల పరిషత్ అధ్యక్షుడు కోరిన ఇతర సమయాలలో సమావేశం నిర్వహించాలి. 90 రోజులలోపు సామవేశము నిర్వహించడానికి అధ్యక్షుడు అనుమతిని ఇవ్వకుంటే యం.పి.డి.ఓ. తానే సభ్యులకు శాశ్వత ఆహ్వానితులకు నోటీసు ఇచ్చి సమావేశం ఏర్పాటు చేయాలి. అలా చేయనిచో యం.పి.డి.ఓ. క్రమశిక్షణ చర్యకు గురికావలసి వస్తుంది.
- కనీసం ఆరురోజుల వ్యవధితో సభ్యులకు ఎజెండాతో పాటుగా నోటీసు ఇవ్వాలి.
- నియమబద్ధంగా ఏర్పాటు చేసిన సమావేశమును, అప్పుడు ఉన్న మొత్తం సభ్యులలో 50 శాతము సభ్యులు వాయిదా వేయమని వ్రాతపూర్వకంగా కోరితే తప్ప వాయిదా వేయుటకు వీలు కాదు.

**అత్యవసర సమావేశములు :**

మండల పరిషత్తు అధ్యక్షులు సభ్యులతో అత్యవసరంగా చర్చించాలని భావించినప్పుడు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. తక్కువ వ్యవధితో నోటీసు అంటే కనీసము రెండు రోజుల వ్యవధితో సభ్యులకు శాశ్వత ఆహ్వానితులకు నోటీసు ఇచ్చి సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు.

**ఉదాహరణకు :**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసర పరిస్థితులలో నిర్ణయాలు చేయవలసినప్పుడు.

**ప్రత్యే సమావేశము :**

- అధ్యక్షుని, ఉపాధ్యక్షుని ఎన్నిక, బడ్జెట్ ఆమోదం మొదలగునవి ప్రత్యేక సమావేశాలలో చర్చించాలి. ఈ సమావేశాలలో ఒకే ఒక్క అంశంపై నిర్ణయం తీసుకోవలెను.
- స్పష్టంగా ఏడు దినాలు ముందు నోటీసు లేకుండా ఎందునిమిత్తం సామవేశం జరుగుచున్నదో తెలుపకుండా స్పష్టంగా సలము, సమయంతో సహా సమావేశము తేదీని విడివిడిగా ప్రతి సభ్యునికి సమాచారం ఇవ్వకుండా ఏ ప్రత్యేక సామావేశం జరపడానికి వీలులేదు.

**అభ్యర్థన సమావేశము (రిక్విజేషన్ సమావేశము) : (రూల్ - 6(1))**

- మండల పరిషత్‌లో అప్పుడు ఉన్న సభ్యులలో 1/3 వంతు మంది సభ్యులు సంతకం చేసి లిఖిత పూర్వకంగా రిక్విజేషనుతో ఏదైనా ఒక అంశాన్ని చర్చించాడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరినప్పుడు అధ్యక్షుడు అందుకుగాను ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయాలి. (రూల్-6(1)).
- ప్రత్యేక సమావేశానికి రిక్విజిషన్ అందిన మూడు రోజులలోగా అధ్యక్షుడు సమావేశాన్ని ఏర్పాటు చేయనట్లయితే రిక్విజేషను సంతకము చేసిన సభ్యులు సమావేశాన్ని రూల్-7 నిబంధనలకు లోబడి తామే సమావేశాని పిలువచ్చు. (రూల్ -6(1))
- రూల్-7 ప్రకారం ఏడు దినాల (నోటీసు అందించిన తేదీ మరియు సమావేశము తేది మినహా) ముందు నోటీసు లేకుండా, ఎందునిమిత్తం సమావేశం జరుగుచున్నదో తెలుపకుండా స్పష్టంగా స్థలము, సమయంతో సహా సమావేశము తేదీని విడివిడిగా ప్రతి సభ్యునికి సమాచారం ఇవ్వకుండా ఏ ప్రత్యేక సమావేశము జరగడానికి వీలులేదు (రూల్ - 7(1)).
- సంతకము చేసి లిఖిత పూర్వక రిక్విజిషన్ ద్వారా ప్రత్యేక సమావేశాన్ని కోరిన సభ్యులు ఇతర సభ్యులకు విడివిడిగా పంపే డ్రాఫ్టు నోటీసును మండల అభివృద్ధి అధికారి ధృవీకరించాలి. (రూల్ -6(2))
- సక్రమంగా ఏర్పాటయిన మండల పరిషత్ సమావేశాన్ని మొత్తం సభ్యులలో కనీసం సగం మంది కోరితే తప్ప మరో తేదీకి వాయిదా వేయడానికి వీలు లేదు. (రూల్ - 7(2))

**సమావేశాలకు అధ్యక్షత :**

- ప్రతి సమావేశానికి మండల పరిషత్తు అధ్యక్షులు, అధ్యక్షులు లేనప్పుడు ఉపాధ్యక్షుడు అధ్యక్షత వహిస్తారు.
- ఉపాధ్యక్షులు కూడా హాజరు కాకపోతే, సమావేశమునకు హాజరైన సభ్యుల నుండి ఒకరిని సభాధ్యక్షులుగా ఎన్నుకొనవలెను.
- ఎప్పుడైనా అధ్యక్షులు తాత్కాలికంగా బయటకు వెళ్ళినప్పుడు ఉపధ్యక్షునిగాని ఉపాధ్యక్షుడు లేనిచో ఎవరైనా సభ్యుని అధ్యక్షత

వహించవలసినదిగా అధ్యక్షుడు కోరవచ్చును.

**కోరం :**

- కోరం లేకుండా ఏ విధమైన కార్యకలాపాలు సమావేశములో జరుపకూడదు.
- కోరం అనగా అప్పటి మండల పరిషత్తు సభ్యులలో 1/3 వంతు సమావేశానికి హాజరుకావాలి.
- సమావేశానికి నిర్ణయించిన సమయానికి అర్ధగంట వరకు వేచిచూచిన తరువాత కూడా కోరం లేకపోతే (సమావేశములో) అదే రోజు తదుపరి మరొక సమయానికి లేదా తరువాత రోజుకు అదే సమయానికి గాని వాయిదా వేయవచ్చును.
- సమావేశము జరుగుచున్నప్పుడు ఎప్పుడైనా కోరం లేదని అధ్యక్షుల దృష్టికి వచ్చినచో అధ్యక్షులు వెంటనే కోరం గంటను మ్రోగించవలెను. 15 నిమిషాల తరువాత కూడా కోరం లేకపోతే (సమావేశములో) అదే రోజు తదుపరి మరొక సమయానికి లేదా తరువాత రోజుకు అదే సమయానికి గాని వాయిదా వేయవచ్చును.
- వాయిదావేయబడిన సమావేశంలో కూడా కోరం లేకపోతే తిరిగి క్రొత్తగా సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.
- కోరం లేకుండా చేసే తీర్మానాలకు చట్టబద్ధత ఉండదు.
- కోరం సభ ప్రారంభము నుండి సభ పూర్తి అయ్యేవరకు ఉండాలి.

**సమావేశములో సభ్యులు పాటించవలసిన కొన్ని ముఖ్య నియమాలు :**

- కోర్టులో పరిష్కారంలో వున్న విషయాలపై సభ్యులు మాట్లాడకూడదు,
- వ్యక్తిగత విమర్శ చేయకూడదు.
- సమావేశానికి నిర్ణయించిన సమయానికి లేదా మరుసటిరోజు అదేసమయానికి వాయిదా వేయవలయును.
- పరువునష్టం కలిగించే మాటలను ఉపయోగించరాదు.
- పార్లమెంట్‌కుగాని, శాసన సభ స్థాయికి గాని జిల్లా పరిషత్ లేదా మండల పరిషత్‌లకు గానీ భంగం కలిగించేటట్లు మాట్లాడకూడదు. ఇట్టి సభలో ప్రవర్తన, లేదా ప్రొసిడింగుల గురించి అభ్యంతరకమైన భాష ఉపయోగించరాదు.
- సభ్యులు వారివారి స్థానాలలోనే వుండి మాట్లాడాలి.
- అధ్యక్షులు అనుమతించిన తరవాతనే సభ్యులు మాట్లాడవలెను.
- అధ్యక్షులు తమ స్థానము నుండి లేచినప్పుడు, మాట్లాడుచున్న సభ్యుడు తన స్థానంలో కూర్చోవాలి.
- చర్చలో ఉన్న ఏదైనా అంశముపై సభాధ్యక్షుడు మోషన్ ఓటింగునకు ఉంచిన తరువాత ఏ సభ్యుడూ మాట్లాడకూడదు.
- సమావేశంలో సభ్యుడు ఒక మోషన్ పైన మాట్లాడిన తరువాత తదుపరి సవరణ గురించి మోషన్ ప్రతిపాదించడము కానీ, బలపరచడంగానీ, చర్చలో పాల్గొనడం గానీ చేయరాదు.

**సమావేశము ఎజెండా :**

సమావేశపు నాటి కార్యకలాపాలను ఈ క్రింది క్రమములో ఏర్పరచుకోవాలి.

- ప్రశ్నలు - సమాధానాలు.
- మొదటి సారి మండల పరిషత్తు ముందు ఉంచవలసిన పత్రాలు - వాటిపై చర్చ చేపట్టకూడదు.
- అధ్యక్షులు ప్రతిపాదించే అత్యవసర అధికారిక విషయాలు.
- సమావేశ కార్యకలాపాల క్రమములో మార్పుల ప్రతిపాదన.
- తీర్మాణములు.
- ఇతర అధికారిక వ్యవహారములు

**అత్యవసర తీర్మానములు :**

- ఎజెండాలో లేని అంశాన్ని చర్చించుటకు అధ్యక్షుని అనుమతితో ప్రతిపాదించాలి.
- ఒక సమావేశములో, ఒకేసారి, ఒకే విషయముపై ఈ తీర్మానము చేపట్టాలి.

**తీర్మాణములు ప్రతిపాదించడం :**

- ఏ సభ్యుడైనా మండల పరిషత్తు పరిపాలన గురించి తీర్మాణము ప్రతిపాదించవచ్చును.
- తీర్మాణం చట్ట విరుద్ధం కాని అంశముగా ప్రతిపాదించే వారి సంతకం చేసి ఇవ్వాలి.
- తీర్మాణపు నోటీసు వ్రాత పూర్వకముగా ప్రతిపాదించే వారి సంతకం చేసి ఇవ్వాలి.
- తీర్మాణము ప్రతిపాదించే సభ్యుడు తీర్మాణపు ప్రతితో 8 రోజులు ముందుగా నోటీసు ఇవ్వవలెను. అయితే తక్కువ వ్యవధిలో వచ్చినా అనుమతించే అధికారము అధ్యక్షులకు కలదు.
- ప్రతిపాదించిన సభ్యుడు సభలో లేనిచో ఆ తీర్మాణము ఉపసంహరించబడినట్లు భావించబడును.
- ప్రతిపాదించిన ప్రతి తీర్మాణమును వేరొక సభ్యుడు బలపరచవలెను. లేనిచో ఆ తీర్మాణము చర్చకు తీసుకోరు.

**తీర్మాణాలు రద్దు, మార్పు :**

- ఒకసారి మండల పరిషత్తు ఆమోదించిన తీర్మానాన్ని 3 నెలల్లోగా మార్పుచేయరాదు. ఒక వేళ రద్దు లేదామార్పు చేయాలంటే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.
- మండల పరిషత్ మొత్తం సభ్యులలో సగానికి తక్కువగాకుండా, సభ్యులు రద్దు లేదా మార్పుకు సంబంధించిన ప్రతిపాదనను బలపరచాలి.

**ప్రశ్నలు :**

- అడగవలసిన ప్రశ్న కాపీతో 15 రోజులు ముందుగా నోటీసు ఇవ్వవలెను.
- సాధారణ సమావేశములో మొదటి 30 నిమిషములు ప్రశ్నలకు కేటాయించబడును.
- ప్రశ్నలో అనవసరమైన పేర్లుగాని, వివరణలు గాని, వాదోపవాదములు గాని అమర్యాదపూర్వకమైన పదాలుగాని వుండకూడదు.
- ప్రశ్న ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత నడవడిక గురించి గాని, వ్యక్తిగత సమస్యల గురించి గాని ఉండకూడదు.
- ప్రశ్నలపై ఓటింగ్ చేపట్టవచ్చును.
- జవాబు చెప్పిన ప్రశ్నలను మళ్ళీ, మళ్ళీ అడగరాదు.

**ఉత్తర్వులు అతిక్రమించడం :**

- ఎవరైనా సభ్యుడు పరుష పదాలు వుపయోగించినపుడు వాటిని ఉపసంహరించుకొనక పోయిననూ లేదా క్షమాపణ కోరక పోయిననూ, సమావేశమునకు ఉద్దేశపూర్వకముగా అవరోధము కలిగించిననూ అధ్యక్షుని ఉత్తర్వులను పాటించకపోయిననూ ఉత్తర్వుల అతిక్రమణకు లోనగును.

**మండల పరిషత్తు సాధారణ నిధులతో చేపట్టవలసిన పనులు :**

(జి.వో.ఎం.ఎస్.నెం. 447, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ తేది : 29/10/98)

- మండల పరిషత్‌కు సంబంధించిన ఆస్తుల నిర్వహణ వాటి స్థాయిని పెంచడం, వాటి పునరుద్ధరణ, చిన్న తరహా చెరువుల నిర్వహణకు -

  **అయితే ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం. 216 పి.ఆర్.&ఆర్.డి. శాఖ తేదీ 13-06-2006 ప్రకారం** పంచాయితీ రాజ్ శాఖ ఆధీనంలో ఉన్న చిన్న నీటి వనరులను నీటి పారుదల శాఖకు బదిలీచేయబడినవి. కాబట్టి చిన్న చెరువులపై ఖర్చుపెట్టే అవకాశం లేదు.

- **సంక్షేమము :**

| | |
|---|---|
| > షెడ్యూల్డు కులాల సంక్షేమము | 15% |
| > షెడ్యూల్డు తెగల సంక్షేమము | 6% |
| > మహిళా శిశు సంక్షేమము | 15% |
| • అత్యవసర పరిస్థితుల్లో త్రాగునీటి సరఫరా | 9 % |
| • కార్యాలయ నిర్వహణ కార్యాలయ ఉపకరణాలు సిబ్బంది ఖర్చులు | 16% |
| • ఆగంతక ఖర్చులు (క్రీడోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ విరాళము) | 4% |
| **మొత్తము** | **100%** |

పై కేటాయింపులకు సంబంధించిన రంగాలకు ఖర్చు చేయునప్పుడు ఈ క్రింది విధానాలు పాటించవలెను.

**షెడ్యూల్డు కులాల సంక్షేమము : 15%**

- 15% ప్రత్యేకించిన నిధుల్లో నుంచి 1/3 వంతు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ హైదరాబాద్ వారికి, ఆయా మండల పరిషత్‌లోని షెడ్యూల్డు కులాల ఆర్థికోన్నత పథకాలపై ఖర్చు చేయుటకు వీలుగా పంపవలెను.
- మిగిలిన 2/3 వంతు నిధిని ఆయా మండల పరిషత్ పరిధిలోని షెడ్యూల్డు కులాల వారికి లబ్ధి చేకూర్చుటకు గానూ ప్రభుత్వ నియమావళి మేరకు ఖర్చు పెట్టవలెను.
- ఒక వేళ సెప్టెంబరు ముగింపు నాటికి పైన పేర్కొన్నట్లుగా ఖర్చు చేయని యెడల ఆ మొత్తాన్ని హైద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ వారికి పంపవలెను.

**మండలంలో షెడ్యూల్డు కులాల వారికోసం చేయదగిన పనులు (2/3 వంతు నిధులతో)**

- షెడ్యూల్డు కులాల వసతిగృహాలు, సామాజిక భవనాలు, యువజన కేంద్రాలు, వారి ప్రాంతంలోని ఇతర ప్రభుత్వ సంస్థల భవనాలను నిర్వహించుట అక్కడి పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచుట.
- భూమిని చదును చేసి గృహనిర్మాణం కొరకు ప్లాట్లుగా అభివృద్ధిచేయుట, అంతర్గత రహదారులు, కాలిబాటలు, మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టుట.
- మరుగుదొడ్లు నిర్మించుట.
- గ్రామంలోని ప్రధాన రహదారులను కలిపే లింకురోడ్ల నిర్మాణం చేపట్టుట.
- సఫాయి కర్మచారులకు పునరావాసం కల్పించుట.

**షెడ్యూల్డు తెగల సంక్షేమం : (6%)**

- 6% ప్రత్యేకించిన నిధులలో 1/3వ వంతు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు తెగల సహకార సంస్థ, హైదరాబాద్ వారికి ఆయా మండల పరిషత్ లోని షెడ్యూల్డు తెగల వారికి ఆర్థికోన్నత పథకాలపై ఖర్చు చేయు నిమిత్తమై పంపవలెను.
- మిగిలిన 2/3 వంతు నిధిని ఆయామండల పరిషత్ పరిధిలోని షెడ్యూల్డు తెగల వారికి ప్రయోజనం చేకూర్చుటకు గాను, ప్రభుత్వ నియమావళి మేరకు ఖర్చు పెట్టవలెను.
- ఒక వేళ సెప్టెంబరు నాటికి, పైన పేర్కొన్నట్లుగా ఖర్చు చేయని యెడల, ఆ మొత్తాన్ని హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక సంస్థ వారికి పంపవలెను.
- ఆయా కార్పొరేషన్లకు నిధులు పంపిన తర్వాత, అవి ఎలా ఖర్చుయ్యాయి. ఎక్కడ ఖర్చుయ్యాయి అని తెలుసుకోగలగాలి.

**షెడ్యూల్డు తెగలు సంక్షేమం కోసం చేయదగిన పనులు :**

- సామాజిక నీటి పారుదల పనులు,
- పాఠశాలలు/ఆశ్రమ పాఠశాలల నిర్మాణము మరియు మరమ్మత్తులు
- దీర్ఘ కాలిక రోగ పీడితులకు వైద్య సహాయము,
- వరదల, కరువు బాధితులకు ఆర్థిక సహాయము
- షెడ్యూల్డు తెగల కాలనీల నిర్మాణము మరియు మరమ్మత్తులు,
- గిరిజన కాలనీకి కాలిబాటల నిర్మాణము
- త్రాగు నీటి బావుల నిర్మాణము మరియు మరమ్మత్తులు,
- గిరిజనుల నివాస ప్రాంతాలకు విద్యుదీకరణ
- గిరిజనుల ఇండ్ల నిర్మాణము మరియు మరమ్మత్తులు

**కార్పోరేషన్‌లకు చెల్లించిన నిధుల వినియోగం - అధ్యక్షుల బాధ్యతలు :**

షెడ్యూల్డ్ కులాల సహకార కార్పోరేషన్, షెడ్యూల్డు తెగల సహకార కార్పోరేషన్ హైద్రాబాద్ వారికి చెల్లించిన 1/3 వంతు నిధులతో కార్పోరేషన్ నిధులు కలిపి ఆయా మండల ప్రాంతమందలి షెడ్యూల్డ్ కులాలు / షెడ్యూల్డ్ తెగల వారి అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చుచేయాలి. సదరు కార్పోరేషన్‌లు ఆయా మండల పరిషత్ పరిధిలో ఎవరికి, ఏఏ కార్యక్రమాలకు ఎంతెంత ఖర్చు చేస్తారో తెలుసుకోవాలి. మరియు కార్పోరేషన్ నుండి వినియోగ పత్రాలు ఎంపిడిఓ పొందాలి.

**మహిళా శిశు సంక్షేమము : (15%)**

- సెప్టెంబర్ ముంగింపు లోపల మహిళా శిశు సంక్షేమానికి నిధులు ఖర్చు పెట్టక పోయివుంటే ఆ మొత్తాన్ని హైద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ వారికి పంపవలెను.
- ఆర్థిక సం॥నికి ముందుగా సం॥పు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి మండల పరిషత్ ఆమోదముతో జిల్లా మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్‌కు పంపి, సాంకేతిక ఆమోదము పొందవలెను.

**మహిళా శిశు సంక్షేమం కొరకు ప్రాధాన్యతా క్రమంలో చేయదగిన పనులు:**

జి.ఓ.ఎం.ఎస్.నెం. 27 మహిళాభివృద్ధి, శిశు సంక్షేమము మరియు వికలాంగుల సంక్షేమ శాఖ తేది : 20-06-2003 ద్వారా ఈ క్రింది కార్యక్రమాలు చేయుటకు ప్రభుత్వము ఆదేశాలు జారీ చేస్తుంది.

- అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణము.
- యర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ సెంటర్లుగా స్థాయి పెంచబడిన అంగన్‌వాడీ కేంద్రాలకు అదనపు గదుల నిర్మాణము.
- అంగన్‌వాడీ కేంద్రాలలో బోరు బావుల మంజూరీ.
- అత్యాచార బాధితులకు సత్వర ఆర్థిక సహాయముగా 1000 రూ॥లు మించకుండా సహాయం.
- స్వయం సహాయక సంఘాలు చేపట్టు సృజనాత్మక కార్యక్రమాలకు ఆర్థిక సహాయము.
- అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాస్ కనెక్షన్‌ల మంజూరీ.
- అంగన్‌వాడీ కేంద్రాలకు క్రీడా సామాగ్రి సరఫరా.

**కార్యాలయ నిర్వహణ, కార్యాలయ ఉపకరణాలు & సిబ్బంది ఖర్చులకు గాను సాధారణ నిధిలో 16% నిధులు ఈ క్రింది వాటి కొరకు ఖర్చు పెట్టవచ్చును. (జి.ఓ.యం.యస్.నెం. 704, పంచాయితీ రాజ్ తేది : 5-11-1994)**

- మండల పరిషత్ కార్యాలయ నిర్వహణా ఖర్చు.
- ఖజానా ద్వారా జీతాలు చెల్లించబడని సిబ్బంది జీతాల ఖర్చు.
- వాహనాల నిర్వహణ-రోజుకు రూ॥433 చొప్పున పదిరోజులు వాహనాన్ని అద్దెకు తీసుకోవచ్చును. అంటే నెలకు వాహనాల అద్దె నిమిత్తము మొత్తము ఖర్చు రూ॥ 4330 లకు మించకూడదు.
- వ్రాత సామాగ్రి, కొనుగోలు మరియు ముద్రణ ఖర్చులు.
- లీగల్ చార్జీలు.
- చట్టం ప్రకారం ఎన్నికల నిర్వహణా ఖర్చులు.
- పాఠశాలల మరియు ఇతర సంస్థల నిర్వహణ వ్యయాలు.
- భూసేకరణ పై వ్యయము.
- పత్రికా ప్రకటనలపై వ్యయము - టెండర్లను ప్రతికలలో ప్రకటించుటకు మాత్రమే.
- నాల్గవ తరగతి సిబ్బందికి యూనిఫారమ్‌ల కొనుగోలు.
- కార్యాలయ ఉపకరణాలు, సామాగ్రి కొనుగోలు కలెక్టరు అనుమతితో రూ॥ 25,000 వరకు ఫర్నీచర్ కొనుగోలు చేయుటకు ఇప్పుడున్న నిషేధపు ఉత్తర్వులను సడలించినారు.
- తపాల బిల్లులు, తంతి ఖర్చులు.
- టెలిఫోన్ బిల్లులు.
- నీరు & విద్యుత్తు చార్జీలు.
- అననుకూల వాతావరణ చార్జీలు.
- కార్యాలయ సామాగ్రి మరమ్మత్తులు.
- ప్రముఖుల, మాన్య అధికారుల సందర్శనా ఖర్చులు (ఏడాదికి రూ॥ 250).

**విరాళాలు ఇవ్వడం ద్వారా అయ్యే ఖర్చులు : (ప్రభుత్వము నుంచి ముందస్తు అనుమతితో) (4%)**

- గ్రామ పంచాయితీకి లేదా జిల్లా పరిషత్తుకు విరాళాలు.
- వినోద కార్యక్రమాలు, ప్రదర్శనల ఏర్పాటు.
- పేదల, వికలాంగుల, రోగుల సహాయ పునరావాసానికై పాటుబడుతున్న ధార్మిక సంస్థలకు ఇచ్చే విరాళములు .
- అంటు వ్యాధులు ప్రబలినపుడు వైద్య ఖర్చులు.
- జిల్లా క్రీడా మండలి & ఇతర సంస్థలకు విరాళము

- ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాల బాధితులకు విరాళము.
- ప్రధాన మంత్రి/ముఖ్యమంత్రి తుఫాను సహాయనిధికి విరాళము.

**మండల పరిషత్‌కు కావలసిన స్టేషనరీ, ఫర్నీచర్ కొనుగోళ్ళ నియమ నిబంధనలు :**

మండల పరిషత్‌కు కావలసిన స్టేషనరీ, ఫర్నీచరు మొదలగునవి కొనుగోళ్ళు చేయుటకు మూడు ముఖ్య సూత్రాల ఆధారంగా నియమ నిబంధనలు రూపొందించబడ్డాయి. అవి:

- వస్తువుల నాణ్యత ప్రమాణాలు.
- సరసమైన ధరలకు కొనుగోలు.
- కొనుగోళ్ళలో పారదర్శకత జవాబుదారీతనం.

కావలసిన వస్తువులను కొనుగోలు చేయునప్పుడు సాధ్యమైనంత వరకు ప్రభుత్వ ఏజెన్సీలైన జైళ్ళ శాఖ ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ/ఖాదీ గ్రామోద్యోగ సంస్థ, మహిళా ప్రాంగణాలు, సహకార శాఖ పర్యవేక్షణలో పనిచేస్తున్న అమ్మకపు కేంద్రాలకు ప్రాధాన్యతనివ్వాలి. పై సంస్థలలో వస్తువులు లభ్యంకాక పోయినా, వాటిలో ధరలు మార్కెటు ధరల కంటే ఎక్కువ ఉన్నను కొనుగోలు చేయు మొత్తం రూ॥ 5000/- కంటే ఎక్కువ ఉంటే టెండర్ల ద్వారా స్టేషనరీ వస్తువులను కొనుగోలు చేయాలి. మండల పరిషత్‌కు కావలసిన సంవత్సరానికి సరిపడా అంచనా వేసి టెండర్ల ద్వారా కొనుగోలు చేయాలి.

**టెండర్లు ఆమోదం :**

- టెండర్ల విలువ రూ॥ 5000/- మించి ఉంటే టెండరు వేసిన వారు సమర్పించిన ధరల తులనాత్మక పట్టికను తయారు చేసి మండల పరిషత్ సమావేశంలో చర్చించి ఆమోదం తీసుకోవాలి.
- వస్తువులు సరఫరా చేసిన కాంట్రాక్టరుకు చెక్కు ద్వారా మాత్రమే చెల్లించాలి.
- ఎటువంటి పరిస్థితులలోను మార్కెటు ధరలకంటే ఎక్కువ ధరలను వేసిన టెండర్లను ఆమోదించరాదు. అంటే కేవలం టెండరు దాఖలు వేసిన ధరలనే కాకుండా బయటి మార్కెటు ధరలను పోల్చిచూసి టెండర్లను ఆమదించాలి.

**మండల పరిషత్తులో ఆర్థిక వ్యవహారాల నిర్వహణ రిజిష్టరు :**

మండల పరిషత్తులో క్రింది రిజిష్టర్ల నిర్వహణ ద్వారా ఆర్థిక వ్యవహారాల నిర్వహణ తెలుస్తుంది. మండల పరిషత్తునకు ఏఏ వనరుల ద్వారా ఎంత ఆదాయము వచ్చినది, ఎప్పుడు వచ్చినది, ఖర్చు ఎంతయినది, నిల్వ ఎంత ఉన్నది ఎప్పటికప్పుడు ఈ రిజిష్టర్ల ద్వారా తెలుస్తుంది.

- నగదు పుస్తకము
- గ్రాంటుల రిజిష్టరు
- గ్రాంటు ఆప్రోప్రియేషన్ రిజిష్టరు
- మిస్‌లేనియస్ డిమాండ్ రిజిష్టరు
- ట్రెజరీ పాస్ పుస్తకము

**రిజిష్టర్ల నిర్వహణలో కొన్ని నియమాలు :**

- ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టము, 1994 లోని సెక్షన్ 208లో ఉప సెక్షన్ (1) మరియు సెక్షన్ 266 ప్రకారం మండల పరిషత్తులో రిజిష్టర్లను సక్రమముగా, ఎప్పటికప్పుడు నిర్వహించాలి.
- అకౌంట్ల నిర్వహణ, రిజిష్టర్ల నిర్వహణ బాధ్యత అంతా సిబ్బందిదే అయినప్పటికీ, వాటిని ఎప్పటికప్పుడు సక్రమముగా ఖచ్చితముగా వ్రాస్తున్నారా లేదా, లావాదేవీలు సక్రమంగా నమోదు ఆయ్యాయా లేదా అని చూసుకోవడానికై ఎం.పి.డి.ఓ. అకౌంట్లను రిజిష్టర్లను తనిఖీ చేస్తూ వుండాలి.
- అక్కౌంట్లు మరియు రిజిష్టర్లన్నీ తెలుగులోనే వ్రాయలి.
- అక్కౌంట్లలో ఏమైనా తప్పులను సరిదిద్దినప్పుడు లేదా మార్పులు చేర్పులు చేసినప్పుడు, వాటిని ఎం.పి.డి.ఓ. ఎర్రసిరాతోనే చేసి సంతకం చేయాలి.
- చట్టము ద్వారా ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా నిర్ధేశింపబడిన నమూనాలలోనే అక్కౌంట్ల నిర్వహణ రిజిష్టర్ల నిర్వహణ చేయాలి.

## పనులు చేపట్టు విధానము

పంచాయితీరాజ్ సంస్థలలో పనులు సాధారణంగా రెండు విధాలుగా చేపడతారు.

1. సంబంధిత పంచాయతీ రాజ్ సంస్థలు సాధారణ నిధి నుండి చేపట్టు పనులు
2. వివిధ పథకాల ద్వారా వచ్చే పనులు

పథకాల ద్వారా చేపట్టు పనులు ఆయా పథకాల మార్గదర్శక సూత్రాల ఆధారంగా చేపట్టవలసివుంటుంది. మండల సాధారణ నిధుల ద్వారా చేపట్టు పనులకు ఈ క్రింది విధానం పాటించాలి.

**పనులు గుర్తింపు :**

పంచాయితీ రాజ్ సంస్థలు తమ సర్వ సభ్య సమావేశము అవసరాలు మరియు సమస్యలు ప్రాధాన్యతా క్రమం ప్రకారం చేపట్టవలసిన పనులను గుర్తించవలెను.

**అంచనాల తయారీ :**

గుర్తించిన పనులకు సంబంధిత ఎ.ఇ./ఎ.ఇ.ఇ. చే అంచనాలు తయారు చేయించాలి.

**పరిపాలన ఆమోదం :**

పంచాయితీ రాజ్ సంస్థలు అంచనా వేసిన పనులకు ఆర్థిక విలువను బట్టి ఈ క్రింది విధంగా ఆమోదించవచ్చు.

**మండల పరిషత్ : (జి.ఓ.నెం. 311, పంచాయితీ రాజ్ తేదీ 29-09-2003)**

జనరల్ బాడీ రూ॥ 3.00 లక్షలు

**జిల్లా పరిషత్ : జి.ఓ.నెం. 24 పంచాయితీరాజ్ తేది 12-01-1996)**

| | |
|---|---|
| స్థాయి సంఘాలు | రూ॥ 5.00 లక్షలు |
| సర్వసభ్య సమావేశం | రూ॥ 10.00 లక్షలు |
| రాష్ట్ర ప్రభుత్వం | రూ॥ 10.00 లక్షల పైగా |

**సాంకేతిక ఆమోదం : (జి.ఓ.యం.ఎస్.నెం. 94 పి.ఆర్. మరియు ఆర్.డి. తేది 08-03-1999)**

పరిపాలన ఆమోదం పొందిన తరువాత పనులకు సాంకేతిక ఆమోదము పొందవలెను. పని విలువను బట్టి స్థాయి పరంగా ఆయా అధికారులు ఈ క్రింది విధంగా సాంకేతిక ఆమోదం తెలుపవచ్చును.

| **హోదా** | **అధికారములు** |
|---|---|
| ఏ.ఇ. / ఏ.ఇ.ఇ. | 0.25 లక్షలు |
| డివై.ఇ.ఇ. | 2 లక్షలు |
| ఇ.ఇ. | 5 లక్షలు |
| ఎస్.ఇ. | 10 లక్షలు |
| సి.ఇ. | 50 లక్షలు ఆ పైన |

**పనుల నిర్వహణ :**

(జి.ఓ.యం.సెస్.నెం. 589 పి.ఆర్. మరియు ఆర్.డి. తేది : 29-09-1989, జి.ఓ.యం.ఎస్.నెం. 195, పి.ఆర్. మరియు ఆర్.డి. తేది : 10-05-1999)

- రూ॥ 5000/- మించి విలువగల పనులను టెండరు ద్వారా చేపట్టాలి.
- అత్యవసరంగా చేపట్టాల్సిన పనుల విషయంలో పై అధికారుల ఆమోదంతో టెండర్లను ఆహ్వానించకుండా శాఖ పరంగా నిర్వహించవచ్చు.
- రూ॥ 5000/- లోపు విలువ గల పనులను టెండర్లు పలువకుండా సంబంధిత అధికారి నామినేషన్ ద్వారా చేపట్టవచ్చును.

**ప్రజా విరాళం 35% :**

పనులు ఈ క్రింది విధంగా చేపట్టాలి.

- ఏదైన పని చేపట్టడానికి గ్రామ పంచాయితీ బాధ్యత వహించి 35% విరాళం సేకరించినట్లైతే సదరు పనిని గ్రామ పంచాయితీయే చేపట్టవచ్చును.
- గ్రామ పంచాయితీకి దాఖలు పరచిన అలాంటి పనులను సర్పంచ్ / పంచాయితీ కార్యదర్శి వ్యక్తిగతంగా కాకుండా కార్యనిర్వాహణ అధికారులుగా మాత్రమే చేపడతారు.
- ఒక వేళ గ్రామ పంచాయితీ ఆ పనులను చేపట్టుటకు సాధ్యం కాకపోతే 35% విరాళం సేకరించే బాధ్యతను స్వీకరించిన వ్యక్తికి ఇవ్వవచ్చు. తద్వారా వచ్చిన లాభం ఆ గ్రామం కోసం ఖర్చు పెట్టడానికి ఆ వ్యక్తి సిద్ధపడాలి.

**పనుల నిర్వహణలో నాణ్యత పర్యవేక్షించడము :**

- వివిధ స్థాయిలో ఉండే అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా పని నాణ్యతను పర్యవేక్షించవచ్చును.
- పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు గుర్తించినట్లైతే సంబంధిత అధికారి దృష్టికి తీసుకురావాలి.
- సదరు అధికారి తగిన చర్యను తీసుకోని యెడల సర్వసభ్య సమావేశములో చర్చించి తగు నిర్ణయం తీసుకొనవచ్చును.

**చెక్ మెజర్‌మెంట్ అధికారం**

నియమాలను అనుసరించి పనికి సంబంధించిన మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేసి డివై.ఇ.ఇ./ఇ.ఇ./ఎస్.ఇ. లచే మెజర్‌మెంట్ చేయించవలెను.

- మండల పరిషత్‌కు చెందిన అన్ని పనులను డివై.ఇ.ఇ. చెక్ మెజర్‌మెంట్ చేయవలెను.
- పని విలువ లక్ష రూపాయల పైబడి ఉన్నప్పుడు తుది చెల్లింపు జరిపే ముందు కనీసం ఒకసారి ఇ.ఇ.తో చెక్ మెజర్‌మెంట్ చేయవలెను.
- పని విలువ పది లక్షల రూపాయలపైబడి ఉన్నప్పుడు తుది చెల్లింపునకు ముందు కనీసం ఒకసారి ఎస్.ఇ.తో చెక్ మెజర్‌మెంట్ చేయించవలెను.

**ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయుట :**

ప్రజాప్రతినిధులు వివిధ స్థాయిలో ఎన్నిక కాబడి తమ పదవులకు వ్యక్తి గత కారణాలపై రాజీనామా చేయు సందర్భాలలో సంబంధిత అధికారులు ఈ రాజీనామాలను స్వయంగా ధృవీకరించుకొని ఆమోదించాలి.

**1. వార్డు సభ్యులు మరియు ఉపసర్పంచ్ :**

వీరి రాజీనామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వీకరించి వ్యక్తిగతంగా ధృవీకరించుకొని ఆమోదించవచ్చు.

**2. గ్రామపంచాయితీ సర్పంచ్ :**

వీరి రాజీనామాలను జిల్లా పంచాయితీ అధికారి స్వీకరించి వ్యక్తిగతంగా ధృవీకరించుకొని ఆమోదించవచ్చు.

**3. మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు :**

వీరి రాజీనామాలను ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా పరిషత్ స్వీకరించి వ్యక్తిగతంగా ధృవీకరించుకొని ఆమోదించవచ్చు.

**4. జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు మరియు మండల పరిషత్ అధ్యక్షులు :**

వీరి రాజీనామాలను జిల్లా కలెక్టర్ గారు స్వీకరించి వ్యక్తిగతంగా ధృవీకరించుకొని ఆమోదించవచ్చు.

**సి.డి.పి.ఎ. - అపార్డు**

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జెడ్‌పిటిసి - ఎంపిటిసి ఎన్నికల ఫలితాలు

## సీమాంధ్రలో...

| జిల్లా (జెడ్‌పిటిసి) | కాంగ్రెస్ జెడ్ - ఎం | తెదెపా జెడ్ - ఎం | వైకాపా జెడ్ - ఎం | వామపక్షాలు జెడ్ - ఎం | ఇతరులు జెడ్ - ఎం |
|---|---|---|---|---|---|
| శ్రీకాకుళం (38) | 0 - 7 | 19 - 362 | 15 - 270 | 0 - 2 | 0 - 34 |
| విజయనగరం (34) | 0 - 40 | 24 - 243 | 10 - 155 | 0 - 0 | 0 - 20 |
| విశాఖపట్టణం (39) | 0 - 7 | 20 - 296 | 10 - 209 | 0 - 7 | 0 - 37 |
| తూ. గోదావరి (57) | 0 - 1 | 22 - 461 | 7 - 267 | 0 - 0 | 0 - 51 |
| ప. గోదావరి (46) | 0 - 2 | 42 - 539 | 2 - 222 | 0 - 1 | 0 - 59 |
| కృష్ణా (49) | 0 - 2 | 12 - 450 | 10 - 317 | 0 - 5 | 0 - 28 |
| గుంటూరు (57) | 0 - 4 | 27 - 469 | 23 - 409 | 0 - 5 | 0 - 26 |
| ప్రకాశం (56) | 0 - 0 | 25 - 354 | 32 - 385 | 0 - 0 | 0 - 39 |
| నెల్లూరు (46) | 0 - 14 | 12 - 228 | 16 - 306 | 0 - 7 | 0 - 26 |
| చిత్తూరు (65) | 0 - 3 | 30 - 356 | 15 - 264 | 0 - 0 | 0 - 33 |
| కడప (50) | 0 - 9 | 9 - 194 | 28 - 348 | 0 - 0 | 0 - 8 |
| కర్నూలు (53) | 0 - 41 | 10 - 339 | 15 - 390 | 0 - 8 | 1 - 37 |
| అనంతపురం (63) | 0 - 3 | 28 - 406 | 11 - 236 | 0 - 1 | 1 - 11 |
| **మొత్తం** | **0-133** | **280-4697** | **194-377** | **80-36** | **2-409** |

## తెలంగాణాలో...

| జిల్లా (జెడ్‌పిటిసి) | కాంగ్రెస్ జెడ్ - ఎం | తెదెపా జెడ్ - ఎం | తెరాసా జెడ్ - ఎం | వామపక్షాలు జెడ్ - ఎం | ఇతరులు జెడ్ - ఎం |
|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ (52) | 9 - 163 | 2 - 64 | 39 - 292 | 0 - 8 | 2 - 109 |
| కరీంనగర్ (57) | 14 - 280 | 1 - 33 | 41 - 349 | 0 - 5 | 1 - 150 |
| వరంగల్ (50) | 13 - 128 | 2 - 101 | 12 - 192 | 0 - 5 | 2 - 53 |
| ఖమ్మం (46) | 8 - 83 | 17 - 219 | 0 - 0 | 3 - 111 | 7 - 140 |
| నల్గొండ (59) | 31 - 390 | 1 - 147 | 12 - 111 | 1 - 48 | 0 - 100 |
| నిజామాబాద్ (36) | 12 - 228 | 0 - 31 | 24 - 238 | 0 - 3 | 0 - 82 |
| మెదక్ (46) | 21 - 283 | 3 - 100 | 20 - 215 | 0 - 0 | 0 - 59 |
| రంగారెడ్డి (33) | 13 - 221 | 6 - 127 | 10 - 143 | 0 - 8 | 0 - 14 |
| మహబూబ్‌నగర్ (64) | 29 - 365 | 9 - 174 | 21 - 297 | 0 - 7 | 2 - 126 |
| **మొత్తం** | **150-2241** | **41-996** | **179-1837** | **4-225** | **14-933** |

## తెలంగాణలో

| పార్టీ | జెడ్‌పిటిసి | ఎంపిటిసి |
|---|---|---|
| కాంగ్రెస్ | 150 | 31 |
| తెదెపా | 41 | 8 |
| తెరాసా | 179 | 58 |
| వామపక్షాలు | 4 | 1 |
| ఇతరులు | 14 | 59 |

## సీమాంధ్రలో

| పార్టీ | జెడ్‌పిటిసి | ఎంపిటిసి |
|---|---|---|
| కాంగ్రెస్ | 0 | 0 |
| తెదెపా | 224 | 219 |
| వైకాపా | 194 | 177 |
| వామపక్షాలు | 0 | 0 |
| ఇతరులు | 2 | 14 |

మొత్తం జెడ్.పి.టి.సి.లు **1,093** కు ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవం - ఒకటి, రెంటికి నామినేషన్లు వేయలేదు.

యం.పి.టి.సి.లు **16,589** ఎన్నికలు జరిగాయి.

**ఆధారంః ఎస్.ఇ.సి.-2014 వెబ్‌సైట్**

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు మే 2014

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు 20

| జిల్లా | వార్డుల సంఖ్య | టిడిపి | కాంగ్రెస్ | వైకాపా | వామ పక్షాలు | ఇతరులు |
|---|---|---|---|---|---|---|
| శ్రీకాకుళం | 91 | 45 | 3 | 34 | 0 | 9 |
| విజయనగరం | 129 | 76 | 10 | 36 | 0 | 7 |
| విశాఖపట్నం | 51 | 39 | 1 | 39 | 1 | 9 |
| తూ. గోదావరి | 264 | 170 | 3 | 81 | 1 | 9 |
| ప. గోదావరి | 20 | 147 | 0 | 38 | 2 | 15 |
| కృష్ణా | 218 | 75 | 1 | 93 | 1 | 7 |
| గుంటూరు | 371 | 164 | 10 | 132 | 11 | 13 |
| ప్రకాశం | 145 | 69 | 0 | 57 | 2 | 17 |
| నెల్లూరు | 187 | 90 | 15 | 74 | 1 | 7 |
| చిత్తూరు | 169 | 72 | 4 | 84 | 0 | 9 |
| కడప | 186 | 85 | 1 | 97 | 0 | 3 |
| కర్నూలు | 219 | 101 | 2 | 106 | 0 | 5 |
| అనంతపూర్ | 323 | 217 | 4 | 80 | 4 | 18 |
| **మొత్తం** | **2666** | **1436** | **53** | **934** | **21** | **126** |

### ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థలు ఎన్నికల ఫలితాలు - 2014

| కార్పోరేషన్స్ | డివిజన్లు | టిడిపి | వైకాపా | కాంగ్రెస్ | ఇతరులు |
|---|---|---|---|---|---|
| 1. రాజమండ్రి | 50 | 34 | 8 | 1 | 7 |
| 2. ఏలూరు | 50 | 41 | 8 | 0 | 1 |
| 3. విజయవాడ | 59 | 37 | 19 | 0 | 3 |
| 4. నెల్లూరు | 54 | 19 | 30 | 1 | 4 |
| 5. చిత్తూరు | 50 | 36 | 4 | 0 | 10 |
| 6. కడప | 50 | 8 | 42 | 0 | 0 |
| 7. అనంతపురం | 50 | 32 | 11 | 1 | 7 |

ఆధారం : State Election Commission Website.
రాష్ట్ర ఎన్నికల కమీషన్ వెబ్‌సైట్ - మే, 2014.

### తెలంగాణా రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు - 2014

| జిల్లా | వార్డులు సంఖ్య | టిఆర్ఎస్ | కాంగ్రెస్ | టిడిపి | వామ పక్షాలు | ఇతరులు |
|---|---|---|---|---|---|---|
| 1. ఆదిలాబాద్ | 189 | 57 | 51 | 5 | 2 | 74 |
| 2. కరీంనగర్ | 226 | 83 | 78 | 10 | 0 | 55 |
| 3. వరంగల్ | 116 | 34 | 46 | 6 | 10 | 20 |
| 4. ఖమ్మం | 97 | 4 | 24 | 31 | 19 | 96 |
| 5. నల్గొండ | 210 | 11 | 104 | 42 | 11 | 42 |
| 6. నిజామాబాద్ | 91 | 24 | 43 | 2 | 0 | 22 |
| 7. మెదక్ | 145 | 36 | 56 | 22 | 1 | 30 |
| 8. రంగారెడ్డి | 119 | 16 | 47 | 29 | 1 | 26 |
| 9. మహబూబ్‌నగర్ | 206 | 43 | 78 | 43 | 0 | 66 |
| **మొత్తం** | **1349** | **313** | **526** | **161** | **44** | **355** |

ఆధారం : ఇ.సి. వెబ్‌సైట్ 13.5.2014

### తెలంగాణా రాష్ట్రంలో నగర పాలక సంస్థల (కార్పోరేషన్స్) ఎన్నికల ఫలితాలు - 2014

| కార్పోరేషన్స్ | డివిజన్లు | టిఆర్ఎస్ | కాంగ్రెస్ | టిడిపి | ఇతరులు |
|---|---|---|---|---|---|
| 1. నిజామాబాద్ | 50 | 10 | 16 | 0 | 24 |
| 2. రామగుండం | 50 | 14 | 19 | 0 | 17 |
| 3. కరీంనగర్ | 50 | 24 | 14 | 1 | 11 |

ఆధారం: వెబ్‌సైట్ 13.05.2014. **ఎన్నికల కమీషన్.**

# ప్రపంచీకరణ-వినియోగదారుల హక్కులు-సవాళ్ళు



## పూర్వరంగం

**ఆర్థిక సంస్కరణల ఫలితంగా పెట్టుబడులు పెద్దఎత్తున రావడంతో మార్కెట్లో సరుకులు, సేవల్లో వైవిధ్యంతోపాటూ నాణ్యత, ప్రమాణాలు కూడా పెరిగాయి. టెలిఫోన్ సేవలు, ఇంటర్నెట్, కంప్యూటర్లు విమాన ప్రయాణం వీటిని చౌకగా లభ్యమవుతున్నాయి. ఏడాది పొడవునా రాత్రింబవళ్ళు (24X7) అందుబాటులో ఉండే ఈ-కామర్స్ వంటి స్వేచ్ఛా విపణి కూడా వీటికి తోడైంది. లాభాలు బాగా ఆర్జించిపెట్టే ఈ-మార్కెట్‌తోపాటూ సామాజిక జీవన విధానాన్ని మార్చే వినిమయ అలవాట్లు, అభివృద్ధి చెందిన దేశాల్లోనే కనిపించే ఇటువంటి దృశ్యాలు ఇప్పుడు మనకు ఈ అంగళ్ళలో కూడా ఎక్కువగా తారసపడుతున్నాయి. తత్ఫలితంగా బహుళ అంతస్తుల సూపర్ మార్కెట్‌లు, అత్యంత ఖరీదైన వస్తువులు, సేవలు కూడా ఉన్నాయి. మనదేశంలో సంపన్నవర్గాల వారితోపాటూ విస్తారంగా ఉండే మధ్యతరగతి వారు కూడా సామాజికంగా వస్తున్న కొత్త పోకడలను ముందుండి పరిగెత్తిస్తుండడంతో మన వినియోగదారుల మార్కెట్లు లాభసాటిగా కనిపిస్తున్నాయి. దీనిని పసిగట్టి లాభాల సూత్రాలతో నడిచే ప్రపంచ మార్కెట్ శక్తులు దేశంలోని వీధివీధికీ ఎగబాకుతున్నాయి. అరాకొరా సమాచారంతో జనాలను కళ్ళు తిప్పుకోలేని విధంగా కట్టిపడేసే వ్యాపార ప్రకటనలు సామాన్యుడి నిర్ణయావకాశాలను తప్పదారి పట్టిస్తున్నాయి.**

వ్యాపార ప్రకటనలు కార్ల నుంచీ ఎలక్ట్రానిక్ వస్తువులు నిత్యావసరాల నుంచీ ఏవైనా కావచ్చు. తమ వస్తువులను కొనాలనీ లేదా కొనే విధంగా ప్రోత్సాహిస్తూ తప్పుదోవ పట్టించే విధంగా వెంట తరుముతూ వచ్చినప్పుడే ప్రకటనలు 1986నాటి వినియోగదారుల చట్టంలో పొందుపరచిన వినియోగదారుల హక్కులను ఖచ్చితంగా భంగకరమే ! ఇటువంటి సందర్భాల్లోనే మనం సంక్షేమరాజ్యం పాత్రను గుర్తుచేసుకోవాల్సింది. స్వేచ్ఛావిపణిమీద ఎక్కువగా ఆధారపడుతున్న పౌరుల శ్రేయస్సు దృష్ట్యా వారి ప్రయోజనాలకు తగు భద్రతకల్పించడానికి వినియోగదారుల రక్షణ యంత్రాంగాన్ని పటిష్టంగా రూపొందించడం ప్రభుత్వానికి అనివార్యమైన బాధ్యత. లాభాల లక్ష్యాలతో నడిచే మార్కెట్టు వినియోగదారుల హక్కులను భంగం కలిగించేవిధంగా ఆరోగ్యం, పర్యావరణం, సంక్షేమం వంటి వాటికి హాని కలిగిస్తున్నప్పుడు ప్రజల ఆందోళన, అసంతృప్తి అంతకంతకూ పెరుగుతూ పోతున్నది. ఉదాహరణకు కల్తీ సరుకుతో లక్షలాది పేదలకు జరుగుతున్న నష్టాన్ని తేలిగ్గా ఊహించి చెప్పలేం. చెప్పుకరుస్తున్న వాడికే ఆ బాధేమిటో తెలుస్తుంటుంది. ఇదేమీ పెద్ద విద్రోహమేమీ కాకపోయినా చాలా ఆందోళన చెందాల్సివిషయమే. ఇది విధాన నిర్ణయాలకు సంబంధించి సామాజిక ఆర్థిక రాజకీయ ప్రశ్నలు లేవనెత్తుతున్నందువల్ల తీవ్రంగా స్పదించి ప్రభుత్వం సమగ్ర చర్యలతో ముందడుగు వేయాల్సిన సమస్య ఇది.

అదృష్టవశాత్తూ ఐక్యరాజ్యసమితి చొరవతో 1986లోనే పార్లమెంట్ వినియోగదారుల చట్టాన్ని తీసుకొచ్చింది. 1991లో సరళీకరణ, ప్రైవేటీకరణలవైపు భారత్ అడుగు వేయకముందే మనం తీసుకొచ్చిన ఈ చట్టం వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించడానికి జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి వీలు కల్పించింది. ప్రపంచంలో ఇంత చురుగ్గా స్పందించి, అంత త్వరగా విప్లవాత్మకమైన చట్టాన్ని చాలా కొద్ది దేశాల్లో భారత్‌కూడా ఒకటి.

## ప్రపంచీకరణ, మార్కెట్ అభివృద్ధి, వినియోగదారుల హక్కుల ఉల్లంఘన

ఆర్థిక సంక్షోభం తలుపు తట్టునంత వరకూ గతకొద్ది సంవత్సరాలలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచదేశాల్లో చైనా తర్వాత పథనం మనదే (8శాతం). వినియోగ సంస్కృతికూడా వేగంగానే పెరుగుతున్నదని అంచనా వేస్తున్నారు. అయితే సమగ్ర నియంత్రణా వ్యవస్థ లేకుండా స్వేచ్ఛావిపణి కార్యకలాపాలు కొనసాగడం సామాన్యుల పాలిట వరమా శాపమా అనేదానిమీద సుదీర్ఘ చర్చ జరపాల్సిన అవసరముంది. ఎందుకంటే కార్పొరేట్ సామాజిక బాధ్యత అన్నారు, బాగానే ఉంది. కానీ దాన్ని సమగ్రంగా నిర్వచించలేదు, వ్యాపారుల్లోగానీ వినియోగదారుల హక్కులను కూడా వారు సముచిత స్థానం స్వచ్ఛందంగా కల్పించినంత వరకూ వినియోగదారుల హక్కుల ఉల్లంఘన విషయంలో సామాన్యుడు సంతృప్తి చెందే పరిమాణాలు కన్పించవు.

## మార్కెట్ ఆర్థికవ్యవస్థలో వినియోగదారులు ఎదుర్కొనే సమస్యల్లో కొన్ని ఎలా ఉన్నాయంటే...

- పరిమాణం, నాణ్యత, ధరల విధానాలకు భిన్నంగా మోసపూరితమైన ప్యాకేజింగ్ విధానాలు, సేల్స్ ప్రమోషన్ పథకాలు అనైతికంగా, అక్రమంగా ఉండడం
- పొంతనలేని ధరలతో అమాయక వినియోగదారుల దోపిడీ.
- సరుకుల పంపిణీ మధ్యవర్తుల సంఖ్య పెరగడం, బహుళ అంచెల పద్ధతులు రావడంతో ఆ ఖర్చంతా వినియోగదారుడేభరించాలి.
- చాలా సందర్భాల్లో సరుకు నాసిరకంగా ఉండడం, తూకం తక్కువగా ఉండడం, సేవలు కూడా అసంతృప్తికరంగా ఉండడం
- కంపెనీల నిర్లక్ష్యంతోకానీ, నాణ్యతా ప్రయాణాలు, పరీక్షలు నాసిరకంగా ఉండడం వల్ల కానీ చౌకబారు సరుకులు మార్కెట్‌కు చేరతాయి. అయితే వినిమయదారుల చైతన్యం వల్ల, మార్కెట్ విస్తరణ కారణంగా ఉత్పత్తిదారుల్లోకూడా ఒక భయం ఏర్పడింది.
- సిగరెట్లు, మద్యం వంటివే కాకుండా ఆరోగ్యరక్షణపేరుతో పౌష్టికాహారం వంటివి స్వల్పకాలానికి లేదా దీర్ఘకాలానికిగానీ హాని కలిగించేవి మార్కెట్లను ముఖ్యంగా గ్రామీణ మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ప్రముఖ కంపెనీల నకిలీలు కూడా వస్తున్నాయి.
- వినియోగదారులను మాయచేయడానికి మీడియాను చాకచక్యంగా ఉపయోగించుకోవడం ఎక్కువైంది, దీనివల్ల బాధితులకు ఆర్థికంగా, మానసికంగా, భౌతికంగా నష్టం వాటిల్లుతున్నది.
- కొంతమంది ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తిలోని విడిభాగాలు త్వరగా వాటిని వేరుగా అమ్మిలాభాలు గడిస్తున్నారు.
- బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్, ఆరోగ్యం, హోటల్, టూరిజం, విద్య, విమాన ప్రయాణం వంటి వాటిల్లోకూడా వినియోగదారుల సేవల విషయంలో చాలా తరుచుగా అసంతృప్తి వ్యక్తం అవుతున్నది.
- అవసరాలకు మించి కొనుగోళ్ళు, వాడకాలు చేసేవిధంగా వినియోగదారులను ప్రోత్సాహించడం వల్ల వ్యాపారాల్లో లాభాలు గడించవచ్చు. కానీ, భవిష్యత్ తరాలవారిని దెబ్బతీసే విధంగా పర్యావరణం కలుషితమవుతున్నది. 'ప్రజల అవసరాలను పూర్తిగా తీర్చగలిగినన్ని వనరులు మనకున్నాయి. కానీ ప్రజల దురాశమేరకు మాత్రం లేవు' అని గాంధీజి చెప్పినట్లు వినిమయ సంస్కృతి హద్దులు దాటితే చేటు కలిగిస్తుంది.
- చాలా కంపెనీలు ఒకరితో మరొకరు కుమ్మక్కయి వినియోగదారులను పూర్తిగా తమ అదుపులో ఉంచే గుత్తసాకవమ్మ పద్ధతులకు పాల్పడుతున్నారు. వీటిని క్రమబద్ధీకరించాల్సిన అవసరంఉంది.
- తరుచుగా వినిపించే మాట ఏమిటంటే- 'స్వేచ్ఛా విపణిలె వినియోగదారుడే రాజు. అతను ఎప్పుడు, ఎలా, ఎక్కడ, ఏమి కావాలనుకుంటే అదికొనుగోలే చేయవచ్చు' అని. కానీ వాస్తవంగా పరిస్థితి ఎంత భిన్నంగా ఉందంటే 1986 నాటి వినియోగదారుల చట్టాన్ని మూడుసార్లు సవరించాల్సి వచ్చినా, వారి హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతూనే ఉన్నాయి.

అందువల్ల అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందాలంటే చట్టాలను మరింత కఠినతరం చేయాలి. నియంత్రణా యంత్రాంగాన్ని మరింత పకడ్బందీగా రూపొందించాలి. ఇక్కడకూడా మరోసారి గాంధీజీ మాటలు గుర్తుచేసుకుందాం. 'వినియోగదారుడు మా ప్రాంగణంలో విశిష్టమైన వ్యక్తి. అతను మామీద ఆధారపడలేడు. మేమే అతనిపై ఆధారపడి ఉన్నాం. అతను మా వ్యాపారంలో ఒక భాగం. అతనికి సేవ చేయడం ద్వారా మేమేదో అతనికి చాలా మేలు చేసామని అనుకోవడం లేదు. నిజానికి మాకా అవకాశం ఇచ్చి అతనేమాకు ఆ మేలు చేస్తున్నాడు.'

అంటే వినియోగదారులు, ఉత్తత్తిదారులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు. దేశంలోని అన్నిరకాల వ్యాపారస్థులు గాంధీజీ సూక్తులను ఒంటపట్టించుకునేటట్లు చేస్తే వినియోగదారుల ఉద్యమంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. అయితే లాభాల రుచిమరిగినవారికి ఇవి చెవికెక్కవు. ఇక్కడే సంక్షేమ రాజ్యం చాలా బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది.

## వినియోగదారుల్లో చైతన్యం

నిజానికి ఇది మనకు కొత్త కాదు. ఎంత పాతదంటే- అసలు వ్యాపారం ఎప్పుడు మొదలయిందో అప్పట్నుంచే ఉంది. తూనికల్లో

మోసాలు, కల్తీవంటి పలునేరాలను అరికట్టడానికి వినియోగదారులకు రక్షణగా కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో చాలా మార్గదర్శకాలిచ్చాడు. శిక్షలుకూడా ప్రతిపాదించాడు. మనం ఏదయినా వస్తువుని కొని రశీదు తీసుకుంటే దానిమీద ఒక సూచన లాంటి హెచ్చరిక ఉంటుంది. "ఒకసారి అమ్మిన వస్తువులు వాపసు తీసుకొనబడవు. మార్చుకోవడానికి కూడా వీలుకాదు." ఇదే స్వేచ్ఛావిపణిలో అయితే. "మా దగ్గర మీరు కొన్న వస్తువులతో సంతృప్తిచెందకపోతే నెలరోజుల్లోగా వాపసు చేయవచ్చు. బదులుగా మరే వస్తువయినా తీసుకోవచ్చు లేదా మీ డబ్బు మీరు తిరిగి తీసుకోవచ్చు." వినియోగదారుల విషయంలో భారత్‌కు, పాశ్చాత్యదేశాలకు మధ్య ఉండే తారతమ్యానికి ఇదొక చక్కటి ఉదాహరణ.

వివిధ రాష్ట్రాల్లోని వినియోగదారుల న్యాయస్థానాలనుంచి సేకరించిన గణాంకాలు చూస్తే, నిరక్షరాస్యులకూ ప్రజల్లో దీని పట్ల చైతన్యానికి నేరుగా సంబంధముందనిపిస్తుంది. అందువల్ల వినియోగదారుల సంఘాలు కూడా వినియోగదారులకు విశ్వాసం కలిగించాలి. నిర్దిష్టమైన అధికారాలతో నియంత్రణ యంత్రాంగం మంచి ఫలితాలను రాబట్టగలదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం కూడా ఈ అక్రమాలకు అడ్డుకట్టవేయగలదు. చైతన్యం, చురుకుదనం ఉండే వినియోగదారులు పౌరసమాజంలో చాలా కీలక పాత్ర పోషిస్తారు. దీనివల్ల వినియోగదారులను సంతృప్తి పరచే సేవలు దొరకడంతో పాటూ, వ్యాపారంలో నైతికత చోటుచేసుకుంటుంది. వినియోగదారుల హక్కులు అందరికీ తెలిసేలా చేసి చైతన్యం తీసుకురావాలని చెప్పేది ఖచ్చితంగా ఇందుకే.

## మీడియా-వినియోగదారుల రక్షణ

టీవీలు, వార్తాపత్రికలు, ఇంటర్నెట్. . . ఇవన్నీ ప్రజల్లో విస్తారంగా వ్యాపించిఉన్నాయి. ఇప్పటికే ఇవి వినియోగదారుల రక్షణకు చాలా కృషి చేస్తున్నాయి. అయినా మోసాలు, హక్కుల ఉల్లంఘనలు యధేచ్ఛగా జరిగిపోతూనే ఉన్నాయి. వెబ్‌సైట్లు చూస్తే దేశంలోని వినియోగదారులు ట్రావెల్‌కంపెనీల కారణంగానూ, విద్య, వైద్యం, బ్యాంకింగ్, భీమా వంటి రంగాల్లోనూ ఎలా మోసపోతున్నారో వారి ప్రత్యక్ష అనుభవాలు ప్రజలు వివరిస్తుంటే గండె చెరవవు తుంటది. ఉత్పత్తిదారుల సంఘాలను జాతీయ, రాష్ట్ర, స్థానిక సంస్థలను ఒకే వేదిక మీదకు తెచ్చి వినియోగదారుల హక్కుల రక్షణ అనేది దేశప్రజలందరి సౌభాగ్యం కోసమేనన్న భావన వారిలో కలిగించాలి. నిజానికి మన దేశంలో కొన్ని కంపెనీలు ఈ విషయంలో చాలా బాధ్యతగా వ్యాపారం చేస్తున్నాయి. ప్రజలకు కూడావారి ఉత్పత్తుల మీద గట్టి నమ్మకం ఉంది. మిగిలిన వాళ్ళు కూడా తప్పనిసరిగా పాటిస్తే హక్కుల ఉల్లంఘనలు చాలామట్టుకు తగ్గిపోతాయి.

అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీ చట్టపరంగా ఇచ్చిన మద్దతుతో అమెరికాలో వినియోగదారుల ఉద్యమం ఊపందుకుంది. "ఒక వేళ వినియోగదారుడికి నాసిరకం సరుకులు అమ్మినా, అత్యధిక ధరలకు ఇచ్చినా, పనికిరాని, హాని కలిగించే మందులమ్మినా, దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగినట్లే." అని ఆయన ప్రకటించారు. చట్టపరంగా మార్చి, 15న ఆయన మౌలికంగా నాలుగు హక్కులు వారికి అందించాడు. (1) అభిరుచి మేరకు కొనే అవకాశం (2) సమగ్ర సమాచారం (3) భద్రత (4) అసంతృప్తిని ప్రకటించడం. ఈనాలుగూ వారు హక్కులుగా పొందిన మార్చి 15ను ప్రపంచ వినియోగదారుత హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

## వివాదాల పరిష్కారం : సవాళ్ళు

ఐక్యరాజ్యసమితి చొరవతో భారత ప్రభుత్వం సకాలంలో స్పదించి చరిత్రాత్మకమైన భారత వినియోగదారుల చట్టం, 1986ను తెచ్చింది. వినియోగదారుడు అంటే ఎవరో ఈ చట్టం నిర్వచించింది. "తన సొంత వాడకంకోసం వస్తువులు, సేవలు కొనేవాడు వినియోగదారుడు"అంది. "అయితే వీటిని తిరిగి అమ్మే ఉద్దేశంతో కొనేవాడు మాత్రం వినియోగదారుడు కాడు" అని కూడా స్పష్టం చేసింది. ఈ చట్టంకింద కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటుచేశారు. విప్లవాత్మకమైన ఈ చట్టంతో సమానమైన చట్టం ప్రపంచంలోని మన దేశంలో కూడా లేదు.

ఈ చట్టం ప్రత్యేకత ఏమిటంటే... ఫిర్యాదులను తక్కువ ఖర్చులో వేగంగా పరిష్కరిస్తుంది. తగిన పరిహారంకూడా ఇప్పిస్తుంది. నిర్దిష్టమైన ఉపశమనం కలిగేటట్లుచేస్తుంది. ఈ చట్టంకింద ప్రభుత్వం జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వినియోడదారుల కోర్టులు ఏర్పాటు చేసింది. వీటన్నింటికంటే పైన జాతీయ వినియోగదారు కమిషన్ ఏర్పాటు చేసింది. ఇది న్యూఢిల్లీలోని ఉపభోక్త న్యాయ భవన్‌లో ఉంది. ఇప్పటివరకు 35 రాష్ట్ర కమిషన్లున్నాయి. ఇవి వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ 90 నుండి 150 రోజులలోను ఫిర్యాదులను పరిష్కరించాల్సి ఉంటుంది.

ఎప్పటికప్పుడు ఎదరవుతున్న కొత్త రకం సవాళ్లను విజయవంతంగా అధిగమించాలంటే కాలానికి తగ్గట్టుగా ముఖ్యంగా 21వ శతాబ్దపు సాంకేతికతకు తగ్గట్టుగా న్యాయ వ్యవస్థ ఆధునికీకరణ బాట పట్టాలి. కొత్తగా ఏర్పాటయిన వినియోగదారుల కోర్టులకు అవసరమైన సిబ్బందిని పౌర న్యాయస్థానాల నుంచి రిటైరైన వారిని తీసుకున్నారు. వీరికి కొత్త వినియోగదారు చట్టం పట్ల అవగాహన లేదు. పాత న్యాయ స్థానాల్లో లాగానే మూసపద్ధతిలో వ్యవహరించకుండా ఉండాలంటే వీరికి తగిన శిక్షణ ఇవ్వాలి. చట్టం ఇచ్చిన ప్రోత్సాహంతో న్యాయ స్థానాలకు వస్తున్న వినియోడదారుల ఉత్సాహాన్ని ఇప్పుడున్న సబ్బంది నీరుగారుస్తున్నారు. దానితో వారికి వీటిపట్ల విశ్వాసం సన్నగిల్లుతున్నది.

ఈ నేపథ్యంలో వారికి గోడబెబ్బ, చెంపదెబ్బ తగులుతున్నాయి. ఒకటి మార్కెట్ శక్తుల చేతిలో రెండోది ఈ కోర్టుల్లో అనవసర సాంకేతిక చిక్కులతో విధానపరమైన సమస్యలతో సతమతమవుతున్నాయి. అందువల్ల ఈ కోర్టుల శిక్షణ ఇవ్వాలి, తీర్పులు ఆలస్యం చేస్తున్నారు. తగినంతమంది న్యాయవాదులుండడంలేదు. ఉన్నవారు కూడా అసలు విషయంకంటే అంశాలవంటి కొసర్లపైనా, చీటికిమాటికీ వాయిదాలు అడగడంపైనా సమయం వృథా చేస్తున్నారు. దీనితో ఇవి మరో సివిల్‌కోర్టులలాగా తయారవుతున్నాయి. వినియోగదారులుకూడా ఇవి చూసి సమయం,శక్తి, డబ్బు వృథా తప్ప మనకు ఒరిగేదేమీలేదన్న అభిప్రాయానికి వస్తున్నారు.

అందువల్ల వినియోగదారు న్యాయస్థానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు సమకూర్చాలి. సకాలంలో, సక్రమంగా ఇవి విధులు నిర్వర్తించేటట్లు చూడాలి. తీర్పులు ఆలస్యం చేయ కూడదు. న్యాయ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వినియోగాదారుల చట్టాలకు సంబంధించిన కోర్సులు ప్రవేశపెట్టాలి. ఈ కోర్సుల ద్వారా అర్హులైన వారికే వినియోగదారుల న్యాయస్థానాల్లో న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా అవకాశం ఇవ్వాలి.

పైన చెప్పిన పలు సంస్కరణలవల్ల న్యాయస్థానాల్లో కూడా కేసులు నెలల తరబడి పెండింగ్‌లో పడకుండా పరిష్కరించవచ్చు.

### సమగ్ర వినియోగదారుల రక్షణ యంత్రాంగం

- బాధ్యత లేకుండా వినియోగదారుల పట్ల సానుభూతి చూపితే సమస్యలు పరిష్కారం కావు. ప్రభుత్వాలు ఈ విషయంలో వాటికున్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే. . . . . . . . .
- ఉత్పత్తిదారులు, డీలర్లు, సేవలు అందించేవారు అన్నిరకాల వాణిజ్య, వ్యాపార కార్యకలాపాల్లో దేశ ప్రజలపట్ల బాధ్యతను గుర్తిస్తూ ధర్మబద్ధంగా, హేతుబద్ధంగా, నీతిబద్ధంగా తప్పని సరిగా మెలిగేలా చేయాలి.
- ఈ ఆదర్శాన్ని మనసావాచా పాటించడానికి సిఐఐ, ఎఫ్‌ఐసిసిఐ, అసోచామ్ ఇతర చిన్నవ్యాపార సంఘాలు తప్పనిసరిగా పాటించేలా నియంత్రణ చేయాలి.
- అన్నిరకాల వ్యాపారాలు చేసేవారు, ఉత్పత్తిదారులు, డీలర్లు, సేవలు అందించేవారు, వారి పర్యవేక్షణలో ఫిర్యాదుల పరిష్కారాల విభాగాలు నెలకొల్పుకోవాలి.
- కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద మొదటి లక్ష్యంగా వినియోగాదారుల రక్షణను చేర్చాలి. తదుపరి ప్రాధాన్యత సామాజిక సంక్షేమం, వితరణవంటి లక్ష్యాలకు ఇవ్వాలి.
- ప్రభుత్వరంగ సంస్థలు, కేంద్ర రాష్ట్రాలలోని మంత్రిత్వశాఖలు చేపట్టే ఉత్పత్తి, సరుకుల పంపిణీ విషయంలోకూడా వినియోగదారుల హక్కుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- వినియోగదారుల న్యాయస్థానాలకు మరింత పటిష్ట పరచడానికి అవసరమయితే సవరణలు తెచ్చయినా ఈ కింది మార్గదర్శకాలు పాటించాలి.

> గుర్తింపు పొందిన స్వచ్ఛంద వినియోగదారుల సంఘాలు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో మధ్యవర్తుల కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలి. విక్రయదారులు, డీలర్ల దగ్గర తమకు అన్యాయం జరుగుతున్నదని వినియోగదారులు భావించిన వెంటనే ఈ మధ్యవర్తి కేంద్రాలను సంప్రదించే పద్ధతి ఉండాలి.

> కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలో మధ్యవర్తుల కేంద్రాలను క్రమబద్ధీకరించే పనిని జాతీయ వినియోగదారుల వివాదాల పరిరక్షణ కౌన్సిల్ (ఎన్‌సిడిఆర్‌సి)కి అప్పగించాలి. మధ్యవర్తుల స్థాయిలో జరిపే సంప్రదింపులకు న్యాయవాదులను అనుమతించకూడదు. ఇక్కడ సంతృప్తి చెందనప్పుడే వినియోగదారుడు న్యాయ స్థానానికి ఫిర్యాదుచేయాలి.

> వినియోగదారుల హక్కుల రక్షణకుపయోగించే సంచార వాహనాల ద్వారా మధ్యవర్తులను నిర్దిష్ఠ ప్రాంతాలలోని మార్కెట్లవద్ద ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేస్తే ఇది విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుంది.

> వినియోగదారులను చైతన్యపరచడానికి ముందుకొచ్చే సంస్థలు, సంఘాలు, గుర్తింపు పొందిన న్యాయ కళాశాలలు, విశ్వ విద్యాలయాలు వారిన ప్రోత్సాహించడానికి ప్రభుత్వం కొన్ని మూలనిధులను సమాకుర్చాలి. కార్పోరేట్ సామాజిక బాధ్యతలో కూడా దీనిని చేర్చాలి. అవసరమైతే అమ్మకం పన్నులు, సేవా పన్నుల్లోనుంచి కొంతమేర దీనికి కేటాయించవచ్చు.

> పైనా చెప్పిన అధికార, అనధికార, ఇతరత్రా అన్ని సంస్థల పనితీరును పర్యవేక్షించడానికి తగు సూచనలు చేయడానికి చర్యలు సిఫార్సుచేయడానికి దేశంలో అత్యున్నత స్థాయి సంస్థను ఒకదానిని ఏర్పాటుచేయాలి.

వినియోగదారులకు రక్షణ కల్పించే హక్కులను విశృంఖలంగా ఉల్లంఘిస్తున్నందువల్ల పైనచెప్పిన వినూత్న సూచనల అమలు పౌరులకు ఉపశమనం కలిగించడానికి ఉద్దేశించినవే. ప్రపంచీకరణ, సరళీకరణ నేపథ్యంలో న్యాయవ్యవస్థ, చట్టసభలు. కార్యనిర్వాహక వర్గం, మీడియా ఈ నాలుగు వ్యవస్థలూ కలిసి వినియోగదారుల హక్కుల ఉల్లంఘన జరగకుండా ఉమ్మడిగా కార్యరంగంలోకి దిగాల్సిన సమయం ఆసన్నమైంది.

**జి.ఒ.ఎం.**

# ఆంధ్రప్రదేశ్ విభజన




**ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాత మార్చి 1, 2014న రాష్ట్రపతి అంగీకారంకూడా పొంది గెజిట్ ప్రకటన రూపంలో వెలువడింది. నియామకపు తేదీ అయిన - జూన్ 2 నుండి ఇది అమలవుతుందని వేరుగా ప్రకటించారు.**

**ఆ చట్టంలోని ప్రధాన భాగాలు**

**తెలంగాణా రాష్ట్రం :-** నియామకపు తేదీ నుండి కొత్త రాష్ట్రం ఏర్పడుతుంది. దాని పేరు తెలంగాణా, దీనిలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, వరంగల్, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలు ఉంటాయి. అయితే 27 జూన్, 2005లో విడుదల చేసిన జీ.వో-111లో పేర్కొన్న రెవిన్యూ గ్రామాలను, బూర్గంపాడు మండలంలోని బూర్గంపాడు, సీతారాంనగరం, కంఢ్రిక గ్రామాలను ఖమ్మం నుంచి మినహాయించి మిగిలిన సీమాంధ్ర రాష్ట్రంలో కలిపారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం :-** నియామకపు తేదీ నుండి పైన తెలిపిన ప్రాంతాలు కాక మిగిలిన ప్రాంతాలలో ఉండేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మవుతుంది.

**రాజధాని :-** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్న హైదరాబాద్ నియామకపు తేదీ నుండి రెండు రాష్ట్రాలకు పదేళ్లవరకు ఉమ్మడి రాజధానిగా కొనసాగుతుంది. తర్వాత అది తెలంగాణా రాష్ట్రానికి మాత్రమే రాజధానిగా కొనసాగుతుంది. తర్వాత అది తెలంగాణా రాష్ట్రానికి మాత్రమే రాజధానిగా కొనసాగుతుంది. ఇక్కడ ఉమ్మడి రాజధానిగా ఉండే హైదరాబాద్ అంటే - 1955 నాటి హైదరాబాద్ పురపాలక చట్టంలో పేర్కొన్న ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం!

**కొత్త రాజధాని నిపుణుల కమిటీ :-** ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఆరు నెలలలోగా ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఎంపిక కోసం వివిధ ప్రత్యామ్నాయలను అధ్యయనం చేయడానికి, సిఫార్సులు చేయడానికి కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుంది.

**గవర్నర్ :-** నియామకపు తేదీ నుండి ప్రస్తుతం ఉన్న గవర్నర్ శేష ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణా రాష్ట్రానికి కూడా గవర్నర్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్రపతి తదుపరి ఉత్తర్వులిచ్చేవరకూ ఆయన అలా కొనసాగుతారు. ఉమ్మడి రాజధాని పాలనలో భాగంగా ఆ ప్రాంతంలో నివసించే ప్రజల స్వేచ్ఛా స్వాతంత్రాలు, ఆస్తి, ప్రాణాల భద్రతకు సంబంధించి ప్రత్యేక బాధ్యత గవర్నర్‌పై ఉంటుంది. ఉమ్మడి రాజధానిలో శాంతిభద్రతలు, అంతరంగిక భద్రత, కీలక సంస్థల భద్రత బాధ్యత గవర్నర్‌దే. విధి నిర్వహణలో భాగంగా తెలంగాణా రాష్ట్ర మంత్రి మండలిని సంప్రదించిన తరువాత గవర్నర్ తనకు సముచితమనిపించిన చర్యలు తీసుకుంటారు. ఇదే అంతిమం. ఆయన విచక్షణ ప్రశ్నార్థకం కాదు. కేంద్రప్రభుత్వం నియమించిన ఇద్దరు సలహాదారులు గవర్నరుకు ఈ విధి నిర్వహణలో సహకరిస్తారు.

**పోలీస్ :-** విడిపోయిన రెండు రాష్ట్రాలకు అదనపు పోలీసుదళాలను సమకూర్చడంలో కేంద్రప్రభుత్వం తోడ్పడుతుంది. హైదరాబాద్‌లోని గ్రేహౌండ్స్ శిక్షణాకేంద్రం మూడేళ్ళ పాటు కేంద్రం అజమాయిషీలో రెండు రాష్ట్రాలకు అందుబాటులో ఉండి, ఆ తరువాత అది తెలంగానా రాష్ట్రానికి కేటాయించబడుతుంది. ఇటువంటి మరో కేంద్రాన్ని శేష ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసుకోవడానికి కేంద్రం తోడ్పడుతుంది. రెండు రాష్ట్రాల్లో గ్రేహౌండ్స్ కొత్త కార్యాచరణ కేంద్రం ఏర్పాటుకు కేంద్రం ఆర్థికసాయం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న గ్రేహౌండ్స్, అక్టోపస్ దళాల సిబ్బందిని వారి కోరికమేరకు రెండు రాష్ట్రాల మధ్య పంచుతారు. వారు సంబంధిత డిజిపిల ఆధ్వర్యంలో పనిచేయాల్సి ఉంటుంది.

**ప్రజాప్రాతినిధ్యం :-** నియామకపు తేదీ నుండి శేష ఆంధ్రప్రదేశ్‌కు, 25 తెలంగాణాకు 17 స్థానాల చొప్పున లోక్‌సభలో ప్రాతినిధ్యం ఉంటుంది. అలాగే ఆ రోజు నుండి శేష ఆంధ్రప్రదేశ్‌కు 175, తెలంగాణాకు 119 శాసనసభా స్థానాలుంటాయి.

**ఆంగ్లో ఇండియన్ :-** రెండు రాష్ట్రా శాసనసభలకు ఆంగ్లో ఇండియన్ సభ్యులను ఒక్కొక్కరు చొప్పున గవర్నర్ నియమించాలి. శాసనసభలో ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలు ఏ రాష్ట్రాల్లోకి వస్తే వారు, ఆ రాష్ట్ర శాసనసభకు నియామకపు తేదీ తర్వాత ప్రాతినిధ్యం వహిస్తారు.

**శాసనమండళ్ళు :-** ప్రస్తుతం ఉన్న శాసనమండలి నియమామకపు

తేదీ తర్వాత రెండు రాష్ట్రాలకు రెండు శాసనమండళ్లుగా విడిపోయి పనిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో 50 మంది, తెలంగాణాలో 40 మంది సభ్యులుంటారు. నియామకపు తేదీకి ముందున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్, ఆ తేదీ తరువాత కూడా కొనసాగుతారు. నియామకపు తేదీ తర్వాత శాసనమండలికి ఉపాధ్యక్షుడిని సభ్యులు ఎన్నుకుంటారు. నియామకపు తేదీకి ముందున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్, ఆ తేది తరువాత కూడా కొనసాగుతారు. నియామకపు తేదీ తర్వాత శాసనమండలికి అధ్యక్షుడిని సభ్యులు ఎన్నుకునేవరకూ ఉపాధ్యక్షుడే అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.

**నియోజకవర్గ హద్దుల మార్పు :-** రాజ్యాంగంలోని 170వ అధికరణ కింద రెండు రాష్ట్రాల్లోని శాసన సభా స్థానాలను ఎన్నికల సంఘం నియమానుగుణంగా పెంచుతారు. తెలంగాణాలో 119 నుండి 153కు శేష ఆంధ్రప్రదేశ్‌లో 175 నుండి 225కు పెంచుతారు. సరిహద్దుల మార్పు గురించి ప్రతిపాదనలను, అందుకు వ్యతిరేకంగా వచ్చిన సూచనలను ఎన్నికల సంఘం ప్రజలకు బహిరంగ ప్రకటనల ద్వారా తెలియపరచాలి. అభ్యంతరాలను, సలహాలను పరిశీలించి, అధీకృత రాజపత్రం ద్వారా ప్రచురించాలి.

**హైకోర్టు :-** నియామకపు తేదీ నుండి శేష ఆంధ్రప్రదేశ్‌కు హైకోర్టు ఏర్పడే వరకూ ఆ రెండు రాష్ట్రాలకు ఇప్పుడు హైదరాబాద్‌లో ఉన్న హైకోర్టే ఉమ్మడిగా పనిచేస్తుంది. న్యాయమూర్తులు కూడా అలాగే కొనసాగుతారు. ఉమ్మడి హైకోర్టు ఖర్చును జనాబా ప్రాతిపదికన రెండు రాష్ట్రాలు భరిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఎక్కడ నుండి పనిచేయాలనే అంశాన్ని రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

**న్యాయమూర్తులు :-** శేష ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటుకంటే ముందు హైదరాబాద్ హైకోర్టులో న్యాయమూర్తులుగా ఉన్నవారు రాష్ట్రపతి నిర్ణయించినమేరకు, అది ఏర్పాటయిన తేదీ నుండి హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తులుగా వారి పదవీకాలం ముగిసి, శేష ఆంధ్రప్రదేశ్ కోర్టు న్యాయమూర్తులుగా వ్యవహరిస్తారు. హైదరాబాద్ హైకోర్టులో న్యాయమూర్తులుగా జరిగే నియామకం ప్రాతిపదికగానే శేష ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తుల (ప్రధాన న్యాయమూర్తితో సహా) ర్యాంకు ప్రాధాన్యత నిర్ణయమవుతుంది.

**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు :-** విభజనముందు హైదరాబాద్ హైకోర్టుకున్న పరిధి అధికారాలు తెలంగాణాకు శేష ఆంధ్రప్రదేశ్‌లో చేర్చిన ప్రాంతాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు అధికార పరిధి ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదయి ఉండి, హైదరాబాద్ హైకోర్టులో వృత్తి, నిర్వహిస్తున్నవారు, తెలంగాణా బార్ కౌన్సిల్‌కు తనపేరు మార్చవలసిందిగా ఒక ఏడాదిలోపు విజ్ఞప్తి చేసుకోవచ్చు.

**తెలంగాణా ఖర్చు :-** నియామక తేదీ నుండి తెలంగాణా గవర్నర్ తెలంగాణా రాష్ట్ర సంచితనిధి నుంచి అవసరమని తనకు అనిపించిన ఖర్చు పెట్టవచ్చు. అయితే ఇది ఆర్నెల్లకు మించి పరిధిదాటకుండా ఉండాలి. అయితే నియామకపు తేదీ తర్వాత తెలంగాణా గవర్నర్ తెలంగాణా సంచితనిధి నుంచి మరో ఆరు నెలల వరకు అవసరమని తనకు అనిపించిన తదుపరి ఖర్చును మంజూరు చేయవచ్చు. నియామకపు తేదీకి ముందు జరిపిన ఏ ఖర్చుకు సంబంధించిన నివేదికనయినా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) రెండు రాష్ట్రాల గవర్నర్‌లకు అందచేస్తారు. వారు ఆయా రాష్ట్రాల శాసనసభలముందుంచుతారు.

నియామకపుతేదీకి ముందు ఏ సేవలకు సంబంధించిన ఖర్చయినా ఆ ఆర్థిక సంవత్సరంలో మంజూరయిన మొత్తానికి మించి ఉంటే దానిని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సంచిత నిధి నుంచి మంజూరు చేస్తూ రాష్ట్రపతి ఆదేశాలివ్వవచ్చు.

**రెవిన్యూ పంపకం :-** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌కు 13వ ఆర్థిక సంఘం మంజూరు చేసిన నిధులను రెండు రాష్ట్రాల మధ్య జనాభా తదితర ప్రాతిపదికలపై కేంద్రప్రభుత్వం పంచుతుంది. అయితే నియామకపు తేదీన రెండు రాష్ట్రాల్లో అందుబాటులో ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకుని 14వ ఆర్థిక సంఘం రెండు రాష్ట్రాలకు విడివిడిగా నిధులను మంజూరు చేయాలని రాష్ట్రపతి ఆదేశిస్తారు. సబ్ సెక్షన్ (1)తో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాలలోని వనరులను పరిగణనలోకి తీసుకుని ఆయా రాష్ట్రాలలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి కోటా కింద ప్రోత్సాహకాలు, ప్రయోజనాలు కల్పించవచ్చు. తగిన గ్రాంటులు మంజూరు చేయవచ్చు. శేష ఆంధ్రప్రదేశ్‌కు ఆ విధంగా ప్రత్యేక అభివృద్ధి కోటాకింద మంజూరు చేసేటప్పుడు ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు కేంద్రం తగిన ప్రోత్సాహకాలు అందించాలి.

**ఆస్తులు, అప్పుల పంపకం :-** నియామక తేదీకి ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీసుకున్న నిర్ణయాల వల్ల ఒనగూరే ప్రయోజనాలు అప్పులు విభజన తర్వాత రెండు రాష్ట్రాలకు చెందుతాయి. ఆస్తులు, అప్పుల పంపకం న్యాయబద్ధంగా, హేతుబద్ధంగా సమన్యాయంతో జరగాలి. వివాదాలు తలెత్తితే పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలి. అది కుదరని పక్షంలో కాగ్ సలహాతో కేంద్రప్రభుత్వమే ఆదేశాలు జారీ చేస్తుంది. నియామకపు తేదీకి ముందు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అన్ని స్థిరచరాస్థులు విభజన తర్వాత ఏ రాష్ట్రంలో ఉంటే అవి ఆ రాష్ట్రానికే చెందుతాయి. బయటి రాష్ట్రాలలో ఉన్న జనాభా ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలకు పంచుతారు. చరాస్తుల విషయంలో ఆస్తుల పరిస్థితిని బట్టి సమన్యాయం చేయడానికి కేంద్రం తగువిధంగా ఆదేశాలు జారీచేయవచ్చు. నిర్దిష్ట ప్రయోజనాలతో నెలకొల్పి నిర్మాణంలో ఉన్నవి అవి ఏ ప్రాంతంలో ఉంటే అవి ఆ రాష్ట్రానికే చెందుతాయి. సెక్రటేరియట్, శాఖల ప్రధాన కార్యాలయాలను జనాభా ప్రాతిపదికగా పంచుతారు.

(ఇక్కడ భూమి అంటే అన్ని హక్కులతో కలసి ఉన్న స్థిరాస్థిగా పరిగణించాలి. చరాస్తులలోని నాణాలు, బ్యాంకునోట్లు, కరెన్సీ నోట్లు రావు)

**కోశాగారం :-** నియామక తేదీకి ముందు ఆంధ్రప్రదేశ్ కోశాగారంలో ఉన్న మొత్తం నగదు నిల్వలు, రిజర్వ్‌బ్యాంకు, ఎస్‌బిఐ, ఇతర బ్యాంకుల్లో ఉన్న రుణ నిల్వలు రెండు రాష్ట్రాల మధ్య జనాభా ప్రాతిపదికన పంచుతారు. నియామక తేదీకి ముందు ఉన్న ఆస్తి పన్ను బకాయిలు, భూమిశిస్తు, ఇతర పన్నుబకాయిలు ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికే చెందుతాయి. స్థానిక సంస్థలు, సంఘాలు, వ్యవసాయదారులు ఇతరుల నుండి జరిపే రుణాల వసూళ్ళపై అవి లేదా వారు ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికే హక్కుంటుంది. బయటి రాష్ట్రాల్లో ఉంటే వాటిని ఉమ్మడి ఆస్తిగా పరిగణించి జనాభా ప్రాతిపదికన పంచుతారు.

**పెట్టుబడులు :-** ప్రభుత్వ ఖాతాల్లోగానీ, నగదు నిల్వ పెట్టుబడుల ఖాతాలోగానీ ఉన్న పెట్టుబడులకు సంబంధించిన సెక్యూరిటీలు జనాభా ప్రాతిపదికపై రెండు రాష్ట్రాల మధ్య పంచుతారు. అయితే సహజ విపత్తు నిధిలోని సెక్యూరిటీలు మాత్రం అవి ఏ రాష్ట్రంలో ఉండే ఆ రాష్ట్రానికే చెందుతాయి. ఒక నిర్దిష్ట ప్రాంతానికి పరిమితమయిన లక్ష్యాలతో ఉంటే ప్రత్యేక నిధులకు చెందిన పెట్టుబడులు ఆ ప్రాంతం ఏ రాష్ట్రంలోకి వెడితే ఆ రాష్ట్రానికే కేటాయిస్తారు. ఒకవేళ అవి రెండు రాష్ట్రాలకు చెందిన ప్రాంతాల్లో ఉంటే జనాభా ప్రాతిపదికన పంచుతారు.

నియామక తేదీ ముందు కేంద్ర, రాష్ట్ర లేదా ప్రావిన్షియల్ చట్టాల కింద ఏదయినా వ్యవస్థను ఏర్పాటు చేసి ఉంటే, ఒకవేళ అది అంతర్ రాష్ట్ర హోదాలో ఉంటే దానికి రెండు రాష్ట్రాల మధ్య ఆ వ్యవస్థ ఆస్తులు ఏ ప్రాంతంలో ఉన్నాయనేది ప్రాతిపదికగా తీసుకుని పంచుతారు. నియామక తేదీకి ముందు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు ఏ ప్రాంతంలో వాటి కార్యకలాపాలు సాగిస్తుంటే అవి వాటి ప్రధాన కార్యాలయం ఎక్కడున్న దానితో సంబంధం లేకుండా ఏ రాష్ట్ర పరిధిలో ఉంటే ఆ రాష్ట్రానికే చెందినవిగా పరిగణిస్తారు. అయితే ఒకవేళ అవి అంతర్ రాష్ట్ర హోదాలో ఉంటే వాటి కార్యనిర్వహక విభాగాలను రెండు రాష్ట్రాల మధ్య ప్రాంతం ప్రాతిపదికగా పంచుతారు. వాటి ప్రధాన కార్యాలయాలను జనాబా ప్రాతిపదికగా పంచుతారు.

**ప్రభుత్వరుణాలు :-** ప్రభుత్వరుణాలు, ప్రభుత్వ ఖాతాలకు సంబంధించి బకాయిలుగా ఉన్న అప్పులన్నీ జనాభా ప్రాతిపదికన పంచుతారు. నియామక తేదీకి ముందు అత్యవసర ప్రాతిపదికపై తీసుకున్న రుణాలు అవి ఏ సంస్థకోసం తీసుకున్నవో అవి ఏ రాష్ట్ర పరిధిలో ఉంటే దానికే కేటాయిస్తారు.

**ఫ్లోటింగ్ రుణాలు :-** స్థానిక సంస్థలకు కార్పొరేట్ సంస్థలకు, ఇతర సంస్థలకు స్వల్పకాలిక ఉపశమనం కింద నియామకపు తేదీకి ముందిచ్చిన ఫ్లోటింగ్ రుణాలకు సంబంధించి 1. సంబంధిత రాష్ట్రంలోని ప్రాంతానికి ప్రత్యేకంగా ఉద్దేశించినదయితే ఆ అప్పుల బాధ్యత ఆ రాష్ట్రానిదే 2. ఇతర ప్రయోజనాలకయితే వాటిని జనాభా ప్రాతిపదికన పంచుతారు.

**అధిక పన్ను వసూళ్ళు :-** భూమిశిస్తుతో సహా ఆస్తులపై పన్నులు, సుంకాలను అసలుకంటే ఎక్కువ మొత్తంలో నియామకపు తేదీకి ముందు వసూలు చేసి ఉంటే అటువంటి సందర్భాల్లో ఆ ఆస్తులు ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రమే వాటిని తిరిగి చెల్లించాలి. ఇతర పన్నుల విషయంలో వాటిని రెండు రాష్ట్రాలమధ్య జనాభా ప్రాతిపదికపై పంచాలి. ఆ విధంగా చెల్లించే క్రమంలో అవి రెండో రాష్ట్రంలో ఉంటే వాటిని ఆ రాష్ట్రానికే చెల్లించాలి.

**డిపాజిట్లు :-** నియామకతేదీకి ముందు పౌర డిపాజిట్లు, స్థానిక నిధి డిపాజిట్లు అవి విభజన తర్వాత ఏ రాష్ట్రంలో ఉంటే వాటికే చెందుతాయి. ధార్మిక సంస్థలకు సంబంధించిన వ్యవహరాలు కూడా అవి ఎక్కడ ఉంటే ఆ రాష్ట్రానికే వర్తిస్తాయి. అయితే ఆ సంస్థల కార్యకలాపాలు నియామకతేదీకి ముందు రాష్ట్రమంతటా వ్యాప్తి చెందిఉన్నట్లయితే జనాభా ప్రాతిపదికన పంచుతారు.

**ప్రావిడెంట్ ఫండ్ :-** నియామక తేదీ నాడు విధుల్లో ఉన్న ప్రభుత్వోద్యోగి ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఆ ఉద్యోగి సేవలను శాశ్వతంగా పొందుతున్న రాష్ట్రానికే బదలాయించబడుతుంది.

**పింఛన్లు :-** పింఛన్ల చెల్లింపులన్నీ చట్టంలోని ఎనిమిదవ షెడ్యూల్డ్‌లోని నిబంధనల ప్రకారం పంచడం లేదా కేటాయించడం జరుగుతుంది.

**కాంట్రాక్ట్‌లు :-** నియామకపు తేదీకి ముందు కుదుర్చుకున్న కాంట్రాక్ట్‌లు విషయంలో ఆ కాంట్రాక్ట్ ప్రత్యేకంగా శేష ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణాకు సంబంధించి ఉన్నట్లయితే దాని బాధ్యత ఆ రాష్ట్రానికే మాత్రమే చెందుతుంది. అలాకాని పక్షంలో అది ఉమ్మడిగా భావించి జనాభా ప్రాతిపదికగానీ, రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం మేరకు మరో రూపంలో గానీ రెండు రాష్ట్రాల మధ్య పంచాల్సి ఉంటుంది. నియామక తేదీకి ముందు రిజిస్టరయిన ఒక సహకార సంఘం లేదా వ్యక్తికి పూచీకత్తుగా ఉంటే విభజన తర్వాత ఆ సంఘం ఏ రాష్ట్రంలో ఉంటే పూచికత్తు వ్యవహారం దానికే చెందుతుంది. లేని పక్షంలో జనాభా ప్రాతిపదికన లేదా ఉమ్మడి అంగీకారం మేరకు పంచడం జరుగుతుంది.

కేటాయింపుల్లోగానీ, సర్దుబాటులో కానీ విభజన తర్వాత ఏదయినా ఒక రాష్ట్రానికి న్యాయం జరగలేదని తెలిసినప్పుడు నియామకపు తేదీ నుండి మూడేళ్ళ లోగా రెండు రాష్ట్రాలను సంప్రదించి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ఆదేశాలు జారీచేస్తుంది.

**కంపెనీలు, కార్పొరేషన్లు :-** నియామకతేదీకి ముందు తొమ్మిదవ షెడ్యూల్ కింద పేర్కొన్న కంపెనీలు, కార్పొరేషన్‌లన్నీ అవి పనిచేసే చోటే ఆ తేదీ నుంచే కొనసాగుతాయి. ఆస్తులు, హక్కులు, అప్పులు రెండు రాష్ట్రాలకు 53వ అధికరణ ప్రకారం పంచుతారు.

**విద్యుత్ ఉత్పత్తి సరఫరా, నీటి పంపిణీ :-** విద్యుత్ ఉత్పత్తికిగానీ, సరఫరాకుగానీ లేదా వీటికి నీరు సరఫరా చేసే ప్రాజెక్టుకు గానీ విభజన

వల్ల మార్పులు జరిగి వాటి పనికి అంతరాయం లేదా అసౌకర్యం కలిగించే పక్షంలో కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాలను లేదా అధీకృత సంస్థలను సంప్రదించి తగువిధంగా ఆదేశాలు జారీ చేస్తుంది.

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (ఏపి.ఎఫ్.సి) :-** నియామకతేదీకి ముందున్నట్లుగానే తరువాత కూడా ఎస్ఎఫ్సి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తుంది. కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు కేంద్ర ప్రభుత్వం నుండి ముందుగా అనుమతి పొంది ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని పునర్ వ్యవస్థీకరణ లేదా రద్దు లేదా మరో కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలించవచ్చు. ఈ ప్రతిపాదనను మెజారిటీ వాటాదారులు ఓటింగ్ ద్వారా సమర్థిస్తే దాన్ని తదుపరి ఆమోదానికి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలి. కేంద్రం ఆమోదిస్తే సంబంధిత వ్యక్తులందరూ దాన్ని శిరసావహించాల్సి ఉంటుంది. ఒకవేళ కేంద్రం ఆమోదించకపోతే దీనిని సంబంధిత రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పరిశీలనకు పంపడం జరుగుతుంది. ఆ న్యాయమూర్తి నిర్ణయయే తుది నిర్ణయమవుతుంది. అసలు వీటితో సంబంధంలేకుండా నియామకపు తేదీ తర్వాత రెండు రాష్ట్రాలు వాటికి అవసరమయినట్టుగా కొత్త ఎస్ఎఫ్సిలు ఏర్పాటు చేసుకోవచ్చు.

**రోడ్లు రవాణా:-** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ నియామక తేదీకి కొద్దిగా ముందు ఇచ్చిన పర్మిట్లు ఆ తేదీ తరువాత కూడా రెండు రాష్ట్రాల్లోని సంబంధిత అధికారుల ధృవీకరణ అవసరం లేకుండా వాటి కాలపరిమితి వరకు చెల్లుతాయి. ఇటువంటి పర్మిట్లు, గ్రాంట్ చేసే నాటికి టోల్, ఎంట్రన్స్ ఫీజులు ఇతర ఛార్జీలు చెల్లించనవసరంలేని సౌకర్యంలో ఉన్నట్లయితే ఆ తేదీ తరువాత కూడా అవి క్రొత్త రాష్ట్రంలో ఎటువంటి ఛార్జీలు చెల్లించనవసరంలేదు.

**ఆలిండియా సర్వీసులు :-** నియామకతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్లో ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ క్యాడర్లు ఆ తేదీ తరువాత శేష ఆంధ్రప్రదేశ్ క్యాడర్గానూ, తెలంగాణా క్యాడర్గానూ చెలామణీ అవుతాయి నియామకతేదీ నాటికి గానీ, ఆ తర్వాతగానీ ఏ రాష్ట్రంలో ఎంత మంది ఏయే అధికారులు ఎక్కడక్కడ ఉండాలనేది కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా తెలియపరుస్తుంది.

**ఇతర సర్వీసులు :-** నియామకతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్లో సర్వీస్లో ఉన్న ఇతర కేంద్ర ఉద్యోగులు శేష ఆంధ్రప్రదేశ్లో సర్వీస్లో ఉన్న ఇతర కేంద్ర ఉద్యోగులు శేష ఆంధ్రప్రదేశ్లో కూడా అలాగే కొనసాగుతారు. అయితే తెలంగాణా రాష్ట్ర పరిధిలో నియామక తేదీకి ముందున్న ఉద్యోగుల కొనసాగింపునకు కేంద్రం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తుంది.

నియామక తేదీ తర్వాత ఉద్యోగులిచ్చే అప్షన్బట్టి రెండు రాష్ట్రాల్లో ఒకటి కేటాయించినా సిబ్బంది కొరతను బట్టి కేంద్రం తగువిధంగా చర్యలు తీసుకుంటుంది. నియామక తేదికి ముందు అధికారులు ఏ హోదాలో ఉంటారో ఆ తర్వాత వారుమారిన రాష్ట్రంలో కూడా అదే హోదాలో కొనసాగుతారు. ఉద్యోగుల సర్వీస్ వ్యవహారాలు, విజ్ఞప్తులు, వివాదాలు పరిశీలించి తగు సిఫార్సులు చేయడానికి నియామకతేదీ నుంచి 30 రోజులలోపు కేంద్ర ప్రభుత్వం సలహా సంఘాలను నియమిస్తుంది. ప్రభుత్వ అజమాయిషీలో నడిచే సంస్థలు, స్వయం ప్రతిపత్తితో నడిచే సంస్థల్లో పనిచేసే సిబ్బంది నియామకపు తేదీ తర్వాత కూడా ఒక ఏడాదిపాటు అలాగే కొనసాగుతారు. ఈలోగా ఆ సంస్థల యాజమాన్యాలు సిబ్బందిని రెండు రాష్ట్రాల మధ్య ఎలా పంచాలో నిర్ణయిస్తాయి.

**పబ్లిక్ సర్వీస్ కమీషన్ :-** నియామక తేదీకి ముందున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా కొనసాగుతుంది. దాని ఛైర్మన్, సభ్యులు కూడా అలాగే కొనసాగుతారు. తెలంగాణా రాష్ట్రానికి కొత్తగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పాటవుతుంది. అది పూర్తయ్యేదాకా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రాష్ట్రపతి ఆదేశాల మేరకు తెలంగాణా అవసరాలు తీరుస్తుంది. నియామకతేదీకి ముందు వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చేసిన పనిని ఒక నివేదిక రూపంలో రెండు రాష్ట్రాల గవర్నర్లకు సమర్పించాల్సి ఉంటుంది.

**జల వసరుల నిర్వహణ, అభివృద్ధి :-** నియామక తేదీ నాటికి గోదావరి, కృష్ణా నదీ జలాల బోర్డుల పనితీరు పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నతాధికార మండలిని ఏర్పాటు చేస్తుంది. దీనికి కేంద్ర జలవనరుల మంత్రి ఛైర్మన్గా, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉంటారు. నియామక తేదీ నుండి 60 రోజుల్లోగా గోదావరి, కృష్ణా నదులకు కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా రెండు నదీజలాల నిర్వహణ బోర్డులను ఏర్పాటు చేస్తుంది. గోదావరి బోర్డు తెలంగాణా రాష్ట్రంలోనూ కృష్ణాబోర్డు శేష ఆంధ్రప్రదేశ్లోనూ ఉంటాయి. ఇవి రెండూ స్వయం ప్రతిపత్తిలో పనిచేస్తాయి. నిర్వహణ మాత్రం కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో ఉంటుంది. రిజర్వాయర్ల నిర్వహణలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు బోర్డులకు సహాయపడతాయి. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగింది. దీని క్రమబద్ధీకరణ, అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నేరుగా చూస్తుంది. తుంగభద్ర బోర్డు మునుపటిలాగే నీటిని విడుదల చేస్తుంది. ఈ బోర్డులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల గవర్నర్లు ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాతినిథ్య స్థానాల్లో కొనసాగుతారు.

**మౌలికసదుపాయాలు :-** నియామక తేదీ నుండి రెండు రాష్ట్రాలు బొగ్గు, చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వంటి అంశాలకు సంబంధించి రెండు రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీచేసే మార్గదర్శకాలు ఆదేశాలు పాటించాలి. నియామక తేదీ నుండి పదేళ్ళపాటు రెండు రాష్ట్రాలు లాభసాటిగా అభివృద్ధి పొందడానికి అవసరమైన అన్ని చర్యలూ కేంద్రప్రభుత్వం తీసుకుంటుంది. రెండు రాష్ట్రాల్లో పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం పన్ను ప్రోత్సాహకాలతో సహా పలు ఆర్థికపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ రెండు రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉద్దేశించిన పథకాలకు కేంద్రప్రభుత్వం చేయూతనిస్తుంది. కొత్తగా ఏర్పడే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి అత్యవసరాలైన రాజ్‌భవన్, హైకోర్టు, సెక్రటేరియట్, శాసనసభ, మండలి ఇతరత్రా భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందిస్తుంది. కొత్త రాజధాని నిర్మాణం కోసం అవసరమయితే అటవీ భూములపై ఉన్న ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం సడలిస్తుంది.

**ఉన్నత విద్య:-** కొత్తగా ఏర్పడే రెండు రాష్ట్రాల్లో ఉత్తమ ప్రమాణాలుకల ఉన్నత విద్యకు సంబంధించి ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో ఇతరత్రా అన్ని సంస్థలలో నియామకపు తేదీకి ముందు ఉన్నట్లుగానే తరువాత కూడా పదేళ్లపాటూ విద్యార్థులందరికీ అవే అవకాశాలు అలాగే కొనసాగుతాయి.

**బొగ్గు :-** సింగరేణి కాలరీస్ కంపెనీలోని మొత్తం ఈక్విటీలో 51 శాతం తెలంగాణకు 49 శాతం కేంద్రప్రభుత్వానికి చెందుతుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న బొగ్గు లింకేజీలు ఎటువంటి మార్పులేకుండా అలాగే కొనసాగుతాయి. కొత్త లింకేజీలు మాత్రం కేంద్రం అనుసరించే కొత్త బొగ్గు పంపిణీ విధానాలకనుగుణంగా ఉంటాయి. బొగ్గు బ్లాకులకు కేటాయించిన కర్మాగారాలకు వాటి ఉత్పత్తి శక్తిమేర బొగ్గు సరఫరా కొనసాగుతుంది.

**చమురు, సహజ వాయువు :-** కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీచేసే విధివిధానాల కనుగుణంగా సహజవాయువు కేటాయింపులు కొనసాగుతాయి. చమురు, సహజవాయువు ఉత్పత్తికి సంబంధించి చెల్లించే రాయల్టీల ఉత్పత్తి ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికే చెందుతాయి.

**విద్యుచ్ఛక్తి :-** విద్యుదుత్పాదన కర్మాగారాలు ఉన్న రాష్ట్రాలను కనుగుణంగా ఎపిజెన్‌కో కూడా విడిపోతుంది. ఇప్పుడు పనిచేస్తున్న ప్రాజెక్టులకు లేదా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లకు సంబంధించి డిస్కంల విషయంలో అమల్లో ఉన్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కొనసాగుతాయి. ఆర్నెల్లలోగా రెండు రాష్ట్రాల్లో రెగ్యులేటరీ కమీషన్లు ఏర్పాటయ్యేవరకు ఇప్పుడున్న ఎపి విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ అలాగే పనిచేస్తుంది.

రెండు రాష్ట్రాల్లో విడివిడిగా ఎస్ ఎల్ డిసిలు ఏర్పాటయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రాష్ట్ర లోడెడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్.ఎల్.డి.సి.) కొనసాగుతుంది. అప్పటివరకు ఇది బెంగుళూరులోని దక్షిణాది ఆర్ ఎల్.డి.సి. పర్యవేక్షణలో పనిచేస్తుంది. రెండు రాష్ట్రాల్లో సరిహద్దుల మీదుగా వెళ్ళే 132 కెవి లేదా అంతకంటే ఎక్కువ హైఓల్టేజి విద్యుత్ సరఫరా లైన్లు అంతర్ రాష్ట్ర (ఐ.ఎన్.టి.ఎన్) లైన్లగా పరిగణింపబడతాయి. ఏ రాష్ట్ర భూభాగంలోకి వచ్చే లైన్లు ఆ రాష్ట్రానికే చెందుతాయి. వాటి నిర్వహణ కూడా ఆయా రాష్ట్రాలదే.

గత ఐదేళ్ళలో విద్యుత్ వినిమయం ఆధారంగా ఆ నిష్పత్తిలో విద్యుదాత్పాదన కేంద్రాల నుండి విద్యుత్ కేటాయించబడుతుంది. వచ్చే పదేళ్ళకాలంలో రెండు రాష్ట్రాల్లో విద్యుత్ కొరత ఎదుర్కొంటున్న రాష్ట్రానికి అదనపు విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన తిరస్కరణ హక్కుంటుంది. ఇప్పుడు ఎపి సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కింద ఉన్న అనంతపూర్, కర్నూలు జిల్లాలు ఇకమీదట ఎపిసౌత్ పవర్ డిస్ట్రిబ్యూటర్ కంపెనీ లిమిటెడ్ కిందికి వస్తాయి.

**విద్య :-** కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12వ, 13వ ప్రణాళికా కాలాల్లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఒక ఐఐటి, ఒక ఎన్ఐటి, ఒక ఐఐఎం, ఒక ఐఐఎస్ఇఆర్, ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఒక పెట్రోలియం విశ్వవిద్యాలయం, ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఒక ఐఐఐటిని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో ఎఐఐఎంఎస్ స్థాయిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, బోధనా సంస్థను కేంద్రం ఏర్పాటు చేయాలి. రెండు రాష్ట్రాల్లో గిరిజన విశ్వవిద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయాలి. తెలంగాణాలో ఉద్యానవన విశ్వవిద్యాలయాన్ని కేంద్రం ఏర్పాటు చేయాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విపత్తుల నిర్వహణా సంస్థను కేంద్రం ఏర్పాటు చేయాలి.

**మౌలికసదుపాయాలు :-** కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మేజర్ పోర్ట్‌ను దుగ్గిరాజపట్నంలో కేంద్రం అభివృద్ధి చేయాలి. దీని మొదటిదశ 2018లోగా పూర్తి చేయాలి. సమగ్ర ఉక్కు కర్మాగారాలను ఖమ్మం, కడప జిల్లాల్లో ఏర్పాటు చేసే అంశాన్ని ఐఓసిగానీ, హెచ్‌పిసిఎల్‌గానీ అర్నెల్లలోగా పరిశీలించాలి. నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి.

ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేసే అవకాశాలను కేంద్రం జూన్ 2 నుండి అర్నెలలోలగా పరిశీలించాలి. నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి. తెలంగాణా రాష్ట్రంలో 4 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని కేంద్రప్రభుత్వం నెలకొల్పాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వేజోన్ ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం జూన్ 2 నుండి అర్నెల్లలోగా పరిశీలించాలి. నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి. తెలంగాణా రాష్ట్రంలో 4 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం నెలకొల్పాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వేజోన్ ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం జూన్ 2 నుండి అర్నెల్లలోగా పరిశీలించాలి. నిర్ణయం త్వరగా తీసుకోవాలి. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల్లో కొత్త రోడ్లను అభివృద్ధి పరిచేందుకు ఎన్.హెచ్.ఎ.ఐ. తగిన చర్యలు తీసుకోవాలి. తెలంగాణాలో రైల్వే కోచ్ కర్మాగారం ఏర్పాటుపై, కొత్త రైలు మార్గాల అభివృద్ధిపై అవకాశాలను రైల్వే శాఖ జూన్ 2 నుండి 6 నెలలలోగా పరిశీలించాలి. నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం నుండి హైదరాబాద్‌కు ఇతర తెలంగాణా నగరాలకు రోడ్డు, రైలు మార్గాల అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో, విజయవాడ - గుంటూరు - తెనాలిలో మెట్రోరైలు అభివృద్ధికిగల అవకాశాలను కేంద్రం జూన్ 2 నుండి ఏడాదిలోగా పరిశీలించాలి. నిర్ణయం త్వరగా తీసుకోవాలి.

**జి.ఓ.ఎ.పి.**

# మండల పరిషత్ - సామాజికాభివృద్ధి

**పరిచయం :**

**సమాజం వివిధ వర్గాలుగా ఉంది. దీనిలో వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు, వివిధ వృత్తులపై ఆధారపడినవారు ఉన్నారు. వీరిలో షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు మరియు వెనుకబడిన తరగతులవారు ఉన్నారు. వీరంత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుతనానికి గురౌతున్నారు. వీరి జీవన ప్రమాణాలు మెరుగు పరచడం కోసం, వారు చేసే పనులలో నైపుణ్యం పెంచడం కోసం, అభివృద్ధి పథకాలను వినియోగించుకుంటూ స్వావలంబన సాధించుటలో మండల పరిషత్ పాత్ర ఎంతైనా ఉంది.**

మండల పరిషత్ తన పరిధిలోని పై వర్గాల ప్రజలు అభివృద్ధి సాధించడంలో తమకు కేటాయించిన వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయిాల కల్పన, ఉపాధి కల్పన మొదలైన కార్యక్రమాలను చేపట్టవలసి ఉంది. తద్వారా సమాజంలోని సాంఘీక అసమానతలను తొలగించడానికి, బలహీన వర్గాలకి, షెడ్యూలు తెగలకు, షెడ్యూలు కులాలకు మరియు మహిళలకు రాజకీయ అధికారాలు కల్పించడం ద్వారా సామాజిక న్యాయం కల్పించవచ్చు.

మండల పరిషత్ సెక్టార్లోని 13 రంగాలలో వ్యవసాయనికి సంబంధించిన మూడు అంశాలను చర్చించాము. మిగిలిన 10 రంగాలలో ఉన్న సమస్యలు వాటి పరిష్కారాలు వాటికి సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ రకాల పథకాలు వాటి అమలు తీరు గురించి ఈరోజు చర్చిద్దాం.

**ప్రధానాంశాలు :**

- సామాజిక న్యాయం - అభివృద్ధి
- మానవ వనరుల అభివృద్ధి
- మౌలిక సదుపాయాలు
- ఉపాధి కల్పన - స్వయం ఉపాధి, వేతన ఉపాధి

## సెషన్ ప్లాన్

- అంశం : మండల పరిషత్ - సామాజికాభివృద్ధి
- వ్యవధి : 300 నిమిషములు
- సెషన్ గమ్యం : వివిధ సామాజిక సమస్యలను సరిష్కరించడంలో - సంక్షేమ పథకాలను వినియోగించుటలో మండల పరిషత్ పాత్రను గుర్తింపచేయుట.
- లక్ష్యం : > సామాజిక అభివృద్ధి ఆవశ్యకతను గుర్తించడం.
  > సామాజిక సమస్యల పరిష్కారానికి అమలవుతున్న వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించడం.
  > మానవ వనరుల అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయల కల్పన గురించి చర్చించడం.
  > శిక్షణ పొందిన అనుభవంతో తన పాత్రలో వచ్చిన మార్పులపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకోగలగటం.

**ఇ. శిక్షణ అంశాలు - పద్ధతులు:**

| నెం. | శిక్షణ అంశము | వ్యవధి | ఉపకరణాలు | పద్ధతి |
|---|---|---|---|---|
| 1. | ముందు రోజు కార్యక్రమాల సమీక్ష | 10 ని॥ | - | చర్చ |
| 2. | ప్రణాళికలు అంచనాలు | 15 ని॥ | - | బొమ్మకు ముక్కు |
| 3. | సామాజిక చిత్ర పటం అంటే? ఎలా వేయాలి? | 15 ని॥ | సినిమా | సినిమా ఆధారంగాచర్చ |
| 4. | సామాజిక చిత్ర పటం వేయించుట | 40 ని॥ | ముగ్గు,రాళ్ళు, పుల్లలు | గ్రూపుకృత్యం |
| 5. | సామాజిక సమస్యల గుర్తింపు • సామాజిక న్యాయం గుర్తింపు • మానవ వనరుల అభివృద్ధి • మౌలిక సదుపాయలు • ఉపాధి కల్పన- స్వయం ఉపాధి, వేతన ఉపాధి | 40 ని॥ | సామాజిక | చర్చ |
| 6. | గుర్తించిన సామాజిక సమస్యలను మండల పరిషత్ ద్వారా పరిష్కరించడానికి ఉన్న పథకాలు | 60 ని॥ | చార్టులు | గ్రూప్ చర్చ |
| 7. | మూడు రోజుల శిక్షణంశాలపై పునశ్చరణ | 45 ని॥ | చార్టులు | చర్చ |
| 8. | శిక్షణ పొందిన అనుభవంతో తన పాత్రలో వచ్చిన మార్పులపై కార్యచరణ ప్రణాళిక తయారుచేయడం. | 45 ని॥ | చార్టులు | గ్రూప్ ప్రెసెంటేషన్ |
| 9. | ముగింపు | 30 ని॥ | - | - |

## సెషన్ నిర్వహణ విధానం

**1. ముందు రోజు కార్యక్రమాలపై సమీక్ష:**

ముందు రోజు ఏం జరిగిందనేది ప్రశ్నలు వేసి జవాబు రాబట్టుట

ద్వారా నిన్న జరిగిన అంశాలు ఈ రోజు నేర్చుకును అంశాలు అనుసంధానంగా విషయం స్పష్టం చేయాలి

**2. ప్రణాళికలు:**

అభివృద్ధి, ప్రణాళికల గురించి తెలుసుకున్నాం. ప్రణాళికలకు అంచనాకు ఉన్న సంబంధాన్ని ఒక చిన్న పని ద్వారా తెలుసుకుందాం.

- బోర్డుపై ముక్కులేని తల బొమ్మ గీస్తాం.
- శిక్షకులలో ఒక్కొక్కరిని పిలవాలి. కళ్ళకు గంతలు కట్టి బొమ్మకు ముక్కు పెట్టమనాలి.
- ఎవరైతే సరిగా అంచనా వేయగలుగుతారో వారు సరైన స్థానంలో ముక్కు పెడతారు.
- అంచనా సరిగా లేకపోతే సరి అయిన స్థానంలో ముక్కు పెట్టలేరు.

ఈ అంశాన్ని సరైన అంచనా, పరిసరాలను వాస్తవ పరిస్థితులను అర్థం చేసేకోగలిగినప్పుడు మాత్రమే సరైన ప్రణాళిక వేయడం వీలౌతుందని, దానికి సామాజిక పటం అవసరం అనే విషయంతో అన్వయించాలి.

**3. సామాజిక చిత్రపటం పరిచయం :**

క్రితం రోజు చూసిన ''మన ఊరు'' చిత్రం ద్వారా సామాజిక చిత్రపటం అనగానేమి? దాని అవసరం, ప్రయోజనీల గురించి వివరించాలి.

**4. సామాజిక చిత్రపటం వేయించుట:**

- ఖాళీ ప్రదేశంలో సామాజిక చిత్ర పటాన్ని ముగ్గు, రంగు పౌడరు. విత్తనాలు, రాళ్ళు, పుల్లలను ఉపయోగించి వేయించాలి.
- చిత్రపటం వేయునపుడు గ్రామంలోని మొత్తం సమాచారం పటం నందు ప్రతిబింబించేలా చేయాలి.
- ఇచ్చిన హ్యాండ్ అవుట్ ఆధారంగా యం.పి.టి.సి. లందరు పాల్గొని చిత్రపటాన్ని గీసేలా చూడాలి.



**5. సామాజిక చిత్ర పటం ద్వారా సమస్యలను గుర్తింపచేయుట**

**సామాజిక చిత్రపటం ద్వారా ఈ క్రింది వేయబడిన తరహా ప్రశ్నల ద్వారా సమాచారాన్ని రాబట్టి విషయాలను చర్చించాలి :**

- ఈ పటములో ఉన్నటువంటి ఇండ్లలో ఏఏ సామాజిక తరగతుల ఇండ్లు ఎక్కెడెక్కడ ఉన్నాయి?
- మన గ్రామంలో ఏఏ సౌకర్యాలు ఉన్నాయి? ఏఏ సౌకర్యాలు ఏఏ తరగతులకు అందుబాటులో ఉన్నాయి?
- మన గ్రామంలోని నీటి వనరులు ఏమిటి? గ్రామంలో ఉన్న పారిశుద్ధ పరిస్థితులు ఎలా ఉన్నాయి?ఇవి వారి ఆరోగ్యంపై ఎలాంటి పాత్ర చూపుతున్నాయి?
- మన గ్రామంలలో ఉన్న వృత్తా దారుల పరిస్థితి ఏమిటి? వారి జీవన విధానములో మార్పు తేవడంలో మన పాత్ర ఏమిటి?
- మనకున్న విద్యా సౌకర్యాలు ఏమిటి? వీటిని అందరికి అందుబాటులో తేవడానికి మనం ఏమి చేయవచ్చు?
- మన గ్రామములో అందరికి పని దొరుకుతుందా? దొరొకితే ఎన్ని రోజులు? వలసలు ఎవరైనా వెళ్ళుచున్నారా?

ఇలా చర్చించిన విషయాలను మండల పరిషత్ సెక్టారులలోని రంగాలకు అన్వయించి పరిష్కారానికి గల పథకాల అమలుకు మండల పరిషత్ పాత్ర వైపు చర్చను సాగించాలి.

ఆ మండలంలోని ఒక పంచాయతీకి వెలుగు వారు PIP లో చేసిన ఒక సామాజిక చిత్ర పటాన్ని తీసుకొని ఉదాహరణగా చెప్పవచ్చు.

**6. సామాజిక సమస్యల పరిష్కారానికై అమలులో ఉన్న పథకాలు వాటి అమలు తీరుపై సమీక్ష**

సామాజిక చిత్ర పటం దగ్గర సమస్యలు గుర్తించి, చర్చించిన పిదప గదిలోనికి తీసుకొని వచ్చి, వారిని 1, 2, 3, 4 అని చెప్పించుట ద్వారా గ్రూపులుగా చేస్తాం. వారికి చార్టులు యిచ్చి ఒక గ్రూప్‌కు సామాజిక న్యాయం - అభివృద్ధి, రెండవ గ్రూప్‌కు మానవ వనరుల అభివృద్ధి, మూడవ గ్రూప్‌కు మౌలిక సదుపాయాలు, నాల్గవ గ్రూప్‌కు ఉపాధి కల్పన అనే విషయాలను ఇచ్చి అయా అంశాలలో గుర్తించిన సమస్యలకు పరిష్కారాలు ఏమున్నాయి? ఏ సమస్యకు ఏ పథకం ఉంది? ఏ పథకం అమలులో మండల పరిషత్ ఏమైనా చేయగలదా? అని వ్రాయమనడం జరుగుతుంది. తిరిగి చదివించేటప్పుడు ఈ సమస్య పరిష్కారానికి ఉన్న పథకాలకు సంబంధించి వాటి సక్రమ అమలుకు ఏం చేయగలం? అనే విషయాలను ఈ క్రింద ఇవ్వబడిన టేబుల్ లోని అంశాల ఆధారంగా చర్చను జరుపమనాలి.

| సమస్య | అమలులో ఉన్న పథకం | అమలు చేసే శాఖ | అమలు జరుగుచున్న తీరు | సక్రమ అమలుకు మన పాత్ర |
|---|---|---|---|---|
| | | | | |

దీనికి సంబంధించిన చార్టులను చూపిస్తూ వివరించాలి

**చార్టు నెం. 31: గ్రామీణ ఆరోగ్య రక్షణ బొమ్మల చార్టు.**

**చార్టు నెం. 32: ఆరోగ్య సేవలు - మండల పరిషత్ పాత్ర**

- అక్షరాస్యత, ఆరోగ్య సదుపాయాలు మెరుగుపరుచుకోవాలి.
- ముఖ్యంగా స్త్రీల, పిల్లల ఆరోగ్య రక్షణపై అవగాహన పెంచాలి.
- గ్రామాల్లో మరుగుదొడ్ల సదుపాయలు, నీటి వసతి,పారిశుద్ధ్యం, సదుపాయాలు కల్పించాలి.
- ఆరోగ్య, ఆహార పథకాలలో ముఖ్యంగా స్త్రీలకై నిర్దేశించబడిన సంక్షేమ పథకాలను వినియోగించుకొనుటట్లు అవగాహన పెంచాలి.
- ఆరోగ్య సదస్సును స్త్రీలకు అనుకూలమైన సమయాల్లోనే నిర్వహించాలి.
- ఆరోగ్య కార్యకర్తల పనులను సక్రమంగా నిర్వహించేందుకు పర్యవేక్షణ అవసరం.
- ఆరోగ్య కమిటీ ఏర్పడి ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఆసక్తితో పనిచేయాలి.
- పాఠశాలలకు వైద్య బృందాలను రప్పించి బడి పిల్లలకు ఆరోగ్య రక్షణ కల్పించాలి.
- అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను తప్పనిసరిగా అందరూ వినియోగించుకోవాలి.

**చార్టు నెం. 33: పేదరిక నిర్మూలనా కార్యక్రమాల అమలు తీరు - కార్టూన్**

**చార్టు నెం. 34 : స్వయం ఉపాధి పథకాలు**

- స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన
- ప్రధాన మంత్రి రోజ్ గార్ యోజన
- ముఖ్యమంత్రి యువశక్తి పథకము
- షెడ్యూల్ కులాల సంక్షేమం - ముందడుగు, మలుపు
- వెనుకబడిన తరగతుల సంక్షేమం - ఆదరణ
- గిరిజనాభివృద్ధి సంక్షేమం - చైతన్య
- అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
- వికలాంగుల సంక్షేమం - చేయూత
- మహిళా సంక్షేమం

**చార్టు 35: ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం**

- కరువు ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (డి.పి.ఎ.పి.)
- ఎడారి అభివృద్ధి కార్యక్రమం (డి.డి.పి.)
- సమగ్ర బంజరు భూముల అభివృద్ధి కార్యక్రమం (ఐ.డబ్ల్యూ.డి.పి.)
- ఆయకట్టు ప్రాంత అభివృద్ధి కార్యక్రమం (సి.ఎ.డి.పి.)

**చార్టు 36: వేతన ఉపాధి పథకాలు**

- సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన
- పనికి ఆహార పథకం

**చార్టు 37: సాంఘీక భద్రతా కార్యక్రమాలు**

- జాతీయ వృద్ధాప్య ఫించను పథకము (ఎన్.ఓ.ఎ.పి.)
- జాతీయ ప్రసూతి ప్రయోజన పథకము (ఎన్. ఎం. బి. ఎస్)
- జాతీయ కుటుంబ ప్రయోజన పథకము (ఎన్.ఎన్.బి.ఎస్)
- అన్న పూర్ణ
- బాలిక శిశు సంరక్షణ పథకము
- ఆపద్బంధు
- రాజ రాజేశ్వరి మహిళా కళ్యాణ యోజన
- భాగ్యశ్రీ బాలిక సంక్షేమ భీమా పథకము

**చార్టు 38: మండల పరిషత్ ఇతర శాఖలతో సమన్వయం - కార్టూన్**

**7. మూడు రోజుల శిక్షణాంశాలపై పునశ్చరణ:**

ఈ మూడు రోజులు శిక్షణా కార్యక్రమాల్లో అనేక చర్చలు జరిగి ఉంటాయి. మూడు రోజుల శిక్షణాంశాల మీద పూర్తి అవగాహన వచ్చే విధంగా శిక్షణార్థులను ప్రశ్నలు అడుగుతూ చర్చ ద్వారా పునశ్చరణ చేయాలి. ఒక శిక్షణాంశానికి వేరొక శిక్షణాంశానికి ఉన్న సంబంధ బాంధవ్యాలను వివిసూకత వాటి యొక్క ఉద్ధేశ్యాన్ని మకొకపారి వివరించాలి. ఈ పునశ్చరణతో శిక్షణాంశాల మీద పూర్తి అవగాహన వచ్చుటట్లు చేయాలి.

**8. శిక్షణ పొందిన అనుభవంతో తన పాత్రలో వచ్చిన మార్పులపై కార్యచరణ ప్రణాళిక తయారుచేయడం.**

శిక్షణలో పాల్గొన్న సభ్యులు ఫెసిలిటేటర్‌తో, సహచరులతో చర్చలో అనేక విషయాలు అవగాహన చేసుకోవడానికి వీలు కలుగుతుంది. కొత్తగా తను నేర్చుకున్న విషయాలను బట్టి తనలో వచ్చిన మార్పు, తన విధి నిర్వహణలో వచ్చే మార్పు, తన సంస్థలో ఆశిస్తున్న మార్పుల మీద చర్చించుటవల్ల శిక్షణ ఏవిధంగా ఉపయోగించుకోవచ్చునో అవగాహన కలుగుతుంది. కాబట్టి ఫెసిలిటేటర్లు శిక్షణార్థులతో భవిష్యత్ ప్రణాళికను తయారుచేయాలి.

**పద్ధతి:** శిక్షణార్థులను నాలుగు గ్రూపులుగా చేసి ఈ శిక్షణలో నేర్చుకునే విషయాల వల్ల భవిష్యత్తులో వారు ఏమి చేయదలుచుకున్నారో గ్రూపులో చర్చించి చార్టుల మీద వ్రాయించాలి. వాటిని గ్రూపు వారీగా ప్లీనరీలో ప్రెజెంటేషన్ చేయించాలి.

**సి.డి.పి.ఎ. - అపార్డు**

# ప్రధానమంత్రి నరేంద్రమోడి



**స్వాతంత్ర్యానంతరం భారతదేశ 2014 లో రాజకీయాలు ఒక సరికొత్త మలుపు తిరిగాయి.**

**గాంధీ, నెహ్రూ కుటుంబానికి చెందని ఒక రాజకీయ నాయకుడు, దేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత జన్మించిన వ్యక్తి మొదటిసారి ప్రధాని పదవిని చేపట్టాడు.**

**అంతేకాదు భారతదేశం వంటి ఓ శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశానికి బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి అధికార పగ్గాలను అందుకున్నాడు. రాజకీయాలను ఓ పక్కనబెట్టి చూస్తే నిజంగా ఇది ఒక శుభ పరిణామం అనే చెప్పాలి.**

దేశ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ యెంత ప్రభావశీలి అయినా కొందరి దృష్టిలో అది ఇప్పటికీ, ఎప్పటికీ మతోన్మాద పార్టీ, పార్టీ ఒక్కటే కాదు దానికి నాయకత్వం వహిస్తున్న నరేంద్రమోడి సంగతి చెప్పనక్కరలేదు. ఆయన పేరు వింటేనే కొందరికి కంపరం. మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తేనే సహించలేక కొందరు నాయకులు ఎన్డీయే కూటమి నుంచే తప్పుకున్న సందర్భాలు ఉన్నాయి.

కర్నాటకకు చెందిన ఓ ప్రసిద్ధ రచయిత మోడి ప్రధానమంత్రి అయితే తాను భారతదేశం విడిచి పెట్టి వెళ్ళిపోతానని శపథం పూనాడంటే ఆయనంటే కొన్ని వర్గాలలో వైమనస్యం ఏ స్థాయిలో ఉన్నదీ అర్థం చేసుకోవచ్చు.

పదేళ్ళ పాలన తరువాత ప్రభుత్వ వ్యతిరేకత ప్రజల్లో పెద్ద తాటి ప్రమాణంలో ఉందని తెలిసిన తరువాత కూడా ఎన్నికల అనంతరం ఏర్పడే ప్రభుత్వానికి తామే నాయకత్వం వహిస్తామని కాంగ్రెస్ అధిష్టానానికి చెందిన కొందరు నాయకులు ధీమాతో కూడిన ప్రకటనలు చేశారు. కారణం కొన్ని రాజకీయ పార్టీలు బిజెపిని ఒక అంటరాని పార్టీగా పరిగణించే తత్వానికి అలవాటు పడి ఉండడమే.

బి.జె.పి ని ఒక బూచిగా చూపించి తమ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పెంచుకున్న ఆశలపై ప్రజలు నీళ్ళు చల్లారు. అది కూడా ఏదో మాములుగా కాదు, చీత్కరించినట్టు పెద్దపెట్టున తిరస్కరించారు. నూటపాతికేళ్ల చరిత్ర కలిగిన, దేశాన్ని ఎక్కువ సంవత్సరాలు పాలించిన రికార్డు ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ పార్టీని అతి తక్కువ స్థానాలకు పరిమితం చేసి 'మా దృష్టిలో ఇదీ మీ స్థానం' అని తేటతెల్లం చేశారు.

ఇంతటి ఘన విజయాన్ని మూటగట్టుకోగలిగిన స్థోమత వస్తుత: మోడీకి ఉన్నప్పటికీ, నిజం చెప్పాలంటే ఇందులో కాంగ్రెస్ నిర్వాకం కూడా చాలా ఉంది. స్వయంకృతాపరాధాలకు ఆ పార్టీ చెల్లించిన మూల్యంగా చెప్పుకోవచ్చు. పెద్ద బాధ్యత భుజానికి ఎత్తుకుని మోడీ ఇంత పెద్ద పదవిని స్వీకరించారు. ఆయన తమ బతుకుల్ని మారుస్తాడనే ఆశతో జనం ఆయనకు ఈ పగ్గాలు అప్పగించారు.

ఎవరిమీదా ఆధారపడకుండా, నిష్క్రియాపరత్వానికి ఇతరుల పై నిందమోపి తప్పుకునే వీలులేకుండా తిరుగులేని సంఖ్యాబలంతో అధికారాన్ని కైవసం చేసుకున్నారు.

ఇక బంతి మోడీ కోర్టులో ఉంది. ఇన్నాళ్ళు చెబుతూ వచ్చిన మాటలు నీటి మీది రాతలు కావు, రాతి మీది గీతల్లా చెక్కుచెదరవని నిరూపించుకోవాల్సిన నైతిక బాధ్యత ఆయన భుజస్కందాలపైనే ఉంది. దేశాన్ని ఒక కొత్త మలుపు తిప్పుతారో, తనే ఓ మలుపు తిరిగి తానులో ముక్కనని నిరూపించుకుంటారో కాలమే తెలుస్తుంది.



# కేంద్ర కేబినెట్ మంత్రివర్గం

## కేబినెట్ మంత్రులు

| | |
|---|---|
| నరేంద్ర మోడి | ప్రధానమంత్రి<br>*(పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్సులు, పింఛన్లు, అంతరిక్షం, అణుశక్తి మరియు ఎవరికీ కేటాయించని శాఖలు)* |
| రాజ్‌నాథ్ సింగ్ | హోం శాఖ |
| అరుణ్ జెట్లీ | ఆర్థికశాఖ, రక్షణ శాఖలు |
| సుష్మా స్వరాజ్ | విదేశాంగ శాఖ |
| నితిన్ గడ్కరి | షిప్పింగ్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ |
| వెంకయ్యనాయుడు | పట్టణాభివృద్ధి శాఖ |
| డి.వి. సదానంద గౌడ | రైల్వే శాఖ |
| రాంవిలాస్ పాశ్వాన్ | ఆహారం, ప్రజాపంపిణీ, కన్స్యూమర్ అఫైర్లు |
| గోపీనాథ్ ముండే | గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, త్రాగునీరు, పారిశుద్ధ్యం శాఖ |
| కల్‌రాజ్ మిశ్రా | మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ |
| మేనకాగాంధీ | మహిళా శిశుసంక్షేమ శాఖ |
| అనంతకుమార్ | రసాయనాలు, ఎరువుల శాఖ |
| రవిశంకర్ ప్రసాద్ | సమాచార, ప్రసార శాఖ, న్యాయ శాఖ |
| అశోక్ గజపతిరాజు | పౌర విమానయానం శాఖ |
| అనంత్ గీతే | భారీ పరిశ్రమలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ |
| హర్‌సిమ్రత్ కౌర్‌బాదల్ | ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ శాఖ |
| నరేంద్ర సింగ్‌తోమర్ | గనులు, ఉక్కు, కార్మిక, ఉపాధి శాఖలు |
| జ్యుయల్ ఓరమ్ | గిరిజన వ్యవహారాల శాఖ |
| తవర్‌చంద్ గెహ్లాట్ | సామాజిక న్యాయం, సాధికారత శాఖలు |
| స్మృతి ఇరానీ | మానవ వనరుల శాఖ |
| ఉమాభారతి | జలవనరులు, నదుల అభివృద్ధి, గంగాప్రక్షాళన |
| నజ్మా ప్రఫుల్లా | మైనారిటీ వ్యవహారాల శాఖ |
| రాధా మోహన్ | వ్యవసాయ శాఖ |
| హర్షవర్ధన్ | ఆరోగ్య శాఖ |

## సహాయ మంత్రులు (స్వతంత్ర ప్రతిపత్తి)

| | |
|---|---|
| వి.కె. సింగ్ | ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, అదనంగా విదేశాంగ శాఖలు |
| సంతోష్ గంగ్వార్ | జౌళి, అదనంగా పార్లమెంటరీ వ్యవహారాలు, జల వనరులు, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళన సహాయం శాఖలు |
| శ్రీపాద నాయక్ | పర్యాటకం, సంస్కృతి శాఖ |
| ధర్మేంద్ర ప్రధాన్ | పెట్రోలియం, సహజవాయువుల శాఖ |
| శర్వానంద్ సోనోవాల్ | స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్ ప్రెన్యూరీషిప్, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖలు |
| ప్రకాశ్ జవ్‌దేకర్ | సమాచార, ప్రసార శాఖ, పర్యావరణం, అడవులు, భూతాపంతో పాటు పార్లమెంటరీ సహాయ మంత్రి |
| పియూష్ గోయల్ | విద్యుత్తు, బొగ్గు, కొత్త సంప్రదాయేతర ఇంధన వనరులు శాఖలు |
| జితేంద్ర సింగ్ | పిఎంవో, సిబ్బంది శిక్షణ వ్యవహారాలు, శాస్త్ర సాంకేతికత, ఎర్త్ సైన్స్, అంతరిక్ష అణుశక్తి శాఖల సహాయ మంత్రి |
| నిర్మలా సీతారామన్ | వాణిజ్యం, పరిశ్రమలు, అదనంగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి |
| ధాన్ ఇందర్‌జిత్ సింగ్ | ప్రణాళిక, గణాంకాలు, పథకాల అమలు అదనంగా రక్షణ శాఖలు |

## సహాయ మంత్రులు

| | |
|---|---|
| జి.ఎం. సిద్ధేశ్వర | పౌర విమానయానం శాఖ |
| మనోజ్ సిన్హా | రైల్వే శాఖ |
| ఉపేంద్ర కుష్వాహా | గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు తాగునీరు, పారిశుద్ధ్యం శాఖలు |
| పొన్ రాధాకృష్ణన్ | భారీ పరిశ్రమలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలు |
| కిరన్ రిజుజు | హోం శాఖ |
| క్రిషన్ పాల్ గుజార్ | రోడ్డు రవాణా, హైవేలు, షిప్పింగ్ శాఖలు |
| సంజీవ్ బల్యాన్ | వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలు |
| సున్‌సుఖ్‌భాయ్ వసావా | గిరిజన వ్యవహారాల శాఖ |
| రావ్‌సాహెబ్ దాదారావు ధాన్వే | ఆహారం, ప్రజాపంపిణీ, కన్స్యూమర్ అఫైర్లు శాఖ |
| విష్ణుదేవ్ సాయి | గనులు, ఉక్కు, కార్మిక, ఉపాధి శాఖలు |
| సుదర్శన్ భగత్ | సామాజిక న్యాయం, సాధికారత శాఖ |
| నిహాల్ చంద్ | రసాయనాలు, ఎరువుల శాఖ |

# కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ గోపినాథ్ ముండే కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, త్రాగునీరు మరియు పారిశుద్ధ్య శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

ఆయన డిసెంబర్ 12, 1949లో జన్మించారు. మొదటి నుండి ఎబివిపి కార్యకర్తగా రాజకీయాల్లోకి ప్రవేశించారు.

1995 నుండి ఎం.ఎల్‌ఏగా ఐదు సార్లు గెలిచారు. 1995 నుండి 1999 వరకు బిజెపి-శివసేన పార్టీ తరపున మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర హోంశాఖా మంత్రిగా పనిచేశారు. పరిపాలన, రాజకీయ ఏకీకరణంలో మంచి అనుభవం ఉన్నవారు.







భారత నిర్మాణ వాలంటీర్లకు మరియు గ్రామస్థాయి అధికారులకు 'ప్రయోగశాల నుండి క్షేత్రస్థాయి ప్రస్థానము' పై శిక్షణా కార్యక్రమమును రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల పరిషత్ కార్యాలయం నందు మే 21.5.2014 నుండి మే 27.5.2014 వరకు నిర్వహించారు.

ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా శిక్షణా మేనేజరు శ్రీరాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

# సార్వత్రిక ఎన్నికలు -2014 ఫలితాలు

### ఎన్‌డిఎ

| | |
|---|---|
| బిజెపి | 283 |
| టిడిపి | 16 |
| శివసేన | 19 |
| అకాలీదళ్ | 4 |
| యల్‌జెపి | 6 |
| ఇతరులు | 9 |
| **మొత్తం** | **337** |

### మూడో ఇతర గ్రూపులు

| | |
|---|---|
| ఆమ్ ఆద్మీ | 4 |
| టిఎంసి | 34 |
| ఎఐఎడిఎంకె | 36 |
| బిఎస్‌పి | 0 |
| ఎస్‌పి | 5 |
| డిఎంకె | 0 |
| బిజెడి | 19 |
| ఐఎన్‌ఎల్డీ | 2 |
| జెడి (ఎస్) | 2 |
| జెడి (యు) | 2 |
| వైకాపా | 9 |
| టిఆర్ఎస్ | 11 |
| సిపిఐ | 1 |
| ఇతరులు | 16 |
| **మొత్తం** | **148** |

### యుపిఎ

| | |
|---|---|
| కాంగ్రెస్ | 43 |
| ఎన్‌సిపి | 5 |
| ఆర్‌జెడి | 4 |
| యంయుఐఎల్ | 2 |
| జెఎంఎం | 2 |
| ఇతరులు | 2 |
| **మొత్తం** | **58** |

**మొత్తం పార్టీలు 1,650**

**ఎన్నికల వ్యయం రూ. 1,440 కోట్లు**

## తెలంగాణా రాష్ట్ర ఎన్నికల ఫలితాలు

| | అసెంబ్లీ | లోక్‌సభ |
|---|---|---|
| టిఆర్ఎస్ | 63 | 11 |
| కాంగ్రెస్ | 20 | 2 |
| టిడిపి | 15 | 1 |
| బిజెపి | 5 | 1 |
| ఎంఐఎం | 7 | 1 |
| వామపక్షాలు | 2 | 0 |
| ఇతరులు | 6 | 1 |
| **మొత్తం** | **119** | **17** |

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలు

| | అసెంబ్లీ | లోక్‌సభ |
|---|---|---|
| టిడిపి | 102 | 11 |
| బిజెపి | 4 | 2 |
| వైకాపా | 67 | 8 |
| కాంగ్రెస్ | 0 | 0 |
| వామపక్షాలు | 0 | 0 |
| ఇతరులు | 2 | 0 |
| **మొత్తం** | **175** | **21** |



# అభివృద్ధి పథకాలలో సామాజిక తనిఖీ

**నీటిలోని చేప నీరు త్రాగదని ఎలా భ్రమ పడతాయో ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకోడు అనేది కూడా అంతే భ్రమగా కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో క్రీపూ. మూడవ శతాబ్దంలోనే వక్కాణించాడు. అంటే దీనర్థం ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులందరూ వారు నిర్వహించే ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లాభార్జనకు ప్రాధాన్యత ఇవ్వటం అతి సాధారణం.**

**విలువలకు పట్టం కడుతూ ఆదర్శాలకు, నీతి నియమాలకు నిలువెత్తు నిదర్శనంలా ప్రశంసించే ఆ రోజుల్లోనే యంత్రాంగం ఇలా ఉంటుందని విశ్లేషించిన విష్ణుగోవుడి అభిప్రాయాలు నేడు వ్రేళ్ళూని ఊడలు దిగాయనటంలో సందేహం అవసరం లేదు.**

వాస్తవంగా మనిషి 'స్వార్థజీవి' అని మానసిక విశ్లేషకులు ఏనాడో నిర్ణయించారు. నాది, మాది, నేను అనే భావన చిన్న వయస్సులోనే మనిషి మెదడులోనికి చొప్పించబడుతుంది. తదనుగుణంగా అది రానురాను పెరిగి స్వార్థచింతన రూపంలో మనిషి ప్రతి చర్య, ఆలోచన, ప్రవర్తనలో అది నిరూపమవుతుంది. అందువలన ప్రభుత్వ శాఖల పెద్దలు తమ సిబ్బంది వ్యవహారాలు, పని తీరుపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఆవశ్యం.

ప్రభుత్వ యంత్రాంగంలో వివిధ రకాల వ్యక్తులు తమ ప్రతిభా పాటవాల ద్వారా పదవులను ఆర్జిస్తూ ఉంటారు. వారందరూ ఒకే రకమైనా లక్షణాలు కలిగి ఉండరు. వారు ఎలా ఉన్న ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు వ్యవస్థలను నడిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ క్రమంలోనే 'నిఘా' వ్యవస్థ ప్రాధాన్యత ఇనుమడించింది. అందులో నుండి ఆవిర్భవించిందే 'సామాజిక తనిఖీ'.

2006, మేలో జాతీయ స్థాయిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించబడింది. వాస్తవంగా ఈ పథకం మూలాలు కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాలలో దర్శనమిస్తాయి. కానీ, 2005 లో ఏర్పడ్డ యు.పి.ఎ సంకీర్ణ ప్రభుత్వంలో కమ్యూనిస్ట్ పార్టీల పాత్ర మెచ్చుకోదగ్గ స్థాయిలో ఉండటం కూడా ఈ చట్టం అమలులోనికి వచ్చిందని చెప్పవచ్చు.

ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదవారికి ఉపాధి కల్పిస్తూ, సామాజిక వనరుల ను పెంపొందించి తద్వారా జీవన ప్రమాణాలను పెంచాలనే బృహత్తర లక్ష్యంతో ఈ చట్టం ప్రధానంగా నిరక్షరాస్యులు, రోజువారీ కూలీల జీవితాలతో అనుబంధం పెనువేసుకున్న ఈ పథకంలో పని చేసే ఉద్యోగులను నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించి, తద్వారా ఏ స్థాయిలోనూ నిధుల దుర్వినియోగానికి మరియు వేతన దోపిడికి అవకాశం లేకుండా పారదర్శకతకు పాదుక వెయ్యాలనే సదుద్దేశ్యంతో 'సామాజిక తనిఖీ'కి అంకురార్పణ జరిగింది.

వాస్తవంగా ఈ పథకం అమల్లోకి వచ్చిన మొదటి, రెండు సంవత్సరాల కాలంలో చట్టంలోని లోపాలను ఆసరాగా చేసుకొని నిధుల దుర్వినియోగం జరిగిందనటంలో సందేహం లేదు. కానీ ఆధునిక సమాచార వ్యవస్థ మరియు 'సామాజిక తనిఖీ'లను చట్ట బద్ధం చేయటంతో అవినీతిని కట్టడి చెయ్యటం సాధ్యపడింది.

ప్రధానంగా 'సామాజిక తనిఖీ' కార్యక్రమం గ్రామీణ ప్రజలలో ఒక విప్లవం తెచ్చిందనటంలో సందేహం లేదు. తమకు జరిగిన ఎటువంటి అన్యాయాన్ని అయినా ప్రజా సమూహం దృష్టికి తీసుకురావటంలో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు సఫలీకృతమయ్యారు. ప్రజలు, సిబ్బంది ఎవరైనా తప్పులు చేస్తే వారిని బహిరంగ సభావేదికపై మరియు వివిధ

రకాల ప్రజల సమక్షంలో ప్రశ్నించటం ద్వారా అవమానంగా భావించటం, తద్వారా అవినీతిని అరికట్టవచ్చనే సత్యాన్ని సమాజానికి నేర్పిన ఒక గొప్ప ఆదర్శం సామాజిక తనిఖీ నిర్వహించి అందులో జరిగిన మంచి చెడులను బేరీజు వేసికొని తప్పు చేసిన వారిపై తగిన శిక్షలు విధించటం ద్వారా సుమారు ఏడు సంవత్సరాలకు ఉపాధి హామీ పథకంలో పారదర్శకతకు పునాది వేశారు.

## చట్టం ఉల్లంఘనకు కారణాలు

ముఖ్యంగా చట్టం అమలు చేసే ఉన్నత అధికారులు ప్రమాణాలకు పెద్దపీట వెయ్యాలి. ఏ వ్యవస్థ అయినా 'యధారాజా తథాప్రజ' చందాన నడుపబడుతుంది. క్రింది స్థాయి అధికారుల పనితీరును ఎప్పుడూ గమనిస్తూ ప్రజా వేదికలల ద్వారా ఆధార సహితమైన ఫిర్యాదులను స్వీకరిస్తూ విచారణ నిర్వహిస్తూ ఉండాలి.

ముఖ్యంగా బృహత్తర లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఉపాధి చట్టంలో అవినీతి పెరగడం మరియు పారదర్శకత లోపించడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఉపాధిహామీ చట్టం డిమాండ్ ఆధారిత లక్ష్యంతో రూపొందించారు. కానీ కొన్ని ప్రాంతాల్లో అధికారుల అధికోత్సాహం వల్ల ఈ పథకం 'టార్గెట్' కేంద్రీకృతంగా మారటం హాస్యాస్పదం. అందుకు పలు ఉదాహరణలు చెప్పవచ్చు.

ముఖ్యంగా ఈ పథకంలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులు ఉండరు. జిల్లా స్థాయిలో పథక సంచాలకులు మొదలు క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు పొరుగు సేవల ప్రాతిపదికపై నియామకాలు జరుగుతున్నాయి. మరియు గ్రామీణ అభివృద్ధి రంగాలకు సంబంధం లేని వ్యవస్థల నుండి అధికారులు తమ మాతృశాఖలలో విధులు నిర్వర్తించ లేక రిలీఫ్ కొరకు డిప్యూటేషన్ పై రూరల్ డెవలప్‌మెంట్ రంగాలలో పనిచేయటానికి ఉత్సాహం ప్రదర్శించటం గమనార్హం.

అంతేకాకుండా పని అభ్యర్థించిన జాబ్ కార్డుదారుడికి పని కల్పించడం చట్ట నిర్వచనం. కానీ, కూలీలను ఎక్కువగా పెంచి తద్వారా అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండీచర్(పరిపాలనా వ్యయం) కి ఆటంకం కాకూడదన్న ఆలోచన ఎంతవరకు సబబు. దీని ద్వారా కింది స్థాయి సిబ్బంది తమ మనుగడ కోసం తప్పులు చెయ్యటం అనివార్యమైంది.

మరీ ముఖ్యంగా ఈ పథకం అమలులో లెక్కకు మించిన, అవసరం లేని చోట ఉద్యోగులనే నియమించడం వాస్తవం. తద్వారా పరిపాలనా వ్యయం భారంగా పరిణమించటం వల్ల 60:40 వ్యయ నిబంధన పక్కదారి పట్టింది.

యం.కె గాంధీ వాఖ్యానించినట్లు 'లక్ష్యం ఉన్నతమైనప్పటికీ ఎంచుకున్న మార్గం సైతం అంతే ఉన్నతంగా ఉండాలి.' ముఖ్యంగా నిఘా వ్యవస్థ లాంటి సామాజిక తనిఖీ బృందాల్లో ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసే ఉన్నత వ్యక్తులు చాలా అవసరం. పనిలేని నిరుద్యోగులను మరియు చైతన్యం, విశ్లేషణా జ్ఞానం లేని వారిని సామాజిక తనిఖీ వ్యవస్థలో భాగస్వామ్యం కల్పించటం భావ్యం కాదు. అలాంటి వారికి సామాజిక తనిఖీ బాధ్యతలను కల్పించటం అంటే 'మేకల రక్షణకు తోడేళ్ళను కాపలా' ఉంచిన చందంగా ఉంటుంది.

బాధ్యత, మరియు తప్పొప్పులను విశ్లేషణ చేసి వ్యవస్థ ప్రక్షాళనకు దోహదపడే వ్యక్తులకు అవకాశం కల్పించాలి. ఇందులో స్థానికంగా మంచి విలువలతో, సామాజిక సంక్షేమానికి కృషి చేసే స్వచ్ఛంద సంస్థల ను భాగస్వాములను చెయ్యాలి. మరియు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఉన్నత స్థాయి నుండి నిమ్నస్థాయి సిబ్బందికి సైతం ఈ చట్ట ప్రాధాన్యతను, ఇందులోని సామజిక కోణాన్ని బాగా అర్థం చేసుకొని ఆచరించేలా చైతన్యాన్ని కల్పించాలి.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాధాన్యత

భారత రాజ్యాంగంలోని 'సామ్యవాద సమాజ స్థాపన' అంశానికి దర్పణం పడుతూ అసమానతలను రూపుమాపటంలో సాధికారతను సాధించటానికి ఈ పథకం ప్రాణం పోస్తుందనటంలో సందేహం లేదు. నేటికి 69% దేశ వ్యవసాయం మరియు వ్యవసాయ ఆధారిత పనుల పై ఆధారపడి జీవిస్తున్నారు.

కానీ, నూతన ఆర్థిక విధానాలవల్ల సంప్రదాయ జీవనోపాధులు కనుమరుగైపోతున్న పరిణామక్రమంలో సమాజంలోని పేదవారు ఉపాధి కొరకు వలస పక్షుల్లా మారుతున్న సందర్భంలో ఉపాధి హామీ పథకం ఒక వరంలా ప్రవేశ పెట్టబడింది.

ముఖ్యంగా 'అసమానత పునాదిపై భారతీయ సమాజం నిర్మించబడింది' అని ఏనాడో విశ్లేషించిన యం.ఎన్.రాయ్ మాటలను ఈ నేపథ్యంలో గుర్తుచేసుకోవాలి.

ఒకవైపు అసమానతలను రూపుమాపుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సామాజిక గౌరవం దక్కటానికి మరియు సామాజిక భాగస్వాములు,పెత్తందారులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించటానికి ఒక మంచి పూతంలా ఈ పథకం ఉపయోగపడుతుంది. స్త్రీ, పురుషులకు సమాన వేతనం అనే అంశాన్ని శారీరక సామర్థ్యకోణంలో కాకుండా పురుషాధిక్య సమాజ నిర్మూలనా పథంలో ఆలోచించాలి.

కేవలం ఉపాధి, వలసల నిర్మూలన మరియు జీవనోపాధి అంశాలకే పరిమితం కాకుండా సామాజిక వనరులు అయిన నీరు, పండ్లతోటలు మరియు కమ్యూనిటీ వనాలను పెంపొందించి తద్వారా కాలుష్యరహిత వాతావరణాన్ని అందిచాలనేది ఈ పథకం లక్ష్యం.

ముఖ్యంగా నేటి ఆధునిక సమాజంలో ప్రతి జీవనోపాధి కోసం ఆత్మగౌరవాన్ని చంపుకొని నూన్యతా భావంతో బ్రతకవలసిన అవసరంలేదని ఆచరణలో అద్దంపట్టిన ఈ పథకాన్ని రక్షించుకొనే బాధ్యత ఇందులో పనిచేసే ఉద్యోగుల కంటే పేదవారిపై ఎంతగానో ఉంది.

బాధాకరమైన విషయం ఏమిటంటే ప్రభుత్వం పథకాల నిర్వహణలోని అవినీతిని విశ్లేషించటానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక ఉదాహరణగా ఎంచుకొనటం విస్మయాన్ని కలిగిస్తుంది.

అంతేకాకుండా సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకంలో నిర్వహిస్తే ఫలితాలు అభినందించే స్థాయిలో ఉంటాయని ప్రతి ఒక్కరూ అభిప్రాయం వ్యక్తం చేస్తూన్నారంటే దాని ప్రాధాన్యత ఏ స్థాయిలో ఉందో చెప్పవచ్చు. కావున ప్రభుత్వ పెద్దలు ఆ దిశలో ఆలోచించాలని మనవి.

- డా॥ గుండ్రాతి వెంకటనారాయణ
ఎం.పి.డి.ఓ.,
సైదాపురం మండలం, నెల్లూరు జిల్లా

# ఎవరెస్ట్‌ను గురుకుల విద్యార్థులు అధిరోహించారు

**'కొండ అద్దమందు కొంచెమై ఉండదా..' అన్నాడు వేమన!**

**గుండెల్లో పట్టుదల ముందు ఎవరెస్టయినా కొంచెమే అవుతుందని నిరూపించారా విద్యార్థులు!! వారిలో ఒకరు ఎవరెస్టును అధిరోహించిన తొలి దళిత బాలుడు కాగా..**

**మరొకరు ఆ శిఖరంపై కాలుమోపిన అత్యంత పిన్న వయస్కురాలు!!**

**ఇద్దరూ మనవాళ్లే.. ఎస్సీ గురుకులం విద్యార్థులే!! వారే.. మలావత్ పూర్ణ (13), సాదనపల్లి ఆనంద్ (16).**

కొమ్ములు తిరిగిన పర్వతారోహకులు సైతం అత్యంత క్లిష్టంగా భావించే ఎవరెస్ట్ శిఖరాన్ని.. నిజామాబాద్ జిల్లా తాడ్వాయి ఎస్సీ గురుకులానికి చెందిన మలావత్ పూర్ణ, ఖమ్మం జిల్లా ఎస్సీ గురుకులానికి చెందిన సాదనపల్లి ఆనంద్ అధిగమించారు.

52 రోజులపాటు సాగిన వీరి యాత్ర ఎవరెస్ట్ శిఖరాగ్రానికి చేరుకుంది. చుట్టూరా తెల్లగా పరుచుకున్న మంచు! రక్తం గడ్డకట్టించేంతటి చలి!! ఊహించిన సమయం కన్నా ముందే ఎవరెస్ట్‌ను ఎక్కిన పూర్ణా, ఆనంద్.. పట్టరాని ఉద్వేగంతో ముందుగా మూడు రంగుల జెండాను ఆ శిఖరంపై పాతారు! ఆ తర్వాత.. ఎస్సీ గురుకులం జెండాను పాతారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పేదల పక్షపాతి రిటైర్డ్ ఐఏఎస్, దివంగత ఎస్.ఆర్. శంకరన్‌ల చిత్రాపటాలను ప్రదర్శించారు. జాతీయగీతం ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు.

ఎవరెస్ట్ ఎక్కిన తొలి దళిత ఆంధ్రప్రదేశ్ విద్యార్థిగా ఆనంద్ రికార్డు సృష్టిస్తే... అతి పిన్న (13 ఏళ్ల 11 నెలల) వయసులో ఆ శిఖరాన్ని అధిరోహించిన బాలికగా పూర్ణ చరిత్ర సృష్టించింది. భువనగిరిలోని రాక్ క్లైంబింగ్ స్కూల్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పరమేశ్ కుమార్ "మా విద్యార్థులు పూర్ణ, ఆనంద్ కుమార్ ఎవరెస్ట్‌ను అధిరోహించారు. పూర్ణతో మేం మాట్లాడాం.. 'ఈ ప్రపంచం చాలా చిన్నదిగా అనిపిస్తోంది' అని ఆమె చెప్పింది. అక్కడ ఆక్సిజన్ స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయి కాబట్టి ఆమె అంతకన్నా మాట్లాడలేకపోయింది. మా విద్యార్థులు ఈ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

పూర్ణ, ఆనంద్ తిరుగు ప్రయాణంలో.. ఆక్సిజన్ జోన్‌గా వ్యవహరించే మూడవ క్యాంపునకు చేరుకున్నారు. ఏప్రిల్ 4న ఆ సాహస యాత్రకు బయల్దేరిన వీరు నెలా 20 రోజుల తర్వాత లక్ష్యాన్ని సాధించారు.



### 100 మంది బయలుదేరితే...

ఎస్సీ గురుకుల కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ నియమితులయ్యాక విద్యార్థుల లక్ష్యాలు గణనీయంగా మారాయి, విద్యలో ప్రతిభను చూపించడంతోపాటు, క్రీడలు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, సైన్స్‌ఫేయిర్, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాల్లోనూ విద్యార్థులు రాణించేందుకు ప్రణాళికలు వేసుకున్నారు. దీంట్లో భాగంగా పూర్ణ, ఆనంద్‌లు మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించాలని ప్రణాళికలు వేసుకున్నారు. ఇందుకు అవసరమైన కార్యాచరణను గురుకులం కార్యదర్శి ప్రవీణ్ అమలు చేశారు. ఎవరెస్ట్, చోయు, షిష పంగ్మా శిఖరాలను నాలుగు నెలల్లో అధిరోహించిన తొలి భారతీయునిగా ఖ్యాతి గడించిన శేఖర్ బాబు నేతృత్వంలో వీరికి శిక్షణ ఇప్పించారు. ఆయన నేతృత్వంలో మొత్తం 100 మంది బృందం ఎవరెస్ట్ అధిరోహించటానికి బయలుదేరితే కేవలం 30 మంది మాత్రమే ఎవరెస్ట్‌కు చేరుకున్నారు. ఆ ముప్పై మందిలో వీరిద్దరూ ఉండటం తెలుగువారికి గర్వకారణం.

- ★ **అత్యున్నత శిఖరాన్ని అధిరోహించిన ఎస్సీ గురుకుల విద్యార్థులు**
- ★ **ఈ ఘనత సాధించిన తొలి దళిత బాలుడు ఆనంద్**
- ★ **అతిపిన్న వయస్కురాలుగా మలావత్ పూర్ణా**

### కఠోర శిక్షణ..

హైదరాబాద్ కేంద్రంగా సాహస కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ కంపెనీ ఈ విద్యార్థులు ఎవరెస్ట్ వెళ్లటానికి తగిన ఏర్పాట్లు చేసింది. గత కొద్ది సంవత్సరాలుగా ట్రాన్సెండ్ ఎడ్వంచర్స్ సంస్థ భువనగిరిలో రాక్ క్లైంబింగ్‌లో విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. ఈ సంవత్సరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఓపీ-ఎవరెస్ట్ అంటూ శిక్షణ ఇచ్చింది. నాలుగు దశల్లో ఇచ్చిన ఈ శిక్షణను గత సంవత్సరం నవంబర్‌లో ప్రారంభించారు.

150 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తే వారిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన 20 మందిని మౌంట్ రెనాక్ పర్వతం (17 వేల అడుగుల ఎత్తు) అధిరోహించడానికి తీసుకుని వెళ్లారు. మౌంట్ ఎవరెస్ట్ ఎక్కడానికి తగిన శారీరక దారుఢ్యం, పట్టుదల కలిగిన పూర్ణ, ఆనంద్‌లను ఎంపిక చేశారు. ఎవరెస్టు ఎక్కుతామని కల్లోనైనా అనుకోలేదని ఉద్వేగంగా అన్నారు. అత్యున్నత హిమాలయ శిఖరాన్ని అధిరోహించి మువ్వెన్నల భారత జెండాను అక్కడ పాతుతానని ఉత్సుకతతో చెప్పారు.

### వెల్లివిరిసిన ఆనందం..

పూర్ణ, ఆనంద్‌లు మౌంట్ ఎవరెస్ట్ ఎక్కేసిన సమాచారం అందుకున్న వెంటనే సంక్షేమభవన్ పరిసరాల్లోని గురుకులం ప్రధాన కార్యాలయం సిబ్బంది, ఉద్యోగులు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. తమ విద్యార్థులు అపూర్వ విజయం సాధించారని.. మౌంట్ ఎవరెస్ట్‌పై భారత పతాకాన్ని, గురుకులం జెండాను రెపరెపలాడించారని సంతోషం వెలిబుచ్చారు.

కాగా.. ఇంత చిన్న వయసులో ఎవరెస్టును అధిరోహించి తెలంగాణ గౌరవాన్ని హిమలయాలంత ఎత్తుకు పెంచిన తెలంగాణ ముద్దుబిడ్డలు పూర్ణ, ఆనంద్‌లకు హృదయపూర్వక అభినందనలు ◆



**రంగారెడ్డి జిల్లాలో...**



*బి.ఎన్.వి.లకు వ్యవసాయ శిక్షణా కార్యక్రమాలు*




# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల




**రంగారెడ్డి జిల్లాలో...**





*జూకాల గ్రామం శంషాబాద్ మండలంలో మే 19వ తేదీన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బి.ఎన్.వి.లకు వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు.*





**రంగారెడ్డి**

**జిల్లాలో . . .**




*మొయినాబాద్ మండలం బాకారం గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న బి.ఎన్.వి.లు*

# అపూర్వ విజయాలు




**కర్నూలు**

**జిల్లాలో . . .**





*వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోలేకపోవడానికి కారణాలు తెలుసుకుంటున్న ముడిమాల గ్రామం బి.ఎన్.వి.లు*

# మానవ హక్కులు - స్థానిక ప్రభుత్వాలు

**మానవ హక్కులలో ప్రధాన అంశం, సమన్యాయపాలన, సమన్యాయన్ని పాటించడం అంటే కుల, మత, జాతి, లింగ బేధం లేకుండా ప్రజలందరినీ సమానంగా చూడడం.**



మన సమాజంలో వెనుకబడిన వర్గాలు అయిన యస్.సి., యస్.టి. లు, మైనారిటీలు, మహిళలు, వికలాంగుల కోసం ప్రభుత్వం అనేక చట్టాలను రూపొందించడం జరిగింది.

మానవ హక్కుల ప్రతిబింబాలయిన, ప్రాథమిక హక్కులు గాని, సమాజంలో అట్టడుగు వర్గాలుగా, అంటరాని వర్గాలుగా చెప్పబడే చాలా మంది దళితులు సమన్యాయం పొందలేక పోతున్నారు.

కనీసం పాలకులుగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు, చైతన్యం పొంది తమ వర్గాలకు న్యాయం చేయాలంటే, అధికారాల గురించి, చట్టాల గురించి, చట్టాల గురించి, మానవ హక్కుల గురించి, సమానత్వం గురించి, ఈ వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు తెలుసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

గ్రామాల ప్రజల చైతన్య స్థాయి పెరగాలంటే రాజ్యంగ హక్కులు, మానవ హక్కులు, చట్టాలు, అధికారాలు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలు మొదలయిన వాటిపై అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

1948 లో అంతర్జాతీయ మానవ హక్కుల పత్రాన్ని ఐక్యరాజ్యసమితి ఆమోదించిన తరువాత దాదాపు అన్ని దేశాలు ఈ హక్కుల్ని గుర్తించాయి. ఆర్థిక, రాజకీయ, సాంఘిక స్వేచ్ఛ పౌరులందరికి అన్ని రంగాల్లో ఉండాలని, మానవ హక్కులన్ని ప్రతి మానవుడి జన్మత: వచ్చేవేనని గుర్తించడం జరిగింది.




## మానవ హక్కులు - భారత రాజ్యాంగం :

అంతర్జాతీయ మానవ హక్కుల పత్రంలోని అధికరణం 7(1), (20) చట్టం ముందు అందరూ సమానులే అన్న వాగ్దానాన్ని భారత రాజ్యంగం తన అధికరణం 14, 15 (1) ద్వారా ఇచ్చింది. ముఖ్యంగా అంతర్జాతీయ మానవ హక్కుల పత్రం అధికరణం 21(2) లో చెప్పినట్లుగా రాజ్యాంగం లోని 16, 46, 243 (డి), 330, 332, 335, 338 మొదలైన అధికరణాలలో వెనుకబడిన వర్గాల, దళితుల హక్కుల్ని కాపాడేవిధంగా ప్రభుత్వ సేవలు, ఉద్యోగాలు, పార్లమెంటు, శాసన సభలు మరియు పంచాయతీరాజ్ ప్రభుత్వాలలో సమాన అవకాశాలు కల్పించాలని నిర్దేశించబడింది.

పౌరులందరికి సమాన హక్కులు గుర్తిస్తూనే, ఆ హక్కులు అందరికి అందాలంటే చేపట్టాల్సిన చర్యల్ని కూడా ప్రాథమిక హక్కులలో సూచించబడ్డాయి. అలాగే ప్రాథమిక హక్కుల్ని ప్రజలందరికి అందజేయడానికి, సామ్యవాద సంక్షేమ రాజ్య లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వాలు ఏ ఏ చర్యలు చేపట్టాలో మార్గాల్ని, నిర్దేశకత్వాల్ని ఆదేశిక సూత్రాలు వివరించాయి.

## మానవ హక్కులు - చట్టాలు :

పై ఆశయాల సాధనకు ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాల ఫలితంగా ప్రజల సాంఘిక, ఆర్థిక రాజకీయాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు, పథకాలు, ప్రయోగాలు, ప్రభుత్వాలు చేయాలి. కమ్యూనిటీ అభివృద్ధి పథకాలు, భూసంస్కరణల చట్టం, పౌరహక్కుల చట్టం, జమీందారీ వ్యవస్థ రద్దు చట్టం, కనీస వేతనాల చట్టం, గర్భవిచ్ఛిత్తి నిరోధ చట్టం,

వరకట్న నిషేధ చట్టం, బాలకార్మిక వ్యవస్థ రద్దు చట్టం, వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం, షెడ్యూలు కులాల, తెగల అత్యాచారాల నిరోధక చట్టం, షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం, జాతీయ మహిళా కమీషన్, జాతీయ షెడ్యూల్డు కులాలు, జాతీయ మానవ హక్కుల సంఘం, రాష్ట్రాల స్థాయిలో మానవ హక్కుల సంఘాలు, మహిళ సాధికారతా సంఘాలు, అల్ప సంఖ్యాక వర్గాల కమిషన్, బ్యాంకుల జాతీయీకరణ మొదలైన ఎన్నో చట్టాల్ని ప్రవేశపెట్టడం జరిగింది.

ఒక దేశం సర్వసత్తాక రాజ్యంలా అవతరించి, ప్రజలు తమకు తాము రాజ్యాంగాన్ని ఇచ్చుకుని 66 యేళ్ళు గడిచిన తరువాత కూడా జనాభాలో అధిక శాతం ప్రజలు ఈనాటికి దారిద్ర్య రేఖకు దిగువనే జీవించటం మానవ హక్కుల ఉల్లంఘన గానే పేర్కోనాలి.

అభివృద్ధి అనేది మానవ హక్కులలో భాగంగానే చూడాలని 2వ అంతార్జాతీయ మానవ హక్కుల వేదిక 1993లో నిర్ధారించింది.

సమాజంలోని ప్రతి పౌరుడు రాజ్యంగం ద్వారా ధాఖలు పరచబడిన రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం, సమాన హోదా మొదలైన హక్కులు అందరితో సమంగా అనుభవించ గలిగినప్పుడే దేశంలో మానవ హక్కులు కాపాడగలుగుతున్నట్లుగా భావించ వచ్చును. అయితే పౌరులు ఆ హక్కుల్ని సంపూర్ణంగా అనుభవించే అవకాశాలు సమాజంలో ఉండాలంటే ప్రభుత్వాలే తగిన పరిస్థితుల్ని కల్పించాలి. అధికారం, అవకాశం కొన్ని చేతుల్లో కేంద్రీకరణ కాకుండా నియంత్రించాలంటే అధికార వికేంద్రీకరణలు జరగాలి.

అందుకు ప్రస్తుత చట్టాలు ద్వారా వెసులుబాటు లేకుంటే, రాజ్యంగం ద్వారా ఏవైనా ప్రత్యేక ఏర్పాట్లు. చేయాల్సివస్తే ప్రభుత్వాలే అందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

పై అంశాలను పరిగణలోనికి తీసుకున్నప్పుడు భారత రాజ్యాంగానికి చేసిన 73, 74 వ సవరణలు ప్రజాస్వామ్య వికేంద్రీకరణదిశగా బహుళ స్థాయి సమాఖ్యల ఏర్పాటులో మరో మైలురాయిగా చెప్పవచ్చు.



ప్రజలు అభివృద్ధి చెందాలంటే, అభివృద్ధి వ్యూహాల ఖరారు నిర్ణయాలలోను, అమలులోను వారి భాగస్వామ్యాన్ని తప్పనిసరి చేయడం ఈ రాజ్యాంగ సవరణల ప్రధాన ఉద్దేశ్యం.

73వ రాజ్యావగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని అధికరణ 243కు అదనపు నిబంధనలను జోడించి పంచాయతీలను పరిపుష్టం చేయడానికి, రాష్ట్ర స్థాయిలో పంచాయతీ రాజ్ చట్టాలను ఏర్పాటు చేయడంతో పాటు ఈ క్రింది చర్యలు చేపట్టడం జరిగింది.

### 73వ రాజ్యాంగ సవరణ ముఖ్యాంశాలు :

- ప్రతి గ్రామంలో ప్రజల గ్రామసభ ఉండాలి.
- గ్రామస్థాయి, మధ్యమ స్థాయి, జిల్లా స్థాయిలతో కలిపి అన్ని రాష్ట్రాల్లో మూడంచెల పంచాయతీ వ్యవస్థ ఉండాలి.
- మూడు స్థాయిల్లోను అధ్యక్షులు, సభ్యులలో షెడ్యూలు కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాలకు మరియు మహిళలకు వారి జనాభాను బట్టి రిజరేషన్లు ఉండాలి.
- ప్రతి పంచాయతీకి 5 సం. లకు ఒకసారి తప్పనిసరి ఎన్నికలు జరగాలి.
- ప్రతి రాష్ట్రంలో స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల సంఘం మరియు ఆర్థిక సంఘం ఉండాలి.

పై నిబంధనలతో పాటు రాజ్యాంగంలో 11వ షెడ్యూలును అదనంగా చేర్చి. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించుటకు, వారి దైనందిత వ్యవహారాలకు సంబంధించిన ప్రాథమిక విద్య, వ్యవసాయం, పశుపోషణ, త్రాగునీరు, గ్రామీణ గృహ నిర్మాణం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, కుటుంబ సంక్షేమం, చిన్న తరహా పరిశ్రమలు మరియు పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు మొదలైన 29 అంశాలను పంచాయతీ రాజ్ స్థానిక ప్రభుత్వాలకు అప్పగించాలని ఆదేశించడం జరిగింది. ఆయా అంశాలపై నిర్ణయం, అమలు, పర్యవేక్షణ మొదలైన అధికారాల్ని పంచాయతీరాజ్ స్థానిక ప్రభుత్వాలకే వదిలివేయాలని ఆదేశించడం జరిగింది.

ఈ చట్టం ప్రకారం రాష్ట్ర ఎన్నిక సంఘం ఆధ్వర్యంలో 1995లో మొదటిసారి, 2001లో రెండవసారి 2006లో 3వ సారి 2013-14 లో నాల్గవసారి పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరిగాయి. షెడ్యూలు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, కేటగిరీలలో సగం పదవులు మహిళలకు కేటాయించడం జరిగింది. రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చేసిన సిఫారస్సులను కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

### మానవ హక్కుల పరిధిని ఎలా చూడాలి?

ముందుగా చెప్పుకున్నట్లు మానవ హక్కులను సామాజిక దృక్పథం నుండి చూసినప్పుడు క్రింది సాంఘిక సమస్యల్ని పరిగణలోనికి తీసుకోవాలి. యస్.సి., యస్.టి. లకు, మహిళలకు, రిజర్వు చేసిన

పంచాయతీ సంస్థలలో ఎన్నికలు జరిగిన తీరును, సరళిని, ఈ వర్గాల నుండి ఎన్నికైన అభ్యర్థుల పరిపాలనా తీరును, ప్రజా సేవలో వ్యవహారశైలిని పరిశీలించాలి. ఈ ప్రజా ప్రతినిధులు స్వతంత్ర్యభావాలు ప్రదర్శించే సందార్భాల్లో అధికారులకు, వారికి గల సంబంధాలను అధ్యయనం చేయాలి. నిరక్షరాస్య దళిత మహిళా అభ్యర్థులు ఎన్నికయిన చోట్ల వారి పట్ల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, కుటుంబంలోని సభ్యుల సహకారం, సంబంధాల్ని పరిశీలన చేయాలి. అధికారిక, ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం వీరికి లభించే గౌరవం, మర్యాద మొదలైన అంశాలను పరిశీలించాలి.

భారత రాజ్యంగం అందించిన ప్రాథమిక హక్కుల నేపథ్యంలో 73వ రాజ్యాంగ సవరణ ప్రజాస్వామ్య వికేంద్రీకరణదిశగా ప్రజల ఆర్థిక ,సామాజిక, రాజకీయ హక్కుల్ని అధికారాల్ని అనుభవించుటంలో భాగస్వామ్యుల్ని చేయుడానికి నిర్దేశించబడింది. పదకొండవ అనుసూచిలో ఉద్దేశించిన 29 అంశాలు గ్రామీణ ప్రజల ఆర్థికస్థితిగతులను మెరుగుపరచటానికి ఉద్దేశించబడింది. ముఖ్యంగా 28వ అంశమైన "ప్రజా పంపిణీ వ్యవస్థ" ను పంచాయతీ రాజ్ సంస్థలకు అప్పగించటం, స్థానికంగా అసలైన లబ్ధిదారులకు మేలు జరగడానికి, పాలనలో ప్రజలను భాగస్వాములను చేయడానికి, తద్వారా సామాజిక న్యాయాన్ని అందించటానికి తోడ్పడుతుంది.

పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 45,46 లో చెప్పడిన బాధ్యతలు గానీ 80 నుండి 140 వరకూ ప్రజా సంక్షేమం, ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలు గానీ, 161 నుండి 168, 186, 192,199 వరకూ, 268 నుండి 271 మరియు పంచాయతీరాజ్ చట్టం 94 షెడ్యూలు 1 నుండి 6 వరకూ ప్రజల ప్రయోజనార్థము ఏర్పాటు చేయబడినవే. పై సెక్షన్లతో పాటు, సందర్భానుసారంగా ప్రభుత్వం విడుదల చేసిన వివిధ ఉత్తర్వుల ప్రజల సాంఘిక, ఆర్థిక రాజకీయ, సామాజిక న్యాయం అందించే చర్యల్లో భాగంగానే ఉద్దేశించబడినాయి.

### మానవ హక్కుల రక్షణదిశగా పంచాయతీరాజ్ సంస్థల విధులు:

73వ రాజ్యాంగ సవరణతర్వాత అన్ని సామాజిక వర్గాలకు అధికారంలో స్థానం కల్పించడానికి మూడంచెలలోనూ రిజర్వేషన్లు కల్పించబడినాయి.

పరిమిత స్థాయిలో అయినా గ్రామసభ పరిపుష్టం చేయబడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలయ్యే నిధుల ద్వారా వెనుకబడిన ప్రాంతాల కోసం ప్రత్యేక నిధులతో చేపట్టాల్సిన పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పంచాయతీ రాజ్ సంస్థలే చేపట్టాలి. జిల్లా ప్రణాళికా కమిటీలు ఏర్పడ్డా అవి నిర్మాణాత్మకంగా పని చేయటానికి ఇంకా కొంత సమయం పట్టవచ్చును.

యస్.సి., యస్.టి., మహిళా ప్రజాప్రతినిధులకు పరిపాలనలో మెలకువల్ని నాణ్యమైన శిక్షణ ద్వారా అందించాలి. రాజకీయ అధికారం ద్వారా వచ్చే హుందాతనాన్ని, ప్రజలకు చేరువయ్యే విధానాల్ని మరియు వారి సమస్యల పరిష్కారాలు సూచించే మార్గాలపై అవగాహన కల్పించాలి. ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రామీణభివృద్ధి అకాడమీ(అపార్డు) స్వీకరించి మూడంచెల వ్యవస్థలోని ప్రజా ప్రతినిధులకు శిక్షణలు ఇచ్చుచున్నది.

యస్.సి., యస్.టి., ఉపప్రణాళికల చట్టాలపై అవగాహన పెంచాలి.

అంటరాని తనాన్ని రూపు మాపేందుకు పంచాయతీ రాజ్ సంస్థలు శాంతి సంఘాలు. సామూహిక భోజనాలు, దేవాలయ ప్రవేశాలు మొదలగునవి వివిధ ప్రయోగాత్మక మార్గాల ద్వారా కృషి చేయాలి.

కనీస వేతనాల చట్టం అమలు, వెట్టి చాకిరి నిర్మూలనా పథకాల్ని అమలు చేయాలి.

ప్రాథమిక దురాచారాలైన జోగిని, మాతంగి వంటి వాటిపై అవగాహన కల్పించుచూ నిర్మూలించుటానికి చర్యలు తీసుకోవాలి.

### ముగింపు :

73వ రాజ్యాంగ సవరణకు ముందు పంచాయతీ రాజ్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల అభీష్టం మేరకు కొనసాగాయి. 73వ రాజ్యాంగ సవరణస్థానిక ప్రభుత్వాల రూపురేఖల్ని పూర్తిగా మార్చివేశాయి. ప్రజాసామ్య వికేంద్రీకరణ అనేది ప్రజలను ఎక్కువ స్థాయిలో అధికారులలోనూ, అభివృద్ధిలోనూ, భాగస్వాముల్ని చేయటానికి ఈ చర్య తోడ్పడింది. రాజ్యాంగంలో వాగ్దానం చేసిన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల వెలుగులో పంచాయతీ రాజ్ సంస్థలు ప్రజల ఆర్థిక, సామాజిక సమానత్వాలకై కృషి చేయాటానికి, ప్రజలు స్వావలంబన దిశగా అందరికి సమానంగా అందుబాటులో రావటం, దేశ ప్రగతిలో, అభివృద్ధి అట్టడుగు గ్రామీణ ప్రజానీకాన్నీ మమేకం చేయడానికి జాతీయ మానవ హక్కుల కమీషన్, ఇతర సంస్థలైన యస్.సి. యస్.టి. జాతీయ కమీషన్లు, జాతీయ మహిళా, మైనారిటీ, వెనుకబడిన తరుగతుల కమీషన్లు ఈ దిశగా చేస్తున్న కృషిలో పంచాయతీరాజ్ సంస్థలు పాలు పంచుకోవడం ద్వారా మానవ హక్కుల రక్షణకు ముందు వరుసలో నిలబడగలవని చెప్పవచ్చును. అప్పుడే సామాజిక అసమానతలను తొలిగిపోయి మానవ హక్కుల రక్షణకు పటిష్టమైన పునాదులు పడినట్లుగా భావించవచ్చును. పంచాయతీ రాజ్ సంస్థలు ఈ దిశగా పనిచేయడానికి, ఆ స్థాయికి ఎదగడానికి, ప్రజాప్రతినిధులు నిరంతరం అప్రత్తంగా ఉండి, సామాజిక సమస్యల పరిష్కారానికి ఈ సంస్థల గొంతుల ద్వారా నినందించే స్థాయికి ఎదగాలి. అప్పుడే పూజ్య బాపుజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుంది.

**కె. యాదయ్య**
**సీనియర్ ఫ్యాకల్టీ, ఉప సంచాలకులు (ట్రైనింగ్) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్**



ఇటీవలనే పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. సగం మంది మహిళలు అధ్యక్షులుగా గెలుపొందారు. వారు గ్రామాలలో తలచుకొంటే పర్యావరణ సమతౌల్యంను పెంపొందించేందుకు తగిన కృషి చేయవలసిన అవసరం ఉంది. మన ఇంటి పరిసరాలను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే రీతిలో మన వీధి, వాడను పరిశుభ్రంగా ఉంచగలిగేలా చూస్తే గ్రామమంతా పరిశుభ్రంగా కలుషితానికి దూరంగా ఉంచవచ్చు.

జరుగుతుంది. పేడ కలాపు జల్లడం అనేది ఆచారం, ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యం. మన రైతు కుటుంబాలలో ఇది ఆచారంగా వస్తున్నదైనా అది ఒక ఆరోగ్య పరిరక్షణకు తీసుకొనే చర్యగా గుర్తించబడింది.

ఎందుకంటే పేడ కలాపు ద్వారా క్రిమికీటకాదులు ఇంటిలో ప్రవేశించలేవు. ఆ పేడ వాసనకు అవి వాయువులు గాలిలో కలిసి పెరటి నుండే ఆగిపోయి ఇంటిలో ప్రవేశించకుండా ఉంటాయి. ఈ పేడ కలాపు ఇంటి ఇల్లాలు జల్లడం అనేది ఆరోగ్య సూత్రాలలో భాగం.

# పంచాయతీ రాజ్ వ్యవస్థలు- పర్యావరణ పరిరక్షణకు మహిళలు పూనుకోవాలి

ఇందుకు మహిళా సర్పంచులు మహిళా వార్డు మెంబర్లలో అవగాహన కల్పించాలి. మన ఇంటి గుమ్మం చుట్టూ ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుని, ఉదయానే పేడ కలాపు జల్లడం



ఇది మన పురాతన కాలం నుండీ వస్తుంది. అదేవిధంగా వీధి చివర్లలో, మలుపులలో పిల్లలు పాయకాన చేయకుండా ఆ ఇంటి ఆవిడ శ్రద్ధ తీసుకోవాలి. అలా పాయకాన చేసేవారిని ఊరి నుండి వెలివేయాలి.

పేద గ్రామాలలో, తిండి తిప్పలకే సరియైన రికాన లేదుగాని 'శౌచాలయా' కట్టితే నీరెక్కడ నుండి వస్తుంది? తాగడానికి, స్నానం చేయడానికీ నీరు లేకపోతే అని పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. కనుక మహిళా సర్పంచులు తప్పక ఆరోగ్య, పర్యావరణం గురించి గ్రామస్థులకు నచ్చచెప్పి వాతావరణ కాలుష్యాన్ని, తగ్గించేందుకు కృషి చేయాలని సామాన్య ప్రజానీకం కోరుకుంటున్నారు.

సర్పంచులు గ్రామాలకు త్రాగునీరుతో పాటు, వాడుకొను నీరు వసతి బావులను, చెరువులను పునరుద్ధరించి పర్యావరణ పరిశుభ్రతను పాటించే విధంగా చూడవలసిన అవసరం ఎంతో ఉంది. సమిష్టి కృషే దీనికి ప్రత్యామ్నాయ మార్గం. ఆలోచన చేసి అవసరాలను గుర్తించి మనిషికి మనిషికి కాలుష్యం లేని స్థితులను సృష్టించటానికి ప్రయత్నిద్దాం.

*- సి. ఎం. పి.*

# స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల శిక్షణా కార్యక్రమాలు–ఆవశ్యకత



చిరకాలంనుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రజానీకం ఆయా కులాల వారీగా వృత్తులను చేపట్టి జీవనం సాగించడం సాధారణమైన విషయం. రైతు కుటుంబాలు వ్యవసాయం చేస్తే, చేతి వృత్తుల వారు వారి పనులు చేస్తే,వ్యాపారులు వ్యాపారం చేయడం, బ్రాహ్మణులు పౌరోహిత్యం, హరిజన ఇతర బలహీనవర్గాలు వివిధ రకాల పనులు చేయడం అలాగే గ్రామంలోని ఒకటి రెండు కుటుంబాలు మాత్రమే రాజకీయ ప్రవేశం చేసి వారసత్వంగా రాజకీయాలు నడిపే వ్యవస్త పూర్వపు రోజుల్లో వుండేది.అందుకే ఒకే వ్యక్తి 10 నుండి25 వ సం॥ సర్పంచుగానో ఇతర ప్రజాప్రతినిదిగా నో కొనసాగేవారు.వారి తర్వాత వారి కుటుంబ సభ్యులు ఇలాంటి పదవులు పొందే ప్రయత్నం చేసేవారు ఇది ఒక రకంగా కుల వృత్తి అనుకోవాలి.వారసత్వరీత్యా ఆకుటుంబానికి రాజకీయాలు ఎన్నికలు,పదవులు,సమస్యలు ప్రజాసేవ ఇలాంటి విషయాలు కొత్తేమికాదు.కారణం వారి పూర్వీకులు కూడా ఇలాంటి కార్యక్రమాలే నిర్వహించేవారు కాబట్టి ఇటువంటి వారికి పరిపాలనలో పెద్దగా అవగాహన కల్పించవలసిన అవసరం ఉండదు. పాతే ఏదేని అవగాహన,శిక్షణాకార్యక్రమాలలో తెలియజేసిన విషయాలు సులభంగా అర్థం చేసుకొని అమలు చేయగల శక్తియుక్తులు వారికి ఉండేవి.

అయితే 1992వ సం॥ 73వ రాజ్యాంగా సవరణ షెడ్యూల్ (II) మేరకు స్థానిక సంస్థలలో ఎన్నికకాబడిన అందరు ప్రజాప్రతినిధులు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా మరియు అర్థవంతంగా నియమితకాలంలో అమలు చేయుటకు 29 ప్రభుత్వ శాఖలతో కలిసి సమన్వయంతో పని చేయవలసిన అవసరం ఏర్పడింది. పై రాజ్యాంగ సవరణ మేరకు ఈ క్రింద తెలిపిన ప్రధాన అంశాలు స్థానిక సంస్థలకు వర్తింపచేయడం జరిగింది.

- అన్ని స్థానిక సంస్థాలకు రాజ్యాంగ హోదాను కల్పించడం.
- ప్రత్యేకంగా ఒక రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఏర్పాటు.
- ప్రత్యేకంగా ఒక రాష్ట్ర ఆర్థిక సంస్థ ఏర్పాటు.
- క్రమం తప్పకుండా ప్రతి 5 సం॥ల ఒకసారి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం.
- హరిజన,గిరిజన మరియు మహిళలకు రిజర్వేషన్‌లు.
- చట్టప్రకారం గ్రామ సభల నిర్వహణ (ఏప్రియల్ 14 న, జూలై1 న, అక్టోబర్ 3 న, జనవరి 2 న)
- సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయు 29 ప్రభుత్వశాఖలు స్థానిక సంస్థలకు బదిలీ.

తదుపరి 74 వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243-డి మేరకు ప్రతి జిల్లాలోను మే నెల 2005 సం॥లో క్రింద తెలిపిన సభ్యులతో జిల్లా ప్రణాళికా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

| | | | |
|---|---|---|---|
| 1. | జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు | - | కమిటీ అధ్యక్షులు |
| 2. | జిల్లా కలెక్టరు | - | సభ్యకార్యదర్శి |
| 3. | జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక సభ్యులుగా ఉండి కమిటీ సభ్యులుగా ఎన్నిక కాబడినవారు | - | 19 మంది (జడ్.పి.టి.సి.సభ్యులు) |
| 4. | పురపాలక సంఘ సభ్యులుగా ఉండి కమిటీసభ్యులుగా ఎన్నికకాబడినవారు. | - | 5 గురు (కౌన్సిలర్లు/ కార్పోరేటర్లు) |
| 5. | ప్రభుతంచే నామినేట్ చేయబడినసభ్యులు | - | 4 గురు . |
| | **మొత్తం** | = | **30 మంది** |

పై విధంగా 73 మరియు 74 వ రాజ్యాంగ సవరణను అనుసరించి హరిజన,గిరిజన ఇతర వెనుకబడిన కులాలకు మరియు మహిళలకు రిజర్వేషన్‌లు మరియు స్థానిక సంస్థలకు వివిధ అధికారాలు, భాధ్యతలు,హెూదాలు సంక్రమించాయో వాటిని సక్రమ రీతిలో అనుసరించి స్థానికులకు సుపరిపాలన అందించవలసిన ఆవశ్యవత ఏర్పడింది. మరి పరిపాలనలో ఎటువంటి పూర్వానుభవం లేని,వివిధ రిజర్వేషన్ల ద్వారా పదవులు చేపట్టిన ప్రజా ప్రతినిధులకు ఇది కష్టసాధ్యమనే చెప్పవచ్చు.ఇది స్థానిక సమస్యల మీద మొత్తం వ్యవస్థమీదనే తీవ్ర ప్రభావాన్ని చూపవచ్చు. గ్రామీణ ప్రాంతలలో ముఖ్యమైన మౌళిక వసతుల కల్పనలోను విద్య, వైద్యం, త్రాగునీరు, పోషకాహారం, పర్యావరణం, ఉపాధి లాంటి అతిముఖ్యమైన అవసరాల కల్పనలోను అనుకున్న ప్రగతి సాధించలేకపోవచ్చు తద్వారా స్థానిక సంస్థల పై గ్రామీణ ప్రజానీకం నమ్మకం కోల్పోయే ప్రమాదం వుంది.

ఇది గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జి.ఓ.యమ్.యస్. నం॥ 520 తేది. 07.12.2006 పంచాయితీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా స్థానిక సంస్థల ప్రజా ప్రధినిధులకు నిరంతర నిర్భంద శిక్షణా కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా ఆదేశించి యున్నారు. అలాగే స్థానిక సంస్థలను బలోపితం చేసే కార్యక్రమంలో భాగంగా కేంద్రప్రభుత్వం కూడా ఇటీవలికాలంలో సామాజిక ప్రయోజనాల కోసం భారీఎత్తున నిధులు కేటాయించి కార్యక్రమాలు చేవట్టడం జరుగుతోంది.వీటన్నిటి ప్రయోజనం ఒక్కటే అత్యున్నత ప్రమాణాలతో కూడిన పాలన అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని అట్టడుగు స్థాయిలోని వారికి వీటి ఫలితాలు అందించడం.ఇవన్నీ కూడా రాజ్యాంగ బద్ధంగా ఏర్పాడిన స్థానిక సంస్థల ద్వారా అమలు చేయాలనుకోవడంతో రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన గ్రామ పంచాయితీల పాత్ర అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకుంది.

ముఖ్యంగా స్థానిక సంస్థలకు మరీ ముఖ్యంగా గ్రామపంచాయితీ లకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు మరియు వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల నిర్వహన బాధ్యతను అప్పగించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్షేపణలు తెలుపడానికి అతిముఖ్య కారణం ఈ సంస్థలలో నిర్వహణా సామర్ధ్యం కొరతగా ఉందని అందుచే వీటి నుండి ఆశించిన స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించలేమని తెలుసుకోవడమే. ఇది వాస్తవం కూడా సామర్ధ్య లోపంతో వివిధ ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టే ప్రమాదం కూడా ఉంది. ఈ కారణంగానే వివిధ పంచాయితీరాజ్ సంస్థలలో ముందుగా సామర్ధ్యం మరియు నైపుణ్య పెంపునకు చర్యలు చేపట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి 2014-15 ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం మంది 75:25 నిష్పత్తిలోని రాజివ్‌గాంధీ పంచాయిత్ శశక్తికరణ్ అభియాన్ అను కార్యక్రమం ప్రారంభించి అమలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది.

ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించిన ప్రణాళికా వ్యయంలో 20 శాతం నిధులు సామర్ధ్యం పెంపు శిక్షణలకోసం కేటాయించడం జరుగుతుంది. అయితే 73, 74 రాజ్యాంగ సవరణలో పొందుపరచబడిన మేరకు ఆయా స్థానిక సంస్థలు కార్యక్రమాలు నిర్వహించినప్పుడే కేంద్ర నిధులు అందజేయబడతాయని స్పష్టం చేయడం జరిగింది. కావున పైవిషయాలన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ప్రతినిధులు మరియు అధికారులు చిత్తశుద్ధితో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గతానుభవం లేని ప్రజాప్రతినిధులను చైతన్య పరిస్తే స్థానిక సంస్థలు మరింత బలోపితమై ప్రజాసమశ్యలు పరిష్కారమయ్యే అవకాశం ఎంతైనా ఉంది.



**జి. జయపాలరెడ్డి**
**సలహాదారుడు, సి.ఎన్.ఆర్.ఎమ్., అపార్డ్**

**రాష్ట్రంలో నీటిపారుదలలో సమర్థతను పెంచడానికి ప్రవేశ పెట్టిన నీటి పారుదల యాజమాన్య అభివృద్ధి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి ఈ దిగువన పేర్కొన్న సూచనలను కొన్ని నివేదికల ఆధారంగా రూపొందించారు.**

- నీటి పారుదల యాజమాన్యంలో యూజర్ గ్రూపులు ముఖ్యపాత్రను పోషిస్తాయి. ఒక్కో పథకానికి 8 నుంచి 70 వరకు యూజర్ గ్రూపులను ఏర్పాటు చేయాలి.
- పాత నీటి సంఘాల స్థానంలో కొత్తగా 'గ్రామ పంచాయతీ నీటిపారుదల యాజమాన్య సంఘాన్ని' ఏర్పాటు చేయాలి. ఈ సంఘంలో పంచాయితీ కమిటీ సభ్యులందరూ మరియు ప్రతి యూజర్ గ్రూపు నుంచి ఒక్కో ప్రతినిధి ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు. గ్రామ సమాఖ్య అధ్యక్షులు మరియు ఒక స్వయం



# వాటర్‌షెడ్ యాజమాన్యాన్ని మెరుగు పరచుకోవటం ఎట్లా?

సహాయక సంఘ నాయకులు దఫాలుగా మారుతూ ఉంటారు. ఈ కమిటీ నీటి పారుదల యాజమాన్య విషయాలను మాత్రమే చూస్తుంది.

- ప్రణాళికల తయారీకి 'సబ్ వాటర్ షెడ్'ను ప్రనమాణంగా తీసుకోవాలి.
- వాటర్‌షెడ్ వార్షిక ప్రణాళికలను, సబ్ వాటర్ షెడ్ స్థాయిలో ఖరారు చేయాలి.
- వార్షిక ప్రణాళికను తెలుగులో తయారు చేసి ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉంచాలి.
- ప్రతి చెల్లింపును తీర్మానం ద్వారా ఆమోదించి, బ్యాంకు చెక్కుల ద్వారా చెల్లింపు జరపాలి. తద్వారా పారదర్శకత ఉండటమే కాకుండా, డబ్బు దుర్వినియోగం కాదు.
- ప్రాజెక్టు ఆఫీను నుంచి తీసుకొనే అడ్వాన్సులను మూడు నెలల్లో తీర్చాలి.
- ప్రతినెల చివరిరోజు పాస్‌బుక్‌ను, కాష్‌బుక్‌ను అప్‌డేట్ చేయించాలి.
- అడ్వాన్సుల సెటిల్‌మెంట్ పెండింగ్‌లో వుంటే ప్రాజెక్టు అకౌంట్స్ కంప్లీషన్ రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి పంపకూడదు.

**కమిటీలకు వడ్డీ రూపంలో వచ్చిన మొత్తాని సంబంధిత అకౌంట్‌లో జమచేయాలి. అప్పడే ఆ మొత్తాన్ని చిల్లర ఖర్చులకు వినియోగించాలి. అలా చేయని పక్షంలో ఆ మొత్తాన్ని వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి ఖాతాలో జమచేయాలి.**

- కమిటీలకు వడ్డీ రూపంలో వచ్చిన మొత్తాని సంబంధిత అకౌంట్‌లో జమచేయాలి. అప్పడే ఆ మొత్తాన్ని చిల్లర ఖర్చులకు వినియోగించాలి. అలా చేయని పక్షంలో ఆ మొత్తాన్ని వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి ఖాతాలో జమచేయాలి.
- గ్రామపంచాయతీ వాటర్‌షెడ్ అకౌంట్‌ను ఏటా చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా ఖచ్చితంగా ఆడిట్ చేయించాలి. ఈ పద్ధతి చిత్తూరు జిల్లాలో అమల్లో ఉంది. దీనికోసం ఒక్కో వాటర్‌షెడ్ ఏటా 2000 రూపాయలను ఖర్చు చేస్తోంది.
- రికార్డుల్లోకి ఎక్కించకుండా ఎటువంటి చెల్లింపులు చేయరాదు. పాక్షిక చెల్లింపులకైనా పనుల తాలూకా కొలతలను రికార్డుల్లోకి ఎక్కించాలి.
- ప్రాజెక్టు నిర్మాణ సందర్భంలో కట్టడాలకు నష్టం జరిగితే వెంటనే మరమ్మత్తులు చేయించాలి.
- వాటర్ షెడ్ పథకం క్రింద లబ్ధిపొందిన పొలం తాలూకు వివరాలన్నింటినీ రికార్డుల్లోకి ఎక్కించాలి.
- సాగులో లేని ప్రభుత్వ భూముల్లో కాలువలు తవ్వితే, రెండో ఏడాది ఆ భూమిలో టేకు తదితర సామాజిక అడవులను పెంచాలి.
- మెట్ట భూముల్లో పండ్ల తోటలను వేయడానికి మొదటి 3-4 ఏళ్లు కుండల ద్వారా నీటిని పోసి పెంచితే, అటువంటి వాటికి బోర్‌వెల్‌ను మంజూరు చేయాలి. దీనివల్ల నిధులను ఆదా చేయవచ్చు. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని మండలాలలో ఇటువంటి పథకాలకు మంచి ఆదరణ వస్తున్నది.



- శాస్త్రీయ పద్ధతులను పాటించకుండా కేవలం రాళ్లు, మట్టితో కట్టల నిర్మాణం చేపడుతున్నారు. దీనివల్ల ప్రయోజనం కన్నా నష్టాలే అధికమని గుర్తించాలి.
- ప్రాజెక్టు నిర్మాణం. పూర్తి అయ్యాక నివేదికను రెండు భాగాలుగా విభజించాలి. మొదటి భాగంలో ఏ విభాగానికి ఎంత ఖర్చు చేసిందీ తెలియ జేయాలి. రెండోదానిలో ఫైనల్ ఆడిట్ రిపోర్టును జతచేయాలి.
- నెలవారీ రిపోర్టులో ఏ పనికి ఎంత ఖర్చు అయింది. ఎంత రాబడి వచ్చిందీ స్పష్టంగా ఉండాలి. దీనివల్ల పర్యవేక్షణ సులువవుతుంది.

### యూజర్ గ్రూపు ఏర్పాటు

ప్రణాళికను తయారు చేయడంలో యూజర్ గ్రూపుల భాగస్వామ్యాన్ని మెరుగుపరిచేందుకు నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.

- వాటర్‌షెడ్ పథకం ఎంపిక జరిగిన వెంటనే గ్రామ పంచాయతీతో సంప్రదించి 500 హెక్టారుల భూమిని గుర్తించాలి.
- భూముల యాజమాన్య వివరాలను సేకరించాలి.
- వాటర్‌షెడ్ పరిధిని స్పష్టంగా నిర్ణయించాలి.
- వాటర్‌షెడ్‌ను 8-10 సబ్ వాటర్ షెడ్‌లుగా విభజించి, వాటి పరిధులను నిర్ణయించాలి.
- ప్రతి వాటర్‌షెడ్ పథకం కిందకి వచ్చే భూయాజమాన్యాల వివరాలను స్పష్టంగా రికార్డు చేయాలి.
- ఒక్కోవాటర్‌షెడ్ పథకాన్ని ఒక్కో యూనిట్‌గా నిర్ణయించాలి.

**నీటిపారుదల యాజమాన్యంపై యూజర్ గ్రూప్స్‌కు సరైన అవగాహన, యాజమాన్యంలో అవి చురుకుగా పాలు పంచుకోవడం, మరియు ప్రణాళికల అమలు, యాజమాన్యం యూజర్ గ్రూపుల మధ్య సమన్వయం పెంపొందించుకోవడంపై వాటర్‌షెడ్ పథకాల విజయాలు ఆధారపడి ఉంటాయి.**

దీనివల్ల ప్రణాళిక రూపొందించడం సులువు అవుతుంది.

- ఒక్కో వాటర్‌షెడ్ కిందకు వచ్చే రైతులందరినీ పిలిచి యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేయాలి.
- భూ యాజమాన్యాల వివరాలను ఆయా యూజర్ గ్రూపులకు అందించాలి.
- ఒక్కో గ్రూపు ఒక్కో ప్రతినిధిని ఎన్నుకోవాలి.
- వాటర్‌షెడ్ పరిధిలో ఉండే మెట్ట భూమి, సాగులో వున్న భూమి, సాగులో లేని ప్రైవేటు భూములను గుర్తించాలి.
- ఒక్కోరకం భూమికి ఒక్కో ప్రణాళికను ఏర్పాటు చేయాలి.
- ప్రణాళిక రూపొందించేటప్పుడు ప్రతి సభ్యుణ్ణి సంప్రదించి, వారి పాస్‌బుక్‌ను పరిశీలించి ప్రణాళికను రూపొందించాలి.
- ఒక్కో గ్రూపుకు 2 లేదా 3 రోజులు కేటాయించి విడివిడిగా ప్రణాళికలను రూపొందించాలి. అనంతరం అన్ని గ్రూపుల ప్రణాళికలను సభ్యులందరి సమక్షంలో చర్చకు పెట్టాలి. అవసరమైన నిధులను అంచనా వేయాలి. నిధుల కొరత ఉంటే సవరణకు ప్రతిపాదనలు చేయాలి.
- తుది నిర్ణయానికి 'గ్రామ సభ' ను సమావేశపర్చాలి.
- గ్రామసభ ఆమోదం లభించాక, ఆ ప్రతిపాదనలను గ్రామ పంచాయితీ వాటర్‌షెడ్ కమిటీలో మళ్లీ చర్చించాలి.

### యూజర్ గ్రూపుల ఏర్పాటు

వాటర్‌షెడ్ పథకాలపై ఆధారపడ్డ యూజర్స్ అని వ్యవహరిస్తారు. వారు భూమి స్వంతదారులైనా కావచ్చు లేదా భూమిలేని వారైనా కావచ్చు.

నీటిపారుదల యాజమాన్యంపై యూజర్ గ్రూప్స్‌కు సరైన అవగాహన, యాజమాన్యంలో అవి చురుకుగా పాలు పంచుకోవడం, మరియు ప్రనాళికల అమలు, యాజమాన్యం యూజర్ గ్రూపుల మధ్య సమన్వయం పెంపొందించుకోవడంపై వాటర్‌షెడ్ పథకాల విజయాలు ఆధారపడి ఉంటాయి.

### ఏర్పాటు పద్ధతులు

- వాటర్‌షెడ్ పథకం కోసం సేకరించిన 500 హెక్టారుల భూమిని 8 నుంచి 10 సబ్ వాటర్‌షెడ్‌లుగా విభజించాలి.
- సబ్ వాటర్‌షెడ్‌ల సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించాలి.
- భూ యాజమాన్య వివరాలను సేకరించాలి.
- రైతులందరినీ గ్రూపులుగా విభజించాలి. ఒక్కో గ్రూపునకు ఒక్కో సమన్వయ కర్తను గ్రూపు సభ్యులు ఎన్నుకుంటారు.

### యూజర్ గ్రూపులకు శిక్షణ

వాటర్‌షెడ్ పథకాలపై రైతుందరికీ అవగాహన కల్పించాలి. ఒక్కో యూజర్ గ్రూపు నుంచి 5 లేదా 6 గురిని ఎంపిక చేసి విజయవంతంగా నడిచే వాటర్‌షెడ్‌లను చూపించాలి. విజయపథంలో నడిచే వాటర్‌షెడ్ ప్రతినిధులతోనూ ఇతర స్వయం సహాయక సంఘ సభ్యులతోనూ చర్చలు జరపాలి. ■

# అధికార వికేంద్రీకరణ - మూడంచెల పంచాయతీరాజ్ ప్రభుత్వం

### పంచాయితీరాజ్ వ్యవస్థ

**మన దేశంలో వివిధ భాషలు, ఆచారాలు, వ్యవహారాలు ఉన్న ప్రజలు నివసిస్తున్నారు. పాతకాలంలో ఏవూరికావూరిలో ఎవరి అవసరాలను వారే తీర్చుకొనేవారు. వారందరిలో పారదర్శకత ఉండేది. రాను రాను ప్రజలలో ఆవిధమైన కట్టుబాటు పోయింది. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, గ్రామ స్వరాజ్యం ఏర్పడాలనే ఉద్ధేశ్యంతో మహాత్మాగాంధీ ఏగ్రామాన్ని ఆ గ్రామ ప్రజలే పరిపాలించుకోవాలని చెప్పారు. కనుకనే గ్రామ పంచాయతీలను స్థాపించారు. "ప్రజాస్వామ్యానికి గ్రామ స్వపరిపాలనే పునాది" మన ప్రజాస్వామ్యం ఈ క్రింది విధంగా ఉండాలని నిర్ణయించారు.**

### స్వపరిపాలన దిశగా పంచాయితీరాజ్ సంస్థలు

పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తూ పంచాయితీరాజ్ సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటివలన గ్రామీణాభివృద్ధి జరగటానికి, ప్రజల్లో గ్రామాలలో మార్పు తీసుకురావటానికి సాధనాలుగా ఉంటాయని, స్థానిక ప్రభుత్వాలతో ప్రజలు చురుగ్గా ఉత్సాహంగా పాల్గొంటారన్న ఉద్దేశంతో పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటుకు 1959 సం॥లో బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సులు చేసింది. ఆ సిఫార్సుల ప్రకారం పంచాయితీరాజ్ సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.

### ఈ సంస్థల వలన ఈ దిగువ ఉపయోగాలు ఉంటాయి.

- విభిన్న మతాలు, జాతులు, ఆచార వ్యవహారాలు, భాషలు, సంస్కృతులు ఉన్న మనలాంటి దేశాలలో ప్రజల అభిప్రాయాల ప్రకారం పరిపాలన జరుగుతుంది.
- మన జీవనానికి, పాలనకు మధ్య సంబంధాలు ఏర్పడతాయి.
- స్థానిక ప్రభుత్వాలలో నాయకులు అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి, కేంద్రస్థాయిలో ధీటైన నాయకులుగా తయారవటానికి స్థానిక నాయకత్వం మార్గదర్శకంగా ఉంటుంది.
- స్థానిక పాలనలో, పారదర్శకత, జవాబుదారీతనానికి, సామాజిక తనిఖీలకు అవకాశం ఏర్పడుతుంది.

1959 సంవత్సరంలో గ్రామంలో "పంచాయితీ" తాలూకాస్థాయిలో "సమితి" జిల్లా స్తాయిలో "జిల్లా పరిషత్"లుగా ఏర్పాటు చేశారు. తరువాత "సమితిస్థాయి" పరిధి ఎక్కువగా ఉండి ప్రజలు అవసరాలు తీరకపోవటం వలన సంస్కరణలు చేపట్టడము అనివార్యమైనది. ఈ సంస్థలను పటిష్టపరచడానికి రాష్ట్ర, కేంద్రస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. అందులో ముఖ్యమైనది అశోక్ మెహతా కమిటీ.

### ప్రజాస్వామ్య వికేంద్రీకరణ - మూడంచెల పంచాయతీరాజ్ ప్రభుత్వాలు

అశోక్ మెహతా కమిటీ సిఫార్సుల మేరకు 1986 సం॥రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మండల వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఇందులో మూడంచెల విధానాన్ని ఏర్పాటు చేశారు.

- జిల్లా ప్రజాపరిషత్
- మండల ప్రజాపరిషత్
- గ్రామ పంచాయితీ

### ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఎందుకు?




**కుటుంబం :** కుటుంబంలో సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు కుటుంబ స్థాయిలోనే కొన్ని పరిష్కారమౌతాయి.

**గ్రామపంచాయితీ :** గ్రామపంచాయితీ అంటే కొన్ని కుటుంబాలు / గ్రామాలు/ ఆవాసాల సముదాయం. కుటుంబ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు, తీసుకోలేని నిర్ణయాలు గ్రామస్థాయిలో

పరిష్కారమౌతాయి. అయితే రెండు

**మండల ప్రజా పరిషత్ :** రెండు గ్రామా పంచాయితీల పరిధిలోని విషయాలను మండల ప్రజాపరిషత్ చూస్తుంది.

**జిల్లా ప్రజాపరిషత్ :** రెండు మండల ప్రజాపరిషత్‌ల పరిధిలోని విషయాలను జిల్లా ప్రజాపరిషత్ చూస్తుంది.

**రాష్ట్ర ప్రభుత్వం :** అన్ని రాష్ట్ర ప్రభుత్వ అంశాలు కేంద్ర ప్రభుత్వ దృష్టికి వస్తాయి. అందుకే స్థానిక సమస్యల పరిష్కారానికి స్థానిక సంస్థలు ఏర్పడ్డాయి. స్థానిక సంస్థలు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులచే నిర్వహించబడతాయి.

1. ప్రత్యక్ష ఎంపిక పద్ధతి, 2. పరోక్ష ఎంపిక పద్ధతి

ప్రత్యక్ష ఎంపిక పద్ధతిలో ఓటర్లు నేరుగా తమ ప్రతినిధిని ఎంపిక చేసుకుంటారు. పరోక్ష ఎంపిక పద్ధతిలో ప్రజలు నేరుగా కాక, వారిచే ఎంపిక కాబడిన ప్రజాప్రతినిధుల ద్వారా ఎంపిక జరుగుతుంది.

**పంచాయితీరాజ్ సంస్థల ప్రతినిధుల ఎంపిక :**

| స్థానిక సంస్థలు | ప్రత్యక్ష ఎంపిక | పరోక్ష ఎంపిక |
|---|---|---|
| గ్రామ పంచాయతీ | సర్పంచ్ వార్డు సభ్యులు | ఉప సర్పంచ్ |
| మండల ప్రజాపరిషత్ | మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (యం.పి.టి.సి) | మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు |
| జిల్లా ప్రజాపరిషత్ | జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు (జడ్.పి.టి.సి) | జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు |

## వికేంద్రీకరణ ప్రాతిపదికలు

వికేంద్రీకరణ సక్రమంగా అమలు జరగాలంటే (4) అంశాల మీద ఆధారపడి వుంటుంది. అవి . 1. చట్టబద్ధత, 2. నిధులు, 3. సిబ్బంది 4. విధులు

1. వికేంద్రీకృత వ్యవస్థల ఏర్పాటు వాటికి చట్టపరమైన స్థాయిని కల్పించుట
2. సంస్థల బాధ్యతను నిర్వర్తించడానికి కావలసిన నిధులను ఏర్పాటు చేయుట
3. బాధ్యతలను నిర్వర్తించడానికి కావలసిన సిబ్బందిని సంస్థల ఆధీనములో వుంచుడం
4. స్థానిక స్వపరిపాలనా సంస్థలు చేయవలసిన విధులను స్పష్టంగా, నిర్దిష్టంగా పేర్కొనడం

## రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థలకు బదలాయించిన అంశాలు

73వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని అధికరణం 240 జి. 11వ షెడ్యూలు లోని 29 అంశాలను పంచాయితీరాజ్ సంస్థలు నిర్వహించాలని సూచించబడినది. 29 అంశాలు ఈ క్రింద వివరించబడింది.

1. వ్యవసాయం విస్తరణతో సహ
2. భూమి అభివృద్ధి, భూ సంస్కరణలు అమలు భూమి ఏకీకరణ, భూసారపరిరక్షణ
3. చిన్న తరహా సాగునీరు, నీటి నిర్వహణ వాటి అభివృద్ధి
4. పశు సంవర్ధన, పాడి పరిశ్రమను, కోళ్ళ పరిశ్రమ
5. మత్స్య పరిశ్రమ
6. సామాజిక అటవీ పెంపకం - తోటల పెంపకం
7. చిన్న తరహా అటవీ ఉత్పత్తులు
8. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలతో సహా చిన్న పరిశ్రమలు
9. ఖాదీ మరియు కుటీర పరిశ్రమ
10. గ్రామీణ గృహనిర్మాణం
11. త్రాగునీరు
12. ఇంధనము - పశుగ్రాసము
13. రోడ్ల కల్వర్టులు, వంతెనలు, జలమార్గాలు, ఇతర కమ్యూనికేషన్ విధానాలు
14. గ్రామీణ విద్యుదీకరణ - విద్యుచ్ఛక్తి పంపిణీతో సహా
15. సాంప్రదాయేతర ఇంధన వనరులు
16. దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు
17. ప్రాథమిక విద్య - సెకండరీ పాఠశాలతో సహా
18. సాంకేతిక శిక్షణ వృత్తిపరమైన విద్య
19. వయోజన విద్య - అనియత విద్య
20. గ్రంధాలయాలు
21. సాంస్కృతిక కార్యక్రమాలు
22. మార్కెట్లు - సేవలు
23. ఆసుపత్రులు - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డిస్పెన్సరీలతో సహా
24. కుటుంబ సంక్షేమం
25. స్త్రీ - శిశు అభివృద్ధి
26. సాంఘిక సంక్షేమం వికలాంగులతో సహా
27. బలహీనవర్గాల సంక్షేమం ముఖ్యంగా షె.కు.షె.తె సంక్షేమం
28. ప్రజాపంపిణీ వ్యవస్థ
29. సామాజిక ఆస్తుల నిర్వహణ

## ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ప్రభుత్వాలకు కొన్ని శాఖల క్రింద అధికారాలను బదలాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు మంజూరు అయ్యాయి.

| క్రమ సంఖ్య | ప్రభుత్వ శాఖ మరియు ప్రభుత్వ ఉత్తర్వుసంఖ్య తేదీతో | బదలాయించిబడిన అంశాలు |
|---|---|---|
| 1 | పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (గ్రామీణాభివృద్ధి శాఖ 3)<br>జి.ఓ.ఎమ్.ఎస్‌నెం. 571 తేది : 26.12.07 | ఎ) వాటర్‌షెడ్ కార్యక్రమాల అమలు<br>బి) జాతీయ ఉపాధి హామీ పథకం<br>సి) ఫించనుల పంపిణీ |
| 2 | వ్యవసాయ శాఖ & సహకార (ఎఫ్.పి-2) శాఖ<br>జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1 తేది : 01.01.08 | ఎ) భూమి మరియు నీటి సంరక్షణ - (వాటర్ షెడ్ అభివృద్ధి)<br>బి) విపత్తు యాజమాన్యం - ప్రకృతి వైపరిత్యాలు<br>సి) ప్రోత్సాహక బహుమతులు |
| 3 | పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్య శాఖ (ఎహెచ్.1)<br>జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 106 తేది : 31.12.07 | 1. పశువైద్య సంబంధిత సేవల ఏర్పాటు<br>2. పశుగ్రాస అభివృద్ధి<br>3. పశుగణ భీమా<br>4. ప్రకృతి వైపరీత్యాలలో పునరావాస చర్యలు<br>5. భవన నిర్మాణం, నిర్వహణ<br>6. ప్రభుత్వేతర పశుగణ క్షేత్రాలను నియంత్రించడం<br>7. జంతు పథశాలలు<br>8. ఋణ సౌకర్యం<br>9. రైతులకు సామర్థ్య పెంపుదల |
| 4 | పశు సంవర్ధక శాఖ, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ (ఫిష్. 1)<br>జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 105 తేది : 31.12.07 | ఎ) లబ్ధిదారుల ప్రధానమైన పథకములు<br>బి) మత్స్యకారుల సంక్షేమ పథకాల అమలు చెరువులు, రిజర్వాయర్లలో చేపలు పట్టు హక్కుల వేలములో వచ్చిన ఆదాయాన్ని క్రింది విధంగా విభజించడమైనది.<br>• గ్రామ పంచాయితీలకు - 3%<br>• నీటి వినియోగదారుల సంఘాలకు - 50%<br>• మత్స్యశాఖకు - 20% |
| 5 | పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ (ఆర్‌డబ్ల్యుఎస్ 1) జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 569<br>తేది : 22.01.07 | • గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ శాఖ వారి సహకారంతో గ్రామీణ నీటి సరఫరా పథకములు నిర్వహణ<br>• క్రొత్త త్రాగునీటి పథకాల కొరకు ప్రణాళికలు తయారు చేయుటలో పాల్గొనుట<br>• ఇంటి కనెక్షన్లు ప్రోత్సహించుట<br>• ఆరోగ్యము - పరిశుభ్రత మరియు రక్షిత త్రాగునీటిపై శిక్షణ కార్యక్రమాలు, సెమినార్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం.<br>• నీటి పరీక్షల నివేదికలను సమీక్షించి త్రాగునీటి నాణ్యతను పర్యవేక్షించుట<br>• సంపూర్ణ పారిశుద్ధ్యం యొక్క ప్రణాళికలు తయారు చేయుట, అమలు చేయుట మరియు పర్యవేక్షించుట. |
| 6 | పాఠశాల విద్యాశాఖ (ప్రోగ్రాం - 1)<br>జి.ఓ.ఎమ్.ఎస్.నెం.2 తేది : 03.01.08 | ఎ) ప్రతి గ్రామ పంచాయితీ నందు గ్రామ సర్పంచ్ అధ్యక్షునిగాను, ఒక మహిళ వార్డు సభ్యురాలు, షెడ్యూల్డ్ కులాలు / షెడ్యూల్డ్ తెగలు వెనుకబడిన తరగతులకు చెందిన ఇద్దరు వార్డు సభ్యులతో విద్యకు సంబంధించిన ఒక ఉపకమిటీని ఏర్పాటు చేయాలి. |

| | | |
|---|---|---|
| | | బి) ఈ విద్యా ఉపకమిటీ గ్రామపంచాయితీ పరిధిలో గల అన్ని పాఠశాలల పనితీరుని పర్యవేక్షించే అధికారం కలిగి ఉంటుంది. సిబ్బంది యొక్క రోజువారి హాజరు, పాఠశాలలో బోధించే విద్యా ప్రమాణాలు, పాఠశాల యందు గల భౌతిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందించే పదార్థాల నాణ్యత మొదలగు వాటిని పర్యవేక్షించే అధికారం కలిగి ఉంటుంది.<br>సి) గ్రామ పంచాయితీ నందు గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మరియు పాఠశాల యందు ఒకరు లేక ఇద్దరు సీనియర్ ఉపాధ్యాయులతో ప్రతీ శనిశారం (ఒకవేళ శనివారము సెలవు రోజయితే శుక్రవారం) ఈ విద్యా ఉపకమిటీ సమావేశం నిర్వహించి పాఠశాలలకు ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల నమోదు, గైర్హాజరు, డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరములు, పాఠశాలలకు అవసరమగు చిన్న చిన్న మరమ్మతులు, గ్రామ పంచాయితీ నుండి లేదా గ్రామ ప్రజల నుండి కోరవలసిన సహాయం తదితర సమస్యలను చర్చించవలెను.<br>డి) ఈ విద్యా ఉపకమీటికి పాఠశాల ఉపాధ్యాయుల హాజరును తనిఖీ చేసే అధికారంతో పాటు, పాఠశాల సక్రమ నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, విద్యా సంవత్సరం మొదలుకొని జూన్ ఆగస్టు వరకు జరిగే పాఠ్య పుస్తకాల పంపిణీ, పాఠశాలల యందు ఫర్నీచర్, పుస్తకాలు, లేబొరేటరీ పరికరాలు మొదలగునవి సక్రమంగా అమలు జరుగుతున్నవి లేనిది తనికీ చేసే అధికారం ఉంది. మధ్యాహ్న భోజన పథకం క్రింద అందజేయబడుతున్న ఆహారం యొక్క నాణ్యతను విద్యార్థుల నుండి అభిప్రాయ సేకరణ ద్వారా మాత్రమే చేపట్టాలి.<br>ఇ) ఈ ఉపకమిటీ పాఠశాల అభివృద్ధికి సంబంధించి ఏవేని మరమ్మత్తులు, అదనపు గదుల నూతన నిర్మాణాలు, ఫర్నీచర్ సరఫరా వంటి పనులను తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నవీ లేనిదీ సరిచూసుకొనవచ్చును, ఏవేని లోపాలను కనుగొన్నట్లయితే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళవలెను.<br>ఎఫ్) ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు లెక్కలు, సైన్స్, ఇంగ్లీషు సబ్జెక్టులలో ప్రత్యేక తరగతుల నిర్వహణకుగాను అవసరమైన లైటింగ్, అల్పాహారాలు మొదలగు ఏర్పాట్లను ఆ పాఠశాల పరిధిలోగల గ్రామ పంచాయితీల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలను ఈ విద్యా ఉపకమిటీ చేపట్టాలి. |
| 7 | ఆరోగ్య వైద్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ (ఎఫ్ 1) శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.324 తేది : 27.09.07 | • జాతీయ ఆరోగ్య మిషన్ మరియు ఇతర కార్యక్రమాల క్రింద వచ్చు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించుట & పర్యవేక్షించుట<br>• మందుల సరఫరా మరియు ఉపయోగము సమీక్షించుట<br>• గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కార్యకలాపాలను సమీక్షించుట మరియు పర్యవేక్షించుట<br>• అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకున్న చర్యలను సమీక్షించుట మరియు పర్యవేక్షించుట<br>• వైద్య, ఆరోగ్య సంస్థల నిర్మాణము, నిర్వహణ మరియు పరిసరాల పారిశుధ్ధ్యము సమీక్షించుట మరియు పర్యవేక్షించుట.<br>• జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు గ్రామపంచాయితీలు తమ తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యకలాపములను తమ స్వంతముగా భావించవలెను.<br>• పంచాయితీరాజ్ సంస్థలు రక్షిత త్రాగునీరు, ఆరోగ్యం, మరియు పారిశుధ్ధ్యం మొదలగు కార్యకలాపముల యాజమాన్యం స్వీకరించవలెను. |

| | | |
|---|---|---|
| 8 | సాంఘిక సంక్షేమ (ఎస్.డబ్ల్యు) శాఖ<br>జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 138 తేది : 24.12.07 | ఎ) వసతి గృహములందు విద్యార్థుల ప్రవేశము లను సమీక్షించి పర్యవేక్షించుట.<br>బి) పాఠశాల యూనిఫాంలు, పుస్తకములు మరియు ఇతర సామాగ్రి సరఫరా మరియు పంపిణీలను సమీక్షించుట మరియు పర్యవేక్షించుట<br>సి) కమ్యూనిటీ భవనములు మరియు అంబేద్కర్ విగ్రహాల నిర్మాణము<br>డి) పౌర హక్కుల రక్షణ మరియు అత్యాచార నివారణ చట్టాల గురించి అవగాహన కల్పించుట.<br>ఇ) కులాంతర వివాహాలను ప్రోత్సాహకాలు<br>ఎఫ్) వెట్టిచాకిరి మరియు బాలకార్మిక నిర్మూలనపై అవగాహన కల్పించుట |
| 9 | వెనుకబడిన తరగతుల సంక్షేమ (బి2) శాఖ<br>జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 35 తేది : 24.12.07 | ఎ) వసతి గృహాలకు మరమ్మత్తులు<br>బి) కులాంతర వివాహం చేసుకోనే వారికి ప్రోత్సాహం<br>సి) వసతిగృహములో విద్యార్థులను చేర్పించుట<br>డి) హాస్టల్‌లో ఉండే వారికి యూనిఫాం దుస్తులు<br>ఇ) ఆరోగ్యం మరియు పరిశుభ్రత |
| 10 | మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ<br>వికలాంగుల సంక్షేమ (జెజె) శాఖ<br>జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 41 తేది : 19.11.08 | 1. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధుల సర్వతోముఖాభివృద్ధి.<br>2. ఐసిడిఎస్, బాలిక శిశు సంరక్షణ పథకం, కిశోర శక్తి యోజన మున్నగునవి, ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టదగు ఇతర పథకాలతో కలుపుకొని మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధులకు సంబంధించిన అన్ని సంక్షేమ పథకాలను పర్యవేక్షించడం, సమీక్షించడం, సక్రమంగా అమలయ్యేటట్లు చూడడం.<br>3. మహిళ అభ్యుదయం, రాష్ట్ర హోంలు, ఎడబ్ల్యుసిలు, ఎడబ్ల్యుటిసిఎస్ మరియు ఎంఎల్‌టిసిలు, సర్వీసు హోంలు, చిల్డ్రన్ హోంలు, శిశువిహారాలు, శిశు గృహాలు, స్వధార్ షెల్టర్ హోంలు, ఓల్డ్‌ఏజ్ హోంలు మున్నగువాటితో కలుపుకొని సంస్థల పనితీరును పర్యవేక్షించి, సమీక్షించడం, వికలాంగుల సంక్షేమశాఖ క్రింద గల వికలాంగుల, వృద్ధుల, అంధుల హాస్టళ్ళు, హోంలు, నైవాసిక పాఠశాలలు, సహాయక గ్రాంటు పొందుతున్న ఎన్‌జిఓలు నుంచి సానుకూల వాతావరణాన్ని ప్రమాణాలను కల్పించి, తమ లక్ష్యాలను సాధించడానికి వీలుగా తగురీతిగా పనిచేయడం. |

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 10 అంశాలు పంచాయతీరాజ్ సంస్థలకు బదలాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆయా అంశాలకు సంబంధించిన అధికారులు సంబంధిత శాఖల అధీనంలోనే ఉన్నారు. కాని వారు పంచాయతీరాజ్ సంస్థలకు కొంతవరకు జవాబుదారులుగా ఉన్నారు అనే విషయాన్ని కేంద్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రీ వి. కిశోర్ చంద్రదేవ్ పార్లమెంట్‌లో 08-03-2013 తేదీన సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపియున్నారు.

**మన ప్రక్క రాష్ట్రాలైన**

| | |
|---|---|
| కర్ణాటకలో | 29 అంశాలను |
| కేరళలో | 29 అంశాలను |
| తమిళనాడులో | 29 అంశాలను |
| మహారాష్ట్రలో | 11 అంశాలను |
| ఒరిస్సాలో | 21 అంశాలను బదలాయించడం జరిగింది. |

మన రాష్ట్రంలో కూడా 29 అంశాలను పూర్తిగా పంచాయితీరాజ్ సంస్థలకు బదలీచేయడానికి కృషి చేసినట్లైయితే మన పంచాయితీరాజ్ సంస్థలు మరింతగా అభివృద్ధి చెందటంతో పాటు బలోపేతమై ప్రజలకు కావలసిన సౌకర్యాలను మరింత సమర్ధవంతంగా చేకూర్చే అవకాశం ఉంటుంది.

**సి.డి.పి.ఎ. - అపార్డు**

# ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సంస్థలు పి.ఆర్.ఐ. ప్రజా ప్రతినిధుల ధృక్పదం

**ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీ రాజ్ సంస్థలు ఐదు దశాబ్ధాలుపైగా పని చేస్తున్నాయి. ఈ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థలు ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి వాటి పనితీరును నాణ్యమైన పద్ధతులు సమాన సేవలు అందించి ప్రజలకు సర్వీసుల అందించుటలో మెరుగ్గా చేసి సామాజిక ప్రగతికి (Inclusive Growth of Society) కృషి చేయడం జరిగింది. జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చట్టంను 1991 ను ప్రభుత్వం ఆమోదించి 73వ రాజ్యాంగ సవరణ, 1992 ననుసరించి పనిచేయడం జరుగుతుంది. ఈ పి.ఆర్ చట్టం ద్వారా రాజ్యాంగ బద్ధమైన పాలనను అందించే విధంగా ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి ఎన్నికలు జరిపించడం, 1/3 రిజర్వేషన్లను మహిళలకు కల్పించడం, వెనుక బడిన తరగతుల అందరికి రిజర్వేషన్లు, రాష్ట్ర ఆర్థిక కమీషన్ ఏర్పాటు చేయడం, రాష్ట్రం ఎన్నికల కమీషన్‌ను ఏర్పాటు చేయడం జిల్లా ప్రణాళికలను సంఘాలను ఏర్పాటు చేయడం, సాంఘిక న్యాయం, ప్రణాళిక బద్ధమైన పాలనను సాగించడం, పి.ఆర్.ఐ. సంస్థల ఏర్పాటు, స్వయం ప్రభుత్వపాలన అందించే విధంగా సంస్థల పనిచేయడం సాంఘిక వర్గాల సాధికారితను లక్ష్యంగా పనిచేయడం జరుగుతుంది.**

వీటిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ స్థానిక సంస్థలను ప్రాముఖ్య మైనవిగా తీర్చిదిద్ది ఆంధ్రప్రదేశ్‌కు ప్రముఖ స్థానం కల్పించుట, రాష్ట్రంలో రాజకీయ స్థితిని అన్ని సాంఘిక వర్గాలకు భాగస్వామ్యం కల్పించి చట్ట బద్ధంగా వ్యవహరించడం జరిగింది. పి.ఆర్.ఐ. సంస్థలు సాపేక్షికంగా పనిచేస్తూ ప్రజల ఆశయాలను సాధించెందుకు కృషి సల్పుతున్నాయి.

ఈ నేపథ్యంలో వివిధ అంశాలు ఎన్నికైన ప్రతినిధులకి సరియైన అధికారాలు ఇవ్వక పోవడం, నిధులు సమకూర్చక పోవడం వలన, వికేంద్రీకరణలో రాజ్యాంగ పరంగా పనిచేయక ఎన్నోక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.

పి.ఆర్.ఐ. సంస్థలు స్థానిక స్వయం ప్రతి పత్తి కలిగిన సంస్థల వలె పనిచేయక పోవడం, సాంఘిక వర్గాలకు సాధికారిత కల్పించక పోవడం అనేది పలు అంశాల మీద ఆధార పడి ఉంది. వారు పలు రుగ్మతలను అధికారాల విభజనలో స్పష్టత లేకపోవడం, సంస్థలు విధులు విభజించకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ సంస్థలను స్వతంత్రంగా పనిచేయించక పోవడం, వికేంద్రీకరణ ద్వారా అధికారాలు, విధులు లేకపోవడం, తగిన విధులు, ఆర్థిక వనరులును ఇతర సంస్థలకు కూడ కేటాయించడం ఉదా: స్వయ సహాయక బృందాలు ఇవి అన్ని పంచాయితీరాజ్ వ్యవస్థ గొడుగు క్రింద పనిచేస్తూ పంచాయితీ సంస్థలతో సరియైన సమన్వయ లేకుండ పనిచేస్తున్నాయి. ఇవి అన్నీ కూడా పాలన సంబంధమైన లోపాలతో తమ సొంత అజెండాతో పి.ఆర్ సంస్థలను అధిగమంచి తమ తరహాలో పనిచేస్తుంటాయి. ఇవేగాక పంచాయతీ సంస్థలు పితృస్వామికంగా వచ్చే వారసత్వపు నీడలలోను, కులతత్వంతో ఆధిపత్యంతో పని చేస్తున్నాయి. ఆర్థిక, సాంఘిక బలంలేక, సాంఘిక వర్గాల్లో తమ హక్కులను పరిరక్షించుకొనలేక పోతున్నారు. ఈ వర్గాల పాలనా వికేంద్రీకరణలో పాల్గొనలేవు. పి.ఆర్.ఐ సంస్థలు విధులను నెరవేర్చేవి భావిస్తుంటారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, గిరిజన ప్రాంతాలను పట్టించుకొనకపోవడం, (1996 పీసా చట్టంను గతంలో సరిగ్గా అమలు చేయకపోవడం, పంచాయితీ సంస్థల పనితీరును బలహీన పరుస్తున్నాయి.

### ఆంధ్రప్రదేశ్‌లో పి.ఆర్.ఐ ల నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టంను ననుసరించి 1994 గ్రామపంచాయితీ, మండల పంచాయితీ, జిల్లా పరిషత్‌లు మోడల్ 73ల విధానంను కలిగి ఉంది.

**1. గ్రామ పంచాయితీ**

జి.పి. Andhra Pradesh Gram Panchayat,1964 చట్టం ప్రకారం గ్రామ పరిపాలనను గ్రామ పంచాయితీలు నిర్వహిస్తున్నాయి. వీటికి గ్రామ పంచాయితీలకు కమీషనరు, ప్రభుత్వం తరుపున ఎప్పటికప్పుడు సుత్రాలను విడుదల చేస్తు గ్రామ రెవెన్యూను నడిపిస్తుంటుంది. గ్రామపాలన అంత పిఆర్ చట్ట ప్రకారం నడుస్తుంటుంది. మరియు మండల పరిషత్ సూచన మేరకు కార్యక్రమాలను చేపడుతుంది. గ్రామపంచాయితీలో వార్డు సభ్యులు, సర్పంచులు వీరు ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోబడినవారు. ఉప సర్పంచు వార్డు సభ్యుల చేత ఎన్నుకోబడతారు.

**2. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం.**

మండల పరిషత్‌కు ఎన్నుకోబడిన సభ్యులు క్లాజ్ (1) సబ్‌క్లాజ్ సెక్షన్ 149 ప్రకారం కమీషనర్ పంచాయితీరాజ్ ఎన్ని మండలాలనైన జిల్లాను విభజించ వచ్చును దానికి జనాభా ప్రాతిపధికన పనిచేయుటకు వీలుగా విభజన జరుగుతుంది. జనాభా 3వేల నుండి 4000 వేల ఓటర్లుకు ఒక ఎంపిపి సభ్యుడుంటారు. అలాంటి సభ్యులను రాష్ట్ర ఎన్నికల కమీషన్ గుర్తించబడుతుంది.

ప్రతి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడును ఆ ప్రాంత ఓటర్లచే ఎన్నుకోబడుతాడు. ఆస్థానిక ఎమ్ఎల్ఏ. కూడా ఆ మండల సభ్యుడిగా ఉంటారు. ఎమ్ఎల్సి ఆ మండలంలో నివసించే వ్యక్తి అయితే సభ్యుడుగా ఉంటారు. మరోక కో ఆప్టెడ్ మైనారిటీ సభ్యుడు కూడా ఉంటాడు. మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కూడా ఓటర్లచే ఎన్నుకోబడతారు.

**3. జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం.**

ఈ జిల్లా పరిషత్ ప్రాదేశిక వర్గ సభ్యుడికి 177 వ సెక్షన్ ప్రకారం రాష్ట్ర ఎన్నికల కమీషన్ గుర్తించబడి ఎన్నికలు నిర్వహించ బడతాయి. జెడ్‌పిటిసి సభ్యుడు - ఒక సభ్యుడు ప్రతి ప్రాదేశిక ప్రాంత సభ్యుడుగా ఓటర్లచే ఎన్నుకొనబడతాడు. వీరికి ఎమ్ఎల్ఏ, ఎమ్ఎల్సి ఆ ప్రాంతానికి చెందిన వారుంటారు. ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులు మైనార్టీల నుండి, ఎం.పిపి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సభ్యులు గా ఉంటారు.

**4. పాలన సమన్వయం (లింకేజ్)**

ఇతర రాష్ట్రాలవలెకాక ఆంధ్రప్రదేశ్ సంచాయితీరాజ్ వ్యవస్థ లింకేజ్‌ను కలిగి ఉంది. సభ్యులు / సర్పంచులు గ్రామపంచాయితీ వారు మండల ప్రజాపరిషత్‌లో సభ్యులుకారు, అదే విధంగా మండల ప్రజా పరిషత్ సభ్యులు జిల్లా పరిషత్ లో సభ్యులుకారు. ఈ స్థితి వలన క్రింది స్థాయిలోని గ్రామపంచాయితీ సర్పంచులు, సభ్యులు, మండల అధ్యక్షులు, సభ్యులు కూడా తమ సమస్యలను ఉన్నతస్థాయి సభల్లో నివేదించుకొనుటకు అవకాశం లేదు. 1986కు ముందు పంచాయతీ వ్యవస్థ ఆర్గానిక్ లింక్ ఉండేది పనులు త్వరితంగా జరిగేవి.

ఆనాటి ప్రభుత్వం 334 పంచాయితీ సమితులను రద్దు చేసింది. ఆ స్థానంలో మద్యస్థ వ్యవస్థలైన మండల ప్రజాపరిషత్‌లను 1104 సృష్టించింది (ప్రస్తుతము 1096 మండల ప్రజా పరిషత్‌లు కలవు). మండల ప్రాదేశిక నియోజకులను ఏర్పాటు చేసింది. అదే రీతిలో జిల్లా పరిషత్ ప్రాయోజన వర్గాన్ని కూడా సృష్టించింది. నేడు జిపి అధ్యక్షులు, ఎం.పి. అధ్యక్షులు సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులు.

## ప్రస్తుత అధ్యయనం

పంచాయతీ రాజ్ సంస్థలలో పని చేయు వారు విషయాలను పరిశీలించి ఏ విధంగా పనిచేయుచున్నాయని అధ్యయనంలో - ఆశించే ఫలితాలు, సాధించి సత్ఫలితాలు మధ్య అగాధం/తార తమ్యం బయటికి వస్తుంది. అందులో స్థానిక సంస్థల బలం, బలహీనతలను గూర్చి విశదమవుతుంది. ఈ అధ్యయనం ఎన్నికైన ప్రతినిధుల అభిప్రాయాలను ఆధారంగా చేసుకొన్నవి - వీరు ఏఎమ్ఆర్-అపార్డ్ కు శిక్షణ నిమిత్తం వచ్చినవారు. ఏ విధంగా పి.ఆర్ సంస్థలు పనిచేయాలను కొంటున్నారనే డేటాకు సేకరించి, వారితో మమేకమై చర్చించిన అంశాలను అధ్యయన పద్ధతుల ప్రాకారం పొందు పరచడం జరిగింది.

ఈ పేపరు నందు రెండు విభాగాలున్నాయి. ఒక భాగంలో ఎన్నికైన ప్రతినిధులు పిఆర్ఐ సంస్థలతో అనుభవం. ఆ అనుభవాలను క్రోడికరించి ఒకనివేధికను డాక్యుమెంటరీ పత్రిరూపంలో చూపడం జరిగింది.

## I

ఆంధ్రప్రదేశ్‌లోని మండల, జిల్లా పరిషత్ సభ్యుల లోతైన భావనలు అభిప్రాయాలు.

మండల,జిల్లా పరిషత్ ఎన్నికైన ప్రతినిధుల నుండి సేకరించిన అభిప్రాయాలను ఆధారంగా కోర్సు విషయాలు వారి విధులు ఆంధ్రప్రదేశ్ పిఆర్ శాఖలో ఏ విధంగా ఉన్నాయనేది విశదమైంది.

వాటిలో గ్రామాభివృద్ధిలో ఎన్నికైన అభ్యర్థుల అభిప్రాయాలు భిన్నమైనవిగా ఉన్నాయి. వారి ప్రాంతం, సాంఘిక గ్రూపును గ్రామాభివృద్ధిలో ప్రతిబింప చేస్తున్నాయి. ఒక అభిప్రాయం

- గ్రామాలకు ప్రాధమిక సౌకర్యాలు, సేవలను టార్గెట్ గ్రూపుల వారికి అందచేయులాగున చూడాలి. ఆ సమయంలో బలహీన వర్గాలను టార్గెట్ గా తీసుకోవాలి. ఈ సమయంలో వారి హాక్కులను, సామాజిక వర్గాల విషయాలను మినహించుతూ - అవసరాలను అధికారుల వద్ద ఉన్నత స్థాయిలో ప్రతిబింబించడం లేదు. ఆ బలహీనవర్గాల సమస్యలను పరిష్కరించుటలో అధికారులు శ్రద్ధ చూపడం లేదు. కనుక సంబంధిత అధికారులను అభివృద్ధి కార్యక్రమాల పట్ల బాధ్యత వహించే విధంగా చేయాలి. ఈ విషయాలు చర్యలు గా ప్రతి ఒక్కరిగా అభివృద్ధి ఫలాలు అందే విధంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధి ప్రజలలో కలగ చేయాలి, వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, వారి హక్కులను పరిరక్షించాలి. ఆయా ప్రాంత అధికారులను వెనుకబాటు తనం పోయే విధంగా కృషి చేయాలని పిఆర్ఐ ఎన్నుకోబడిన ప్రతినిధులు ఏఎంఆర్-అపార్డ్‌కు వచ్చిన వారు వ్యక్తం చేయడం జరిగింది.

## II

పంచాయితీ సంస్థలు తమ అభిప్రాయాలను మలుచుకోవచ్చు. కాని ఎన్నుకొబడిన ప్రతినిధులకు తగిన అవకాశాలు, పరిస్థితులు

అనుకూలత, తమ విధులను నిర్వహించేందుకు తగిన వసతులు లేవు. స్వతంత్రత కూడాలేదని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు.

- **పంచాయితీరాజ్ సంస్థలలో ఎన్నికైన జెడ్‌పిటిసి, ఎంపిటిసి ల గుర్తింపు సమస్య :** APPR Act 1994 చట్టం ప్రకారం ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు 1994 చట్టంలోని అధికారాలు, విధులతో పనిచేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నొసగింది. వారు వివిధ శాఖలకు కేటాయించిన నిధులు, వనరులను ఆయా ప్రాంతాలు, సాంఘిక గ్రూపులను అభివృద్ధి చేయుటకు తగిన పథకాలను అభివృద్ధిని ముఖ్యంగా భూమిని కేటాయించాలి. ఎంపిటిసి, జెడ్‌పిటిలకు పి.ఆర్.ఐ చట్టంలోనే గుర్తింపు లేదని వాపోయారు వారి అధికారాలు, విధులును ప్రక్కనుంచితే గుర్తింపు దరొకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జెడ్‌పిటిసి కూడా తమ కంటు ఒక ఆఫీసుగాని, పని చేయు స్థలం కాని లేదన్నారు. మండల పరిషత్ లోను, గ్రామ పంచాయితీలలో కూడా ఇలానే ఉందన్నారు. చివరకు ఆగస్టు 15, 26 జనవరికి కార్యక్రమం జరిపితే పిఆర్‌ఐ ప్రొటోకోల్‌కు విరుద్ధం అంటున్నారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసి ల పోసిషన్‌ను రాజకీయంగా ఎదగని నిరుద్యోగులైన వారిని భర్తీ చేసే కార్యక్రమం అంటున్నారు. జెడ్‌పిటిసి / ఎంపిటిసి సభ్యులు అటు ఇటు కాని మధ్యస్థ కొజ్జా వర్గం అని అభివర్ణించాడు. ఒక జెడ్.పి.టి.సి. సభ్యుడు ఈ విధంగా అభివర్ణించాడు "జెడ్.పి.టి.సి./ ఎమ్.పి.టి.సి. సభ్యులు ఆడ, మగా కాని మధ్యస్థ వర్గం".
- **ఎన్నికైన ప్రతినిధులు ఎంఎల్ఏ, ఎం.పిలు :** ఎం.పి, ఎం.ఎల్ఏ ఆయా ప్రాంతాల గ్రాపంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో ప్రాతినిథ్యం వహిస్తున్న, సమావేశలకు హాజరై నిర్ణయాలను చేయడం జరుగుతుంటుంది. దాని వలన ఎంపిటిసి, జెడ్‌పిటిసి ప్రాముఖ్యత ఉండలేదంటున్నారు. చాలాసార్లు ఎంఎల్ఏ మీటింగ్ హైజాక్ చేసి ఆయా సభ్యులను మాట్లాడకుండా చేయడం జరుగుతుంది. పార్టీల ప్రతినిధుల నోరునొక్కేసి మాట్లాడకుండా అడ్డుపడుతుంటారు. మండల పరిషత్ అధ్యక్షుడు గాని, జిల్లా పరషత్ అధ్యక్షుడు గాని డమ్మీగా ఏమి చేయలేని స్థితిని దిగ జార్చడం జరుగుతుంది. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమాల అమలులో జెడ్‌పిటిసి ఫండ్స్, 15% ఆయనకు తెలియకుండ ఎంఎల్ఏలు కేటాయించడం జరిగింది. రాజకీయ సమన్వయంతో ఒకే పార్టీ ఆధిపత్యం నడుస్తుంటుంది మిగతావారు డమ్మీలు గా పనిచేయవలె. ఇందుకు కారణాలు

  1. జెడ్‌పిటిసి / ఎంపిటిసి ఎంఎల్ఏ, ఎంపి మద్ధత్తుతో గెలిచిన వారై ఉండడం.
  2. ఎంపి/ఎంపిలు జెడ్‌పిటిసి/ఎంపిటిసి లు ఒకే పార్టీ అయితే వారి మధ్య సత్సంబంధాలుంటాయి.
  3. జెడ్‌పిటిసి/ఎంపిటిసిలు ఆర్థిక సహాయం నిమిత్తం ఎంపిఎల్ఏడి ఎంఎల్ఏ, ఎల్ఏడి మీద ఆధార పడి పనిచేయడం
  4. పి.ఆర్.ఐ. ప్రతినిధులు, ఎంఎల్ఏ / ఎపిల మధ్య పలు విబేధాలుండుట వలన కలిసి కట్టుగా పనిచేయక పోవడం
  5. అందరు ఉన్నత కూలాలకు ప్రాతి నిథ్యం వహించడం వలన మధ్య - దిగువ తరగతి వాళ్ళు తక్కువ కులం వారు ఎంఎల్ఏ / ఎంపిల ముందు మాట్లాడలేక పోవడం జరుగుతుంది.

ఈ కారణాల వలన పిఆర్ఐ సంస్థలో ఎంపి/ఎంఎల్ఏ సభ్యులుగా చేయడం తగదని అంటారు. వారు అసెంబ్లీ, పార్లమెంటు అంశాల మీదనే ఉండాలి. ఎంపి/ఎంఎల్ఏ లు హాజరగుట వలన ముఖ్య అంశాలు చర్చించి, స్థానిక ప్రాంతీయ అంశాలు వెనకకు పోవడం జరుగుతుంది.

- **జిల్లా అభివృద్ధి రివ్యూకమిటీ మరియు పిఆర్ఐ సాధికారికత వర్గాల సంస్థలు :** జిల్లా అభివృద్ధి సంఘం (డిడిఆర్‌సి) కి ఆ ప్రాంతానికి చెందిన రాష్ట్ర సభ్యులై ఉంటారు. వారే జిల్లా నిధిని ఏర్పాటు చేసి ఎంపి లాడ్స్/ ఎంఎల్ఏ లాడ్స్ ఆ ప్రాంతాల జెడ్‌పిటిసిలను ఇన్‌చార్జీలు గా చేసి పనిచేయిస్తారు. కాని ఇది 1994 ఏపిపిఆర్ చట్టంకు విరుద్ధం, కొంతమంది జెడ్‌పిటిసి సభ్యులు డిడిఆర్‌సి కెళ్ళి జిల్లా ప్రజాపరిషత్‌నందుండ చూడాలంటారు. Dist Planing Committee (DPC) లలో పనిచేయాలి. ప్రభుత్వం జిల్లా అధికారులకు బలపరచి ఎంపి/ఎంఎల్ఏ ల అధికారాలు తగ్గించాలి.
- **పిఆర్ఐ :** గ్రామ పంచాయితీ, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ స్థానిక సంస్థల్లో అధికార విభజనలో స్పష్టత లేదు. మూడంచెల పంచాయితీ రాజ్ సంస్థలో అధికార విభజన మీద అవగాహన లేదు. ఉదాహరణకి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణి వ్యవస్థలో జెడ్.పి.టి.సి.లకి పర్యవేక్షణ అధికారాలు ఇచ్చినట్టె ఇచ్చి తిరిగి ఉపసంహరించుకోవడం జరిగింది. అలాగే జిల్లా పరిషత్‌లో అధికారులైన జిల్లా పంచాయతీ అధికారి మరియు డి.ఎల్.పి.ఒ. లు నేరుగా గ్రామ పంచాయితీలకే ఆదేశాలు జారీ చేయుచున్నారు. మండల పరిషత్‌ను విస్మరిస్తున్నారు.
- **ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు ప్రతేక నిధులు ఏర్పాటు చేయుట :** టీ సభ్యులు 'జిల్లా ఫండ్' ను సృష్టించి అమలు చేయాలని ఇది ఎంపి/ఎంఎల్ఏ లకు అభివృద్ధి లింకు పెట్టాలి. ఆ ఫండ్ మీద జెడ్‌పిటిసి లకే అధికారం ఉండేలా చూడాలి సభ్యులకు ఎంపిపి/ జెడ్‌పిటిసి ల మీద నియంత్రణ ఉండాలి. జిల్లా పరిషత్ ఆఫీసర్ డిపిఓలు గ్రామ పంచాయితీలకు వారి అధికారులు అమలుచేసే స్థితిని కలిగించాలి. వారు జెడ్‌పి వర్కింగ్ కమిటీ కాకపోయిన పాల్గొనడం ద్వారా తమ అధికారాలను పొందలేక పోతామన్నారు.
- **జనరల్ బాడీమీటింగ్ :** 1994 పిఆర్ చట్టం ప్రకారం ప్రతినెల ఒక సారిఆయా అభివృద్ధి విషయాల మీద చర్చ జరిపెందు సమావేశంను ఏర్పాటు చేయాలి. సాధారణ సభ 3/4 సార్లు జరిపి అభివృద్ధి వృది పథకాలు మీద చర్చ జరపాలి, కేవలం ఆవిషయాలు చదివి వినిపించడం చేయరాదు. మహిళలు, ఎసి/ఎస్‌టి ల విషయాలను గూర్చి సాధరణ సభలో చర్చలే జరుగవు. 3/4 సార్లు సమావేశం జరిపి చర్చించాలని సూచించిన కూడ అట్లాజరుగుట లేదు.
- **స్టాండింగ్ కమిటీ & జనరల్ బాడీ మీటింగులు :** స్టాండింగ్ కమిటీలో

చేసిన నిర్ణయాలు జనరల్ బోడిలో ఆమోదింపచేయాలి. సాధారణంగా సిఇఓ నిర్ణయాలను చర్చలేకుండానే చదివి వినిపించి ఆమోదింప చేయడం జరుగుతుంది. ఛైర్మన్ వాటిని చదివి ఆర్తిలేక పోయిన ఆమోదించినట్లు ప్రకటిస్తారు. స్టాండింగ్ కమిటీలు చర్చించెందుకు ఏర్పాటు చేయబడినవి. అయినా అట్లా ఏమి జరుగదు. కేవలం మీటింగ్‌లు జరిపాయనే స్థితిలో జరుపుతారు, ఆమోదించుతారు.

- **పి.ఆర్.ఐ కి రాష్ట్రం బదలాయించే అంశాలు** : 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం 29 విషయాలను పిఆర్ఐ సంస్థలకు బదలాయించాలి. స్వయం సహాయక బృందాలుగా పనిచేయాలి. ఇప్పటివరకు కేవలం 10 విషయాలను మాత్రమే బదలాయించారు. (31.12.2013) అందువలన స్వయప్రాంతాల సంస్థలు సమర్ధ వంతంగా పనిచేయడం లేదు. కనుక విషయాలను బదలాయించి సమర్ధవంతంగా పిఆర్ఐ సంస్థలు పనిచేయునట్లు, అందుకు తగిన ఆర్థిక నిధులను విడుదల చేయాలని కోరుతున్నారు.
- **పార్టీల పరమైన పిఆర్ఐ ప్రాతినిధ్యం** : ఎంపిటిసి/జెడ్‌పిటిసి సభ్యులు పార్టీ పరంగా పోటీ చేసి ఆలైన్‌లో పనిచేస్తున్నారు. కనుక అధికార పార్టీ వారి పనులు వేగ వంతంగా జరుగటం మిగతా వారి నిర్లక్ష్యం చేస్తున్నారు. కనుక రాజీనామ చేయడం మంచి పనులు చేయలేనప్పుడు అనే స్థితికి వచ్చారు.
- సభ్యుల సహకారంతో పిఆర్ఐ సంస్థలను బలోపేతం చేయాలి మండల, జిల్లా పరిషత్‌లలో కో-ఆప్షన్ సభ్యులు జనరల్ బాడీకి హాజరై వారి సమస్యలు పరిష్కరించుకొను విధంగా చూడాలి. మైనారిటీ సభ్యులకు తగిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదని చెబుతున్నారు. వారు నిధులను అడుక్కొవలసివస్తుందని అంటారు.
- ఆర్థిక స్వావలంబంను అధికం చేసి నిధులు కేటాయించాలి. జెడ్‌పిటిసి/ఎంపిటిసి సభ్యులకు తగిన ఆర్థిక నిధులు కేటాయించి పథకాలను అమలు చేయులాగున చూడాలని అంటున్నారు. పిఆర్ఐ లకు నిధులు లేకపోవడం అనేది తలలేని మానవ శరీరంగా పరిగణించవచ్చునంటారు.

## పంచాయితీ రాజ్ సంస్థలను కార్యోన్ముకులను చేయాలంటే

ఈ పంచాయితీరాజ్ సంస్థలను బలోపేతం చేసేందుకు ఏఎంఆర్-అపార్డ్ అపార్డ్ సంస్థ కొన్ని విధాన నిర్ణయాలను సూచించింది.

- 1994 నుండి అమలు చేయుచున్న పిఆర్ఐ చట్టాన్ని సమీక్షించాలి
- పిఆర్ఐ సంస్థలకు 29 విషయాలను బదలీచేయాలి.
- ఎంపిపి & ఛైర్మన్ లు ప్రత్యక్షంగా ప్రజల చేత ఎన్నుకొనబడాలి.
- పిఆర్ఐ సంస్థల మధ్య సమన్వయంను బలపరచి, జిపి, ఎంపి, జెడ్‌పిలు సహకారంతో పనిచేయాలి.
- విషయాల మీద తప్పని చర్యలు జనరల్ బాడీ మీటింగ్‌లో జరపాలి.
- ఎంఎల్ఏ/ఎంపి లు పిఆర్ఐ సంస్థలలో సభ్యులుగా వ్యవహారించ నక్కర్లేదు.
- గ్రామ పంచాయితీలలో జెడ్‌పిటిసి లను కూడ పాల్గొనులాగు చేయవలెను.
- జెడ్‌పిటిసి/ఎంపిటిసి కి పోటీ చేసేవారు ఎస్ఎస్‌సి కనీస చదువు ఉండాలి.
- ఎంపిడిఓ, పంచాయతీ సెక్రటరీలు జెడ్‌పిటిసి/ఎంపిటిసి కి బాధ్యత వహించవలెను, తగిన సమాచారంను అందచేయాలి.
- రెగ్యులర్ పిఆర్ఐ నిధులు ఆడిట్ చేసి సార్ధకత, అకౌంటబిలిటీ పంచాలి.
- పిఆర్ఐ క్రింద పిడిఎస్ పనిచేసేట్లు చూడాలి.
- అభివృద్ధినిధిని జెడ్‌పిటిసి లను కూడా సభ్యులను చేయాలి
- జిల్లా ప్రణాళికలను బలోపేతం కావాలి
- జెడ్‌పిటిసి/ఎంపిటిసి లకు సెక్రటేరియట్ సహాయనందించాలి
- పన్నులు రెగ్యులర్‌గా వసూలు చేయాలి.
- జెడ్‌పిటిసి/ఎంపిటిసిలకు అత్యవసర నిధులను ప్రజావసరాలను తీర్చెందుకు ఏర్పాటు చేయాలి.
- ఎం.పి.డి.ఒ. లను, పంచాయితీ సెక్రటరీలను జెడ్.పి.టి.సి. లకు, ఎం.పి.టి.సి. లకు సమాచారం యిచ్చుటలో బాధ్యులుగా చేయాలి.
- అధికారులకు అనధికారులకు కలిసి శిక్షణ ఇవ్వాలి.
- ఎన్నికైన బి.సి, ఎస్.సి ఎస్.టీ ప్రతినిధుల హాక్కులను బాధ్యతల నెరవేర్చు లాగున ప్రోత్సహించాలి.

ఈ అంశాలన్నింటిని స్థానిక స్థాయిలో అమలు చేయుటకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయుచున్నది. పిఆర్ఐ సంస్థలను పునఃనిర్మించి మరింత బాధ్యతాయుతంగా పనిచేయునట్లు చేయాలి. వారిచ్చిన అభిప్రాయాలు పిఆర్ఐ సంస్థల అధికారాలు, నిధులు, లింకేజులను గురించె ఎక్కువుగా ఉన్నాయి. ఎంపి/ఎంఎల్ఏలకు సభ్యులుగా కాకుండా జిల్లా ప్రణాళికలను బలోపేతం చేయాలి. ఎంపిటిసి/జెడ్‌పిటిసి లకు కనీస విద్యార్హతలను సూచించాలి దాని ద్వారా పనితనం పెరిగేందుకు ఆస్కారం కలదు.

ఈ అధ్యయనం జరిగిన నాటి నుండి నేటికి కొన్ని మార్పులు రావడం జరిగింది. ముఖ్యముగా ఆర్.జి.పి.ఎస్.ఎ. నందు పొందుపరిచిన అంశాలు అయిన సామార్థ్యాల పెంపుదల, అవస్థాపనా దూరవిద్యా విధానము మొదలగునవి పి.ఆర్.ఐ. సంస్థలు బలోపేతం అగుటకు తోడ్పడుతాయి. ఆంధ్రప్రదేశ్ నందు ఉన్న ప్రధానమైన శిక్షణా సంస్థ, ఎ.ఎం.ఆర్. అపార్డు, సి.డి.పి.ఎ. విభాగం పి.ఆర్.ఐ. సంస్థల బలోపేతానికి సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు అమలు పరుచుటకు కృషి చేయుచున్నది.

**ప్రొ. ఆర్. సూర్యనారాయణరెడ్డి**, హెడ్, సి.డి.పి.ఎ.
**(ఇన్‌పుట్స్ శ్రీమతి రావు, డా॥ బలరామ్, డా॥ నాగేశ్వరరావు, లింబ గిరి స్వామి)**

# మండల పరిషత్ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ




**మండల పరిషత్ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో యం.పి.టి.సి. ల పాత్ర చాలా కీలకం కాబట్టి దీనికి సంబంధించిన నియమాలు తెలుసుకుంటే ఆర్థిక వనరులను మరింత సమర్ధవంతంగా వినియోగించు కోవడానికి వీలుపడుతుంది. ఆర్థిక నిర్వహణ వ్యవహారాలలో యం.పి.టి.సి.ల పాత్ర ఈ క్రింది విషయాలలో ఉంటుంది.**

- మండల పరిషత్ బడ్జెట్‌ను ఆమోదించడం.
- మండల పరిషత్ ఖర్చులను పరిశీలించి ఆమోదించడం.
- సాంవత్సరిక లెక్కలను ఆమోదించడం.
- మండల పరిషత్ ఆడిట్ రిపోర్టును పరిశీలించడం.
- ఆడిట్ రిపోర్టుపై అభ్యంతరాలకు సమాధానాలు పరిశీలించి వాటిని ఆమోదించాలి.

### ప్రధానాంశాలు

1. **మండల పరిషత్ ఆర్థిక వనరులు:**
   - మండల పరిషత్ ఆర్థిక సంఘం
   - మండల పరిషత్ ఆర్థిక వనరులు
   - ఆర్థిక వనరుల వివరణ పట్టిక
2. **మండల పరిషత్ వ్యయాల నియమాలు:**
   - మండల పరిషత్ వ్యయాలు
   - రిజిష్టర్ల నిర్వహణ
   - కొనుగోళ్ళు, నియమాలు
   - బడ్జెట్
   - ఆడిట్
3. **పనులు:**
   - పనులు చేసే విధానము
   - ప్రజా అంచనాలు
4. **అధికారులు ప్రజాప్రతినిధులు:**
   - అధికారులు ప్రజాప్రతినిధులు మధ్య పరస్పర సహకారము

### సెషన్ ప్లాన్

- **అంశం:** మండల పరిషత్- ఆర్థిక వనరులు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ
- **వ్యవధి :** 180 నిముషాలు
- **సెషన్ గమ్యం:** మండల పరిషత్ ఆర్థిక వ్యవహారాలను అర్థం చేసుకోవడం.
- **లక్ష్యం :**
  > రాష్ట్ర ఆర్థిక సంఘం పాత్రను చర్చించడం.
  > మండల పరిషత్ ఆర్థిక వనరులను గుర్తించగలగడం.
  > మండల పరిషత్ వ్యయాలు, నియమాలు, కొనుగోళ్ళ నియమాలు వివరించగలగడం.

> మండల పరిషత్ బడ్జెట్ ప్రాధాన్యాన్ని గుర్తించగలగడం.

> మండల పరిషత్ ఆడిట్ పాత్రను చర్చించగలగడం.

> మండల పరిషత్ పనులు చేసే ప్రక్రియను వివరించగలగడం.

> అధికారులు ప్రజాప్రతినిధులు మధ్య సత్సంబంధాల అవసరాన్ని గుర్తించగలగడం.

**ఇ. శిక్షణాంశాలు-పద్ధతి**

| వ. నెం. | శిక్షణాంశం | వ్యవధి ని॥లలో | శిక్షణ ఉపకరణాలు | శిక్షణా పద్ధతి |
|---|---|---|---|---|
| 1. | రాష్ట్ర ఆర్థిక సంఘం విధులు - బాధ్యతలు | 10 | చార్టులు | చర్చ |
| 2. | మండల పరిషత్ ఆర్థిక వనరులు | 30 | ఫ్లాష్ కార్డులు, చార్టులు, మార్కర్లు | డెల్ఫీ |
| 3. | మండల పరిషత్ ఆర్థిక వివరణ పట్టిక | | | |
| 4. | మండల పరిషత్ వ్యయాలు, నియమాలు, కొనుగోళ్ళు,రిజిష్టర్లు | 50 | చార్టులు | చర్చ, ప్రశ్నోత్తరాలు |
| 5. | మండల పరిషత్ బడ్జెట్, ఆడిట్ | 20 | చార్టులు | ఉపన్యాసం |
| 6. | పనులు చేయువిధానము-ప్రజా అంచనాలు | 30 | ఫ్లో చార్టులు | చర్చ, ప్రశ్నోత్తరాలు |
| 7. | అధికారులు, ప్రజా ప్రతినిధులు పరస్పర సంబంధాలు | 45 | చార్టు | గ్రూపుచర్చ, ప్రశ్నోత్తరాలు రిచ్ ది కార్నర్ ఆట |

**1. రాష్ట్ర ఆర్థిక సంఘం విధులు- బాధ్యతలు**

ఈ సెషన్ తరువాత సభ్యులు పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక వనరుల సమీకరణలో రాష్ట్ర ఆర్థిక సంఘం పాత్రను చర్చించగలుగుతారు.

రాష్ట్ర ఆర్థిక సంఘం పాత్రను, ఇప్పటి వరకు చేసిన సిఫార్సుల సంగ్రహాన్ని చర్చించాలి.

ఆఫీసు ఎందుకు పెట్టారు? ఎవరుంటారు? ఏం సిఫార్సులు ఇచ్చారు? ఎన్ని ఆమోదించబడ్డాయి?

**చార్టు : 11**

- పంచాయతీ రాజ్య సంస్థల ఆర్థిక పరిస్థితిని సమీక్షించుట.
- రాష్ట్ర ప్రభుత్వం విధించు పన్నులు, సుంకాలు, రుసుములు వంటి నికరాదాయములను రాష్ట్రం, పంచాయతీ రాజ్ సంస్థల మధ్య పంపకం మరియు కేటాయింపులకు సంబంధించి వర్తింపజేయు సూత్రాలను సిఫార్సు చేస్తుంది.
- రాష్ట్ర సంచిత నిధి నుండి పంచాయతీ రాజ్ సంస్థలకు గ్రాంట్లు.
- పంచాయతీ రాజ్ సంస్థల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరుచుటకు అవసరమైన చర్యలు
- పంచాయతీరాజ్ సంస్థల సుస్థిర ఆర్థిక పరిస్థితిని నిమిత్తం ఈ సంఘం పరిశీలనకు పంపిన ఏదేని ఇతర విషయం.

శిక్షకుడు చార్టు చూపి విషయాలను తెలియపరచాలి.

**2. మండల పరిషత్ ఆర్థిక వనరులు**

ఈ సెషన్ తర్వాత సభ్యులు పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక వనరుల గురించి చర్చించగల్గుతారు.

**పద్ధతి:** పార్టిసిపెంట్స్‌ను మూడు లేదా నాలుగు గ్రూపులుగా చేసి, డెల్ఫీ పద్ధతిలో ఒక్కొక్క కార్డుపై పార్టిసిపెంట్స్‌కు తెలిసిన ఒక్కొక్క ఆదాయన్ని, గ్రాంట్లను వ్రాయించి ప్రాధాన్యత క్రమంలో వర్గీకరించాలి. ఈ నిధులు సక్రమంగా వస్తున్నవి, లేనివి అడగాలి. ఒక వేళ కొన్ని గ్రాంట్లను వ్రాయలేనప్పుడు, ఫెసిలిటేటర్ ప్రస్తావించి తర్వాత చార్టు చూపించి చర్చ ముగించాలి.

**చార్టు 12: మండల పరిషత్ యొక్క ఆదాయ వనరులు**

**నాలుగు రకాలు :**

**ఎ) ప్రత్యేక కేటాయింపులు**

> ఆస్థి బదిలీలపై సుంకము నుండి సర్‌చార్జీ (5 వంతులలో 1 వంతు)

> సీనరేజీ రుసుము (50%)

> వినోద పన్ను (40%)

> మినరల్ సెస్సు (50%)

**బి) స్వంత వనరులు**

> మార్కెట్లు రుసుము

> వాణజ్య సముదాయాలు&ఫలవృక్షములపై వచ్చు ఆదాయాలు

> రేవుల మీద సుంకము

> సిబ్బంది నివాస గృహాలపై అద్దె

> పనిముట్లు, ఉపకరణాలపై 1% నిలువ పన్ను

> మూడు సంవత్సరాలు దాటినను, తిరిగి తీసుకొనని కాలం చెల్లిన డిపాజిట్లు.

> నిరుపయోగమైన వస్తువుల అమ్మకాలు

**సి) ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు**

> తలసరి గ్రాంటు (తలకు సంవత్సరానికి రూ. 8/-)

> జీతం గ్రాంటు

> రవాణా భత్యములు, దినసరి భత్యములు, గౌరవ వేతనములు

> ఆగంతక నిధి (విద్యాశాఖవారి)

> రవాణా & కంటింజెంట్ గ్రాంటు

> వివిధ అభివృద్ధి పథకాల నిధులు (ఉదాహరణకు యస్.జి.ఆర్.వై.)

**డి) ఇతర వనరులు**

> ప్రభుత్వ సంస్థల నుండి వచ్చు గ్రాంట్లు.

> ధర్మాదాయము

> ధరావత్తులు

> ఋణాలు

> గ్రామ పంచాయతీ విధించిన పన్నుపై సర్ చార్జీ.

> విరాళాల సేకరణ

**3. ఆర్థిక వివరణ పట్టిక:**

మండల ఆర్థిక పరిస్థితి, ఆర్థిక వివరణ పట్టిక ద్వార తెలుసుకోవచ్చునని తెలియజేయాలి. దానిని వివరించేటప్పుడు వారికి మెటిరీయల్‌లో ఉన్న పట్టికను చూపించి దాన్ని ప్రాధాన్యత తెలియపరచాలి.

**4. మండల పరిషత్ వ్యయాలు - నియమాలు, కొనుగోళ్ళు, రిజిష్టర్లు:**

ఈ సెషన్ తర్వాత మండల పరిషత్ వ్యయాల తీరుతెన్నులను, వాటికి సంబంధించిన రిజిష్టర్లు గురించి వివరించగల్గుతారు.

మండల పరిషత్ వ్యయాలు, నియమాలను జరిగే ప్రక్రియను చిన్న చిన్న ప్రశ్నలు అడగటం ద్వారా రాబట్టాలి. వ్యయాల నియంత్రణలో వాటికి సంబంధించిన నియమాలు నిబంధనలు తెలుపవల్సిన అవసరాన్ని గుర్తింపజేయాలి. బోర్డు మీద ఈ క్రింది చార్టు వేస్తే వ్యయాల కేటాయింపు ఏలా జరుగుతుందో వివరించాయి. కేటాయించాన నిధులు ఏఏ అంశాలకు ఖర్చు పెట్టవచ్చునో వివరించాలి. (ఒక మండలానికి చెందిన పట్టికను ఉదాహరణగా చూపాలి)

**సాధారణ నిధుల కేటాయింపు**




- 35% మండల పరిషత్ ఆస్తుల-నిర్వహణ, చిన్న నీటి పారుదలతో సహా
- 15% షెడ్యూల్డ్ కులాల సంక్షేమము
- 6% షెడ్యూల్డ్ తెగల సంక్షేమము
- 15% స్త్రీ -శిశు సంక్షేమము
- 9% అత్యవసర పరిస్థితిలో మంచినీటి సరఫరా
- 16% కార్యల నిర్వహణ
- 4% ఆగంతక ఖర్చులు

**శిక్షకుడు ఈ క్రింద ప్రశ్నలను(కేస్ స్టడీలను)అడగటటం ద్వారా పార్టిసిపెంట్స్ నుంచి వారి అనుభవాల మేరకు సమాధానాలు రాబట్టాలి.**

**మండల సరిషత్ పాధారణ నిధి-వ్యయాలు**

**ప్రశోత్తరాలు (కేస్ స్టడీ)**

1. మైనర్ ఇరిగేషన్ చెరువు తూము మరమ్మత్తులు నోచుకోక మూడు సంవత్సరముల నుండి పాడుపడినవి, చెరువులో నీరు లేక భూమి సాగు లోనికి రాలేదు గ్రామస్థులు పలుమార్లు ఇరిగేషన్‌శాఖకు సంబంధించిన అధికారాలను తమ చెరువు మరమ్మత్తు చేయమని కోరినారు. కాని వారు మా పరిధిలో లేదని జవాబు ఇచ్చారు. గ్రామస్థులు, తమ యం.పి.టి.సి. వద్దకు వెళ్ళి తూము మరమ్మత్తు చేయమని కోరినారు. ప్రస్తుతం యం.పి.టి.సి. ఏలాంటి నిర్ణయము తీసుకోవచ్చును.

జ) మండల సాధారణ నిధులలో 35% నిధులు ఇతర పనులతో పాటు మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మత్తు కూడా చేసుకోవచ్చును. మండల పరిషత్ తీర్మాణం ద్వారా పరిసాలన ఆమోదం పొంది పనిని చేపట్టవచ్చు.

2. ఒక గ్రామం నందు ప్రభుత్వం షెడ్యూల్డు కులాల వారికి ఇళ్ళ స్థలాలను కేటాయించింది. ఆ తర్వాత వాటిని కొంత అభివృద్ధిచేసి లబ్ధిదారులకు అప్పగించింది. ఆ స్థలాలను ఇల్లు కట్టుకోవడానికి వీలుగా లేదని, వాటిని చదును చేయించవల్సిందిగా యం.పి.టి.సి.ని అభ్యర్థించినారు. ఈ పరిస్థితిలో యం.పి.టి.సి. ఏం చేయవచ్చు?

జ) మండల పరిషత్‌తో సంప్రదించి 15% యస్.సి. గ్రాంటు నుంచి వ్యయమునకు అనుమతి పొందవచ్చు.

3. ఒక తండాలలో బావులలో నీరు లేక ఎండిపోయినవి. మంచి నీటి బావి యందు పూడిక తీసిన నీరు సమృద్ధిగా ఉండునని గ్రామస్థులు తమ గ్రామ యం.పి.టి.సి. వద్దకు వెళ్ళి, మరమ్మత్తు చేయవల్సిందిగా కోరినారు.

జ) మండల పరిషత్‌తో సంప్రదించి 6% యస్.టి. గ్రాంటు నుంచి వ్యయమునకు అనుమతి పొందవచ్చు.

3. ఒక గ్రామంలో ఒక మహిళ అత్యాచారానికి గురై న్యాయము కొరకు కోర్టుకు వెళ్ళినది. కడు పేదరాలైనా ఆ మహిళకు కోర్టు ఖర్చులకు కూడా డబ్బులు లేవు తమ యం.పి.టి.సి. వద్దకు వెళ్ళి తనకు ఆర్థిక సహాయం చేయమని కోరగా యం.పి.టి.సి. గారు చేయావల్సిన పని ఏమి?

జ) మండల పరిషత్‌తో సంప్రదించి 15% మహిళ శిశు సంక్షేమ నిధి నుండి రూ॥5000/- వరకు ఇవ్వవచ్చునని తెల్పవలెను.

4. ఒక యానాది/లంబాడి కాలనీ యందు 3-5 సంవత్సరాల మధ్య పిల్లలు దాదాపు 30 మంది ఉన్నారు. ఆ గ్రామం నందు ఐ.సి.డి.యస్. కు సంబంధించిన అంగన్‌దాడి కేంద్రం లేదు గ్రామస్థులు తమ యం.పి.టి.సి. వద్దకు వెళ్ళి తమకు ఒక అంగన్‌వాడి కేంద్రము కావలసినదిగా కోరినారు.

జ) మండల పరిషత్ తో సంప్రదించి 15% మహిళా శిశు సంక్షేమనిధి నుండి ఇవ్వవచ్చునని తెలుపవలెను.

5. గ్రామములోని డ్వాక్రా మహిళలు మరియు ఇతర మహిళలు తమ గ్రామముయందు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించవల్సిందిగా తమ యం.పి.టి.సి. వద్దకు వెళ్ళి పోటీలు నిర్వహించవల్సిందిగా కోరినారు. యం.పి.టి.సి. తీసుకోవల్సిన నిర్ణయమేది?

జ) మండల పరిషత్‌తో సంప్రదించి 15% మహిళ శిశు సంక్షేమనిధి నుండి ఇవ్వవచ్చునని తెలుపవలెను.

6. ఒక గ్రామంలో అతిసార వ్యాధి ప్రబలి చాలా మందికి అస్వస్థత కలిగినది. ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు తగిన మందులు లేవని డాక్టర్ తెలిపినాడు. అత్యవసర పరిస్థితులలో యం.పి.డి.ఓ. మందులు కొనుగోలుకు అడ్వాన్సుగా రూ॥2000/- మండల పరిషత్ నిధి నుండి ఇవ్వడం జరిగినది. ఇలా ఖర్చు పెట్టాకచ్చునా?

జ) మండల పరిషత్ 4% నిధుల నుండి ఖర్చు పెట్టవచ్చు.

7. మండల పరిషత్‌లోని ఒక గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యయుడు తన పాఠశాల పరిధిలోని 50 మంది పిల్లలను విజ్ఞాన యాత్రకు తీసుకొని వెళ్ళుటకు తిరిగి చెల్లించని మొత్తముగా తమకు ఆర్థిక సహాచము అందించవల్సిందిగా తమ యం.పి.టి.సి. ని కోరగా యం.పి.టి.సి. యొక్క చర్య ఏమిటి?

జ) మండల పరిషత్‌తో సంప్రదించి 15% మహిళ శిశు సంక్షేమనిధి నుండి ఇవ్వవచ్చునని తెలుపవలెను.

8. మండల పరిషత్‌లోని ఒక గ్రామం యందు డ్వాక్రా మహిళలు తమకు డ్వాక్రా భవనము నిర్మాణమునకు ఆర్థిక నిధులు (తిరిగి చెల్లించని) సమకూర్చవలసినదిగా తమ యం.పి.టి.సి. ని కోరినారు. యం.పి.టి.సి. గారి యొక్క సమాధానము?

జ) మండల పరిషత్‌తో సంప్రదించి 15% మహిళ శిశు సంక్షేమనిధి నుండి ఇవ్వవచ్చునని తెలుపవలెను.

9. మండల పరిషత్ నిధుల నుంచి ఒక పని నిమిత్తము రూ.75,000/- కేటాయించడం జరిగినది. అయితే కొంత మంది ప్రజాప్రతినిధులు ఆ పనిని నామినుషన్ ప్రకారము ఇవ్వవలసినదిగా కోరినారు. మరి కొందరు ప్రజాప్రతినిధులు టెండర్ వేసి పనిని చేపట్టవలసిందిగా చర్చించినారు. ఇందులో టెండర్/నామినేషన్ ఏ విధమైనా పద్ధతి అవలంభించవచ్చును?

జ) రూ.5000/- పై బడిన పనిని టెండర్ పద్ధతిలో చేయవలెను.

**చార్టు 13 : మండల షెడ్యూల్డ్ కులాల వారి కోసం చేయదగిన పనులు (15% నిధులతో)**

- షెడ్యూల్ కులాల వసతి గృహాలు, సామాజిక భవనాలు, పాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరచటం.
- భూమిని చదును చేసి, గృహ నిర్మాణం కొరకు ప్లాట్లుగా అభివృద్ధి చేయుట,
- అంతర్గత రహదారులు, కాలిబాటలు, మురుగు నీటి కాల్వల నిర్మాణం.
- మరుగుదొడ్ల నిర్మాణం.
- లింకు రోడ్ల నిర్మాణం.

**చార్టు 14 : షెడ్యూల్డ్ తెగల నిర్మాణం : (6%)**

- పాఠశాల భవనముల మరమ్మత్తులు
- గిరిజన కాలనీకి కాలిబాటల నిర్మాణం
- త్రాగు నీటి బావుల నిర్మాణం మరియు మరమ్మత్తు
- గిరిజనుల నివాస ప్రాంతాలకు విద్యుద్ధీకరణ
- గిరిజనుల ఇండ్ల నిర్మాణము, కాలనీలకు వసతులు

**చార్టు 15 : మహిళ శిశు సంక్షేమముపై-15 శాతము ప్రత్యేక కేటాయింపుల నుండి చేయదగిన పనులు**

- ఉత్తమ మండలాలకు నగదు బహుమతి (రూ. 1,000/- నుండి రూ. 2,000/- వరకు)
- మహిళా మండల భవన నిర్మాణము (రూ.1,50,000/- గ్రామ పంచాయతి 10%, మండల పరిషత్ 30%, జిల్లా పరిషత్ 50% సంబంధిత మహిళా మండలి10% ఖర్చు భరించాలి).
- డ్వాక్రా సంఘముల భవన నిర్మాణము(రూ. 3,00,000/- మండల పరిషత్ 50% జిల్లా పరిషత్ 30% సదరు డ్వాక్రా సంఘము 20% ఖర్చు భరించాలి.)
- నర్సరీ పాఠశాలలు / పూర్వ పాఠశాలల స్థాపన.
- గ్రామ లక్ష్మీ శిక్షణా కార్యక్రమ ఏర్పాటు (రూ. 10,000/-)
- పిల్లలకు విహార యాత్రలు (రూ.5,000/-)
- ఆదాయ ఉత్పత్తి కార్యక్రమాల కొరకు (రూ. 2,000/- నుండి 10,000/1 వరకు) ఋణ సహాయం.
- గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి కొరకు కార్యక్రమ నిర్వహణకు (10,000/- వరకు)
- బాల్వాడి కేంద్రాలు, కుట్టు శిక్షణ కేంద్రాలు
- సృజనాత్మక పోటీల నిర్వహణ (రూ.5,000/-)
- మహిళా మండల భవన నిర్వహణ మరియు బాల సదనముల నిర్వహణ (రూ.5,000/-)
- > అత్యాచార బాధిత మహిళలకు కోర్టుఖర్చులు (రూ.5,000/-)
  > ఆదాయం, ఉత్పత్తి కార్యక్రమమునకు ఆర్థిక సహాయం (రూ. 5,000/-)
- వరకట్న వేధింపు బాధిత మహిళలకు న్యాయ సహాయ నిమిత్తము ఆర్థిక సహాయము (రూ. 5000/-)
- ఆరోగ్య బాలల ప్రదర్శన (రూ. 10,000)

**చార్టు నెం. 16 కార్యలయ నిర్వహణ (16% నిధులతో):**

- మండల పరిషత్ కార్యలయ నిర్వహణా ఖర్చు.
- ఖజానా ద్వారా జీతాలు చెల్లించబడని సిబ్బంది జీతాల ఖర్చుల
- వాహనాల నిర్వహణ-
- లీగల్ చార్జీలు
- పాఠశాలలో మరియు ఇతర సంస్థల నిర్వహణా వ్యయములు
- ప్రతికా ప్రకటనలపై వ్యయము- టెండర్లను పత్రికలో ప్రకటించుటకు మాత్రమే.
- నాలుగవ తరగతి సిబ్బందికి యూనిఫారమ్ కొనుగోలు
- కార్యాలయ ఉపకరణాలు, సామగ్రి కొనుగోలు
- టెలిఫోన్ బిల్లులు
- నీరు & విద్యుత్ చార్జీలు
- కార్యాలయ సామాగ్రికి మరమ్మత్తులు
- ప్రముఖల, మాన్య అధికారుల సందర్శనా ఖర్చులు

**మండల పరిషత్‌లో రిజిష్టర్లు :**

- మండల పరిషత్ యందు 84 రిజిష్టర్లను నిర్వఇంచవలసి ఉంటుంది. పైన పేర్కొనిన 4వ అంశమునందు చర్చించిన వ్యాల గురించిన విషయాలు రిజిష్టర్ల మందు నమోదు కావాలని వివరించాలి.
- మండలంలో ఉన్న ముఖ్యమైన రిజిష్టర్ల గురించి తెలియపరిచి వాటి అవసరాన్ని వివరించాలి.
  > నగదు పుస్తకము
  > ప్రయాణమపు భత్యముల రిజిష్టరు
  > గ్రాంట్ల రిజిష్టరు
  > పోస్టింగ్ రిజిష్టరు
  > చెక్కు పుస్తకము
  > స్థిరాస్థుల రిజిష్టరు
  > ఆడిట్ రిజిష్టరు

**మండల పరిషత్‌లోని కొనుగోళ్ళు :**

మండల పరిషత్‌లోని కొనుగోళ్ళు క్రింద తెలిపిన చార్టును చూపించి వివరించాలి. రూ.5,000/- దాటిన టెండర్లు ఆమోదించు అధికారము మండల పరిషత్‌కు మాత్రమే ఉందని తెలియజెప్పాలి.

**చార్టు 17 :**

రూ. 5,000/- పై బడ్డ కొనుగోళ్ళకు టెండర్లు పిలవాలి

↓

టెండరు దారుల పేరొన్న ధరలతో తులనాత్మక పట్టి తయారీ

↓

మండల పరిషత్తు సమావేశమునకు సమర్పణ

↓

మండల పరిషత్తు ఆమోదం

↓

సరఫరా ఉత్తర్వు

↓

సరఫరాదారునికి చెక్కు

**5. మండల పరిషత్‌లో బడ్జెట్, ఆడిట్:**

రాబోయే ఆర్థిక సంవత్సరముకు ఆదాయ వ్యయాలు తెలిపే అంచనాల పట్టికనే బడ్జెట్ అంటారు. బడ్జెట్ ప్రాధన్యతను బడ్జెట్ ఆమోదంలో యం.పి.టి.సి. పాత్రను చర్చించాలి. రీడింగ్ మెటీరియల్‌లో ఉన్న విషయాలను తెలియపర్చాలి.

**చార్టు 18: కుండ బొమ్మ చూపి ఆదాయ వ్యయాలు/బడ్జెట్ గురించి తెలియపరచాలి**

**ఆడిట్, లక్ష్యం:**

ఆర్థిక వ్యవహారాలు నియమనిబంధనల ప్రకారము మండల పరిషత్‌లో జరుగుతున్నది? లేనిది? ఆడిట్ నివేదికలో ప్రస్తావించబడుతుంది. కాబట్టి యం.పి.టి.సి. దానానా పరిశీలించి నివేదికలో ప్రస్తావించిన పొరపాట్లు ముందు ముందు జరగకుండా తీసుకొను చర్యలు మండల పరిషత్‌లో చర్చించి తగు చర్చలు తీసుకొనవలసిన అవసరాన్ని గుర్తింపజేయాలి.

**(ఎప్పుడైనా ఆడిట్ రిపోర్టులు పరిశీలించారా? అని అడిగి అనుభవాలను తెలుసుకోవాలి)**

**6. పనులు చేయు విధానము, ప్రజా అంచనాలు:**

ఈ సెషన్ తరువాత మండల పరిషత్‌లో పనులు చేసే ప్రక్రియను వివరించగలుగుతారు.

మండల పరిషత్‌లు పనులు జరుగుతున్న తీరును చర్చించాలి. అలా ఎందుకు జరుగుతుందో క్రింది ప్రశ్నల ద్వారా రాబట్టాలి. గ్రూపులో ఒకరిని అభిప్రాయలను నమోదు చేయడానికి నియమించాలి. అంశాలపై, విషయాలపై, ప్రశ్నలపై ఒక గ్రూపును ఆలోచించేకొమ్మని చెప్పాలి. సభ్యుల తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా, నిర్మొహమటంగా వెల్లడి చేయునట్లు ప్రోత్సహించాలి.

- ప్రజల అవసరాలు ప్రాధాన్యతలు ఎలి తెలుసుకోవాలి?
- ఎవరిని సంప్రదించి పనులు చేపట్టాలి?
- అభివృద్ధి పనులు ఎవరికోసం చేస్తారు?
- కాంట్రాక్టుల ఎంపిక ఎలా జరుగుతుంది?
- టెండర్ల ప్రక్రియ ఎలా నిర్వహిస్తారు?
- పనులు ఆమోదము మండల సర్వ సభ్య సమావేశములో తీర్మానాల మేరకు నిర్వహిస్తున్నారా?
- జరిగిన పనులలో నాణ్యతపై నర్యవేక్షణ ఎలా జరుగులున్నది?
- చెక్ మెజర్ మెంటు జరుగుతున్నదా లేదా?

**చార్టు నెం. 19**

పనులు చేసే విధానం

↓

పనుల గుర్తింపు / ప్రాధాన్యతల నిర్ణయం

↓

మండల పరిషత్ / జిల్లా పరిషత్ తీర్మానం

↓

పనుల అంచనాలను తయారు చేయుట
(జి.ఓ.నెం.66,తేది:9-2-99)

↓

పరిపాలన ఆమోదం (జి.ఓ.నెం.91 తేది హ 4-3-99)

↓

సాంకేతిక మంజూరు
(జి.ఓ.నెం.94, తేది:8-3-99, జి.ఓ.నెం.95, తేది : 5-3-99)

↓

టెండర్లు పిలవడం/పనులు కమిటీ అప్పగింత/నామినేషన్ ద్వారా
(జి.వో.య&.యస్.నెం.195 తేది : 10-5-1999, జి.వో. 589
తేది : 29-9-89)

↓

పనులు చేయడం / పర్యవేక్షణ

↓

ఎం.బుక్ రికార్డు/ చెక్ మెజర్ మెంట్ (జి.ఓ.నెం. 8, తేది:7.1.1994)

↓

పనిపరిశీలన - బిల్లు చెల్లింపు

**ప్రజా అంచనాలు :**

ప్రస్తుతం పనులు చేయు జరుగు ప్రక్రియను చర్చించిన తరువాత అందులో ప్రజలు భాగస్వాముం కావడానికి అవకాశం లేని విషయం గుర్తింప చేయాలి. ప్రజల భాగస్వామ్యం కల్పించడానికి ఎలాంటి విధానం ఉంటే బాగుంటుందో చర్చించి ప్రజా అంచనాల విధానాన్ని ఫ్లో చార్టు ద్వారా వివరించాలి. ప్రజా అంచనాల ద్వారా పనులు జరగడం వల్ల పారదర్శకత జవాబుదారీతనం ఎలా పెంచవచ్చో ఉదాహరణ ద్వారా వివరించాలి.

**చార్టు : 20**

ప్రజా అంచనాల ద్వారా పనెల నిర్వహణ
(జి.వో.375 పి. ఆర్ మరియు ఆర్.డి. తేది : 15/12/2001)

↓

అవగాహన సదస్సు

↓

స్థానిక రేట్లతో అంచనాల తయారి

↓

ఎస్.ఎస్.ఆర్. రేట్లను పోల్చడం, అంచనాల ఆమోదం
(ఇంజనీర్లు చేస్తారు)

↓

పని అప్పగింత / పర్యవేక్షణ

↓

మెటీరియల్ సేకరణ
పనుల కమిటీ రికార్డుల పరిశీలన, వర్కు రికార్డు ఆమోదం

↓

తుది అవగాహన సదస్సు, రికార్డుల పరిశాలన, ఆమోదం




**7. అధికారులు ప్రజాప్రతినిధులు - పరస్పర సంబంధాలు:**

- మండల పరిషత్‌లో పనిచేసే వివిధ శాఖలు, వాటికి సంబంధించిన మండల స్థాయి అధికారుల జాబితాను చర్చించి తయారు చేయాలి.
- మండల స్థాయిలో అమలులో ఉన్న ముఖ్యమైన కార్యక్రమాలు చెప్పించాలి. పార్టిసిపెంట్సును మూడు లేదా నాలుగు గ్రూపులుగా విభజించి ఈ క్రింది ప్రశ్నలు అడిగి వాలితో చర్చించి గ్రూపులుగా ప్రజెంటేషన్ చెప్పాలి.

ప్రశ్నలు :

- సాధారణంగా ప్రతినిధులకు మరియు అధికారులకు మధ్య భేదాభిప్రాయాలు సృష్టించే అంశాలు.
- ప్రజా ప్రతినిధులు చేయమని చెప్పే అంశాలు ప్రభుత్వ నియమాలకు ఎందుకు విరుద్ధంగా ఉంటాయి?
- అధికారులు, ప్రజా ప్రతినిధులకు సమాచారాన్ని అందించడంలో ఎందుకు విఫలం అవుతున్నారు?
- వీరి మధ్య భేదాభిప్రాయాలు తగ్గాలంటే ఏమి చేయ్యాలి?

**నాలుగు గ్రూపులు ప్రజెంటెషన్ చేసిన తరువాత రీచ్ ది కార్నర్ ఆటను ఆడించాలి.**

**రీచ్ ది కార్నర్ ఆట ద్వారా గమనించిన అంశములను శిక్షితులను అడగవలెను.**

- సభ్యులు మూలలు (లక్ష్యం) ఎలా చేరుకున్నారు?
- మన అంశమునకు అనుసందానిస్తు వివరించాలి.
- ఒక వేళ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోనట్లైతే ఎందుకు చేరుకోలేదో, అపజయానికి కారణాలను అడగాలి.
- వారు చెప్పిన అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య అవసరాన్ని. వారి ఇద్దరి పాత్రల మధ్య తేడాను గుర్తింప చేయాలి.

**శిక్షకుడు గమనించవలసిన విషయం :**

నిర్ణయాధికారం ప్రజాప్రతినిధులకే ఉంటుంది. నిర్ణయాలు చేసేటప్పుడు అనుసరించాల్సిన నియమాలు, వాటి అమలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, పర్యవేక్షించే అధికారము, కొందరి అధికారులకు మాత్రమే ఉంటుందనే విషయాన్ని అర్ధం చేసేకొనే విధముగా తెలియ పరచాలి.

**సి.డి.పి.ఎ. - అపార్డ్**

# గ్రామ పంచాయితీ పరిపాలన సంబంధిత చట్టాలు

**(ఎ)జనన మరణాల రిజిస్ట్రేషన్ చట్టం - 1969 (1) (31.05.1969)**

**భారతదేశంలో జనన, మరణాల నమోదు దానికి సంబంధించిన విషయాలను క్రమబద్ధం చేయుచట్టం.**

ఆంధ్రప్రదేశ్‌లో ఈ చట్టం 01.04.1970 నుండి అమలులోకి వచ్చినది. ఈ చట్టాన్ననుసరించి ప్రతి జిల్లాలో ఒక జిల్లా రిజిస్ట్రార్, అవసరమైనంత మంది అదనపు జిల్లా రిజిస్ట్రార్లను రాష్ట్ర ప్రభుత్వము నియమించవచ్చును.

జి.వో.యం.ఎస్.నెం.26 (ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ (ఎన్-1) శాఖ) తేది 12.01.2000 ద్వారా గ్రామ పంచాయతీల కార్యనిర్వాహక అధికారులు (పంచాయతీ కార్యదర్శి) రిజిస్ట్రారుగాను, జిల్లా పంచాయితీ అధికారి జిల్లా అడిషనల్ రిజిస్ట్రార్‌గాను, పి.ఆర్. కమీషనరేట్‌లోని డిప్యూటీ కమీషనర్ రాష్ట్ర అడిషనల్ చీఫ్ రిజిస్ట్రార్‌గాను నియమితులయ్యారు.

రిజిస్ట్రార్ తన క్షేత్ర పరిధిలో 8 మరియు 9 విభాగాల క్రింద సమాచారము ఎలాంటి రుసుము లేకుండా రిజిష్టర్‌లో నమోదు చేయాలి. ప్రతి జననం, మరణం తనకు తెలియపరిచేలా ప్రజలకు అవగాహన కలిగించాలి. నమోదు చేయవలసిన వివరాలు తెలుసుకుని నమోదు చేయాలి.

గ్రామ పంచాయితీ కార్యాలయము బయట జనన మరణాలు నమోదు విషయం తెలిసేలా స్థానిక భాషలో బోర్డు ఏర్పాటు చేయవలెను.

### జనన మరణాలు నమోదు ఎవరు చేయించాలి ?

జననం/మరణం సంభవించిన కుటుంబంలోని వ్యక్తి లేదా వారికి సంబంధించిన వ్యక్తి రిజిస్ట్రార్ దగ్గర నమోదు చేయించుకోవాలి. హాస్పిటల్స్, నర్సింగ్‌హోం లాంటి ఇతర సంస్థలలో సంభవించినచో మెడికల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జ్, జైళ్ళలో అయితే జైలర్, సత్రం, చావడి ఇతర సంస్థలలో అయితే వాటికి ఇన్‌ఛార్జ్‌గా వున్న వ్యక్తి. బహిరంగ ప్రదేశాలలో పారవేయబడిన శిశువు/మృతదేహాలు అయితే గ్రామాధికారి, లేక ఆ శిశువు/మృతదేహాన్ని కనుగొన్న వ్యక్తి గ్రామాధికారికి తెలియపరచాలి.

తోటలలో సంభవించు జనన మరణాలను తోట సూపరింటెండెంటు/మేనేజరు సమాచారాన్ని రిజిస్ట్రారుకు అందించాలి. (తోట అనగా రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ ద్వార నోటిఫై చేసిన వస్తువులను ఉత్తత్తి చేయు భూమి)

సమాచారం ఇచ్చు వ్యక్తి రిజిష్టరులో తన పేరు, నివాస స్థలం వ్రాసి సంతకం చేయాలి. ఆ వ్యక్తి వ్రాయలేకపోతే రిజిష్టర్‌లో వేలిముద్ర వేయాలి.

జననం/మరణంకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే వివరాల నకలును వ్రాసి సంతకం చేసి ఇవ్వాలి.

**1. ఆలస్యంగా రిజిష్టర్ చేయుట :**

- కాలపరిమితి దాటిన లేదా జననం/మరణం సంభవించిన 30 రోజులలోపు సమాచారం అందినట్లైన అపరాధ రుసుము రూ. 2.00 చెల్లించిన తరువాత రిజిష్టర్ చేయాలి.
- 30 రోజులు దాటి 1వ సం॥లోపు సమాచారం అందింపబడినప్పుడు తహశీల్దారు నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొంది, రుసుము చెల్లించి అఫిడవిట్ దాఖలు చేసిన తరువాత మాత్రమే రిజిష్టర్ చేయవలెను.
- ఒక సంవత్సరం దాటిన నమోదులు మొదటి తరగతి మేజిస్ట్రేట్ (ఆర్.డి.వో.) వాస్తవాన్ని పరిశీలించిన మీదట మాత్రమే రిజిష్టర్ చేయాలి.

**శిశువు పేరు రిజిష్టరు చేయుట :**

ఏదైనా శిశువు జననాన్ని పేరు లేకుండా రిజిష్టర్ చేసినప్పుడు తల్లి/తండ్రి/గార్డియన్ నిర్ణీత 12 నెలలు గడువులోపల పేరును మౌఖికంగా/వ్రాత పూర్వకంగా రిజిస్ట్రార్‌కు అందజేయాలి. రిజిస్ట్రార పేరును రిజిష్టర్‌లో వ్రాసి సంతకంచేసి తేది వేయాలి. 30 రోజుల తర్వాత సంవత్సరములోపల తహశీల్దార్ రిజిస్ట్రేషన్‌కు అనుమతించవలెను. 12 నెలల తరువాత 15 సం॥లోపల అయితే రిజిష్టరులో సంబంధిత గడిలో పేరు వ్రాయాలి. రిజిష్టర్ తనవద్ద లేనట్లయితే మౌఖిక సమాచారమైనచో అవసరమైన వివరాలు తెలియజేస్తూ రిపోర్టును తయారు చేయవలెను. వ్రాతపూర్వకముగా ఇచ్చినచో రూ. 5.00 ఆలస్య రుసుము తీసుకుని నివేదిక సంబంధిత అధికారికి పంపవలెను. తల్లిదండ్రులు సెక్షన్ 12 లేదా 17 క్రింద అందజేయబడిన పత్రములో బిడ్డ యొక్క పేరుకు సంబంధించి అవసరమైన ఎండార్స్‌మెంట్ చేయవలెను.

**జనన మరణాల రిజిష్టర్ నుండి నకలు పొందుట**

నియమానుసారంగా రుసుము, పోస్టల్ ఖర్చులు చెల్లించి రిజిష్టరును పరిశీలింపచేసి అవసరమైన నకళ్ళు పొందవచ్చు. కాని రిజిష్టర్‌లో నమోదు చేయబడిన కారణాలుండకూడదు.

**నమోదులు సరిదిద్దుట, కొట్టివేయుట**

క్లరికల్ లేక ఇతర తప్పు జరిగినట్లు రిజిస్ట్రార్‌కు రిపోర్టు చేసినను లేదా వారే గమనించినా రిజిస్ట్రార్ విచారించి రిజిష్టర్ తన దగ్గరే ఉంటే ఆ నమోదును సరిదిద్దటం/కొట్టివేసి సరిదిద్ది సంతకం చేసి సంబంధిత విషయం ముఖ్య రిజిస్ట్రార్‌కు పంపాలి.

రిజిష్టర్ తన దగ్గర లేనిచో తహశీల్దార్ గారికి రిపోర్టుచేసి నమోదు యొక్క విషయం వారి ద్వారా ముఖ్య రిజిస్ట్రార్‌కు పంపాలి. ఇట్టి దిద్దుబాటును తహశీల్దార్ ధృవీకరిస్తూ సంతకం చేయాలి.

ఏవేని జనన మరణాలు రిజిష్టరు చేయబడలేదని తెలిసినప్పుడు నమూనా నెం.10లో నాన్‌ఎవైలబిలిటీ సర్టిఫికెట్‌ను జారీచేయవలెను.

**సెక్షను 16 క్రింద రిజిష్టరు నమూనా :** నమూనాలు 1,2 మరియు 3 యొక్క శాసనిక భాగము వరుసగా జనన రిజిష్టరు, మరణ రిజిష్టరు మరియు మృత శిశు జనన రిజిష్టరు (నమూనాలు 7,8 మరియు 9)

**సెక్షను 17 క్రింద చెల్లించదగు ఫీజులు మరియు తపాలా చార్జీలు :**

- సోదా చేయుటకు ఉదాహృతి లేక అలభ్యతా ధృవపత్రం జారీచేయుటకు సెక్షను 17 క్రింద చెల్లించదగు ఫీజు ఈ క్రింది విధముగా ఉంచవలెను.

**రూ.లు**

> సోదా చేయవలసిన మొదటి సంవత్సరములో ఒకే ఒక నమోదును సోదా చేయుటకు ...................... 2.00

> సోదాను కొనసాగించవలసిన ప్రతి అదనపు సంవత్సరమునకు ...................................................... 2.00

> ప్రతి జనన, మరణములకు సంబంధించిన ఉదాహృతిని మంజూరుచేయుటకు .......................... 5.00

> జనన, మరణముల అలభ్యతా ధృవపత్రాన్ని మంజూరు చేయుటకు ............................................ 2.00

1964 ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ చట్టం సెక్షన్ 17 క్రింద కార్యనిర్వాహక అధికారి జనన మరణ నకలుజారీ లేదా ఫీజును సర్టిపై చేస్తే గ్రామ పంచాయితీ నిధులకు చెల్లించాలి.

**నియమితకాల నివేదికలు :-** సెక్షన్ 19(1) ప్రకారము రిజిస్ట్రేషన్ పూర్తైన తరువాత

| | | |
|---|---|---|
| జననములు | - | నమూనా 11 |
| మరణములు | - | నమూనా 12 |
| మృతశిశుజననము | - | నమూనా 13లోను |

సంక్షిప్త నెలసరి నివేదికతో పాటు గణాంక సంబంధిత అధికారికి ప్రతినెల 5వ తేదీలోపు పంపాలి. వారు 10వ తేదీకి మించకుండా జిల్లా ముఖ్య రిజిస్ట్రార్‌కు పంపాలి. (సెక్షన్ 19(2))

**రిజిష్టర్‌లు ఉంచవలసిన కాలము**

- సెక్షన్ 30(2) (కె) క్రింద జనన, మరణ, మృత శిశు రిజిష్టర్‌లు శాశ్వత రిజిష్టర్లు, వాటిని ఎప్పటికీ జాగ్రత్తగా భద్ర పరచాలి. ఆలస్యపు రిజిస్ట్రేషన్ అనుమతి మంజూరు చేయడానికి పై రిజిష్టర్‌లు అవసరం.
- సెక్షన్ 10(3) మరణ కారణ సర్టిఫికెట్లు కనీసం 5 సం॥ కాలం పాటు వుంచాలి.
- పై రిజిష్టర్లు కేలండర్ సంవత్సరం తర్వాత 12 నెలలు తన దగ్గరుంచుకుని తరువాత సంబంధిత అధికారికి బదిలీ చేయాలి.

జి.వో.ఎం.ఎస్.నెం. 647 (వైద్య, ఆరోగ్య (జి2) శాఖ) తేదీ. 04.10.1979. ద్వారా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకులను ముఖ్య రిజిస్ట్రార్‌గా నియమించారు.

**చట్టం క్రింద సమాచారాన్ని తెలుపుటకై గడువు**

(జి.వో.ఎం.ఎస్.నెం. 27, (ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమం) (ఎన్-1) తేదీ 12.01.2000)

జనన, మరణాల రిజిస్ట్రేషన్ చట్టం, 1969 (1969లో 18వ కేంద్ర చట్టం)లోని 10(1) మరియు (2) విభాగం క్రింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఈ క్రింది ఉత్తర్వులను జారీ చేసియున్నారు.

**ఎ. విభాగం 10(1) క్రింద సమాచారాన్ని తెలుపు గడువు, నమూనా**

- ఎం.పి.హెచ్. (ఎఫ్) / ఎ.ఎన్.ఎం. / ఎం.పి.హెచ్.ఎ (పురుషులు) విభాగం 10(1)(1) క్రింద రిజిస్ట్రారుకు తమ అధికారిక పరిధులలో సంభవించిన జననాలను, మరణాలను, నిర్జీవ జననాలను తెలియజేయాలి. వారు, తమ క్షేత్ర పర్యటనలలో జననాలు, మరణాలు, నిర్జీవ జననాలకు సంబంధించిన సమాచారాన్ని తెలిపే వ్యక్తుల నుండి, వారి సంతకాలతో సహా, నమూనాలు 1, 2, 3లో సేకరించి, సంఘటన సంభవించిన పదునైదు దినములలోగా స్థానిక రిజిస్ట్రారుకు అందజేయాలి. తగు పరిశీలన జరిపిన తరువాత, స్థానిక రిజిస్ట్రారు, ఆ సంఘటనలు అంతకు ముందు రిజిష్టరై ఉండనిచో, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నియమాలను అనుసరించి వాటిని రిజిష్టర్ చేయాలి.
- తాను కాన్పు చేసిన జననాన్ని లేదా నిర్జీవ జననాన్ని లిఖితపూర్వకంగా గాని, మౌఖికంగా గాని సంఘటన జరిగిన పదునైదు దినములలోగా ఈ క్రింది వివరాలతో రిజిస్ట్రారుకు తెలియజేయుట 10(1) (111) విభాగం క్రింద శిక్షణ పొందిన లేదా

పొందని దాయీ మరియు అంగన్‌వాడీ కార్యకర్త మరియు గ్రామసేవకుని యొక్క విధి.

జననం - జనన తేదీ, జనన స్థలం, శిశువు లింగము, తల్లిదండ్రుల పేరు మరియు స్థానిక చిరునామా

మరణం - మరణ తేదీ, మరణ స్థలం, మరణించిన వారి లింగం, మరణ సమయమున వయస్సు, మరణించిన వ్యక్తి పేరు, చిరినామా

నిర్జీవ జననం - నిర్జీవ జనన తేదీ, శిశువు లింగం, నిర్జీవ జనన స్థలం, తల్లిదండ్రుల పేరు మరియు స్థానిక చిరునామా.

**సెక్షన్ 10(2) క్రింద మరణకారణ ధృవీకరణ**

- ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రి లేదా ప్రైవేట్ నర్సింగ్ హోంలో సంభవించిన మరణానికి సంబంధించి నమూనా - 4లో మరణ కారణాన్ని ధృవీకరించుట 10(2) విభాగం క్రింద మృతునికి వైద్యం చేసిన వైద్యాధికారి లేదా వైద్య పరిచారకుని విధి.
- పట్టణ ప్రాంతాలలో, ఆసుపత్రులలో కాక మరొకచోట సంభవించిన మరణ విషయంలో, నమూనా - 4లో మరణ కారణాన్ని ధృవీకరించుట 10(2) విభాగం క్రింద మృతునికి అంతకు ముదు వైద్యం చేసిన ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్ యొక్క విధి.

**సమన్వయ కమిటీలలో పంచాయతీ అధికారులు**

(జీ.వో.ఎం.ఎస్.నెం.70, (ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమం) (ఎస్-1) తేదీ 15.02.2000)

పై ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా జిల్లా సమన్వయ కమిటీలో జిల్లా పంచాయతీ అధికారిని, మండల కమిటీలో పంచాయతీ కార్యదర్శిని (కార్యనిర్వాహక అధికారి) సభ్యులుగా నియమించటం జరిగింది.

**బి. వివాహములు నిర్బంధ రిజిష్ట్రీకరణ చట్టము, 2002**

రాష్ట్రంలో వివాహముల నిర్బంధ నమోదు తేదీ: 25.10.2002 ద్వారా (జీ.వో.ఎం.ఎస్.నెం.51, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, అంగవికలుర సంక్షేమం (ప్రోగ్రామ్స్) అమలులోకి వచ్చినది.

**వివాహ రిజిష్ట్రీకరణ :**

ఈ చట్టము యొక్క సెక్షన్ 8లో తెలుపబడిన విధముగా ప్రభుత్వముచే నియమించబడిన వివాహముల రిజిస్ట్రార్ వద్ద వివాహాన్ని నిర్ణీత నమూనాలో రిజిష్టర్ చేయవలెను.

ఇదివరకే రిజిష్టరైన వివాహములకు ఇది వర్తించదు. గ్రామ పంచాయతీలకు సంబంధించి పంచాయితీ కార్యదర్శిని వివాహ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వు జారీ చేయడం జరిగింది. జీ.వో.ఎం.ఎస్.నెం.193 పి.ఆర్. & ఆర్.డి. పంచాయితీలు 4 తేదీ 12.05.2006

**వివాహ మెమోరాండం :-**

వధువు లేదా వరుడు లేదా వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు వివాహము జరిగిన తేదీ నుండి 30 దినములు లోపల వివాహపు వివరాలను సంబంధిత ఫారంలో వ్రాసి సంతకం చేసి రెండు ప్రతులు 'వివాహ అధికారికి' (పం.కార్యదర్శికి) సమర్పించవలెను.

- వివాహ అధికారి సంక్షంలో ఆ మెమోరాండంపై వధూవరులు, వారిద్దరి తరుపున చెరి ఇద్దరు సాక్షులు సంతకం చేయవలెను.
- వివాహ అధికారి వివాహముల రిజిష్టరు నిర్వహించవలెను. తనకు అందజేయబడిన సమాచారము నమోదు చేసి మెమోరాండంలో సంతకం చేసి వారి సంతకములు పొందవలెను.
- వివాహ మెమోరాండం అంది, సంబంధిత ఫీజు రూ.50/- చెల్లించబడిన మీదట విచారణ జరిపిన తరువాత సంతకాలు తీసుకోవాలి.
- 30 దినముల తర్వాత 60 దినములలోపు సెక్షన్ 8, సెక్షన్ 7 ప్రకారం రూ. 100/- ఫీజుతో సమర్పించవలెను.

**పెనాల్టీలు :**

- సెక్షన్ 8,9 లోని నిబంధనలు పాటించకపోవుట, వివాహములను బుద్ధిపూర్వకంగా రిజిష్టరు చేయించని యెడల రూ. 1000/- వరకు జరిమానా.
- మెమోరాండంలో ముఖ్యమైన వివరాలు తప్పుగా యిచ్చిన ఒక సంవత్సరము జైలు లేక రూ. 1000/- జరిమానా లేక రెండింటితో శిక్షింపబడును.
- వివాహమును రిజిష్టర్ చేయుటలో వివాహ అధికారి వైఫల్యము చెందినచో మూడు నెలల కారాగార శిక్షను లేదా రూ. 500/- జరిమానా లేక రెండింటితో శిక్షింపబడును.

**వివాహ సర్టిఫికేట్ :**

వివాహ అధికారి, వివాహ నమోదు జరిగిన వెంటనే తన చేవ్రాలు, సీలుతో వివాహ ధృవపత్రం దంపతులకు ఉచితంగా ఇవ్వవలెను. ఈ ధృవీకరణ పత్రము వివాహ రుజువుగాను యదార్థతను తెలియజేయునదిగా ఉపయోగపడుతుంది.

**వివాహాధికారుల విధులు :**

- నియమాలలో ప్రస్తావించిన రిజిష్టర్లను నిర్వహించాలి, నవీకరించాలి.
- గత నెలలో తాను రిజిస్టరు చేసిన వివహాలకు సంబంధించి పత్రి మరుసటి నెల 30వ తేదీన గాని, అంతకు ముందుగాని, తాను అందుకొన్న వివాహ మెమోరాండముల డూప్లికేటు ప్రతులతోపాటు నెలవారీ రిటర్నులను వివాహాల జిల్లా రిజిస్ట్రారుకు పంపించాలి.
- చట్టంలోని 18వ విభాగం క్రింద రిజిస్ట్రారు జనరల్ యొక్క పూర్వ

మంజూరుతో వివాహాధికారి నేరారోపణ చేయాలి.

- వివాహ రిజిస్టరు, ధృవపత్రం లేక ఇతర రికార్డుల ధృవీకృత ఉదాహృతుల కొరకై దరఖాస్తు అందిన మీదట, వివాహాధికారిగాని లేదా జిల్లా రిజిస్ట్రారుగాని తన సంతకం మరియు అధికారిక ముద్రతో వాటిని మంజూరు చేయాలి.

వివాహ రిజిస్టరు లేదా ఇతర రికార్డుల ధృవీకృత ప్రతులకైన ప్రతి దరఖాస్తుపై రూ. 10/- ల రుసుము, పేజి ఒకటికి రూ.2/- చొప్పున ఖర్చులకు జిల్లా రిజిస్ట్రారుకు గాని వివాహాధికారికి గాని చెల్లించాలి.

**సి. ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు వృక్షముల (వాల్టా) చట్టం - 2004**

మన రాష్ట్రం సహజ సిద్ధమైన వనరులకు పుట్టినిల్లు కానీ అభివృద్ధి పేరుతో మనం చేసే పనుల వలన ప్రకృతికి తీవ్రమైన నష్టము వాటిల్లుతున్నది. విచక్షణారహితంగా వృక్షాలను నరికివేయడం, అవసరానికి మించి భూగర్భజలాలను వాడటం వలన సారవంతమైన భూమి నిస్సారమైపోతున్నది. ఈ విషయమై స్వయంగా ప్రధానమంత్రిగారే ఆవేదన వ్యక్తం చేశారు. పై పరిస్థితులను నివారించేందుకు, సహజ వనరుల రక్షణ కొరకు మన రాష్ట్రంలో దేశంలోనే మొదటిసారిగా నీరు, భూమి మరియు వృక్షముల (వాల్టా) చట్టం 19.04.2002వ తేదీన 6 చాప్టర్లు, 47 సెక్షన్లు, 30 రూల్స్‌తో అమలులోకి వచ్చింది.

చట్టంలోని సెక్షన్ 3, నియమము 8,9 మరియు 10 ప్రకారం రాష్ట్ర, జిల్లా మరియు మండల అథారిటీలు ఏర్పాటు చేయబడినవి.

**మండల అథారిటీ**

| | | |
|---|---|---|
| తహశీల్దార్ | - | ఛైర్మన్ |
| మండల అటవీ అధికారి | - | వైస్ ఛైర్మన్ |
| మండల ఇంజనీరు | - | సెక్రటరీ |

ఈ చట్టం అమలు చేయడానికి జీ.వో.ఎం.ఎస్.నెం.224 పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ తేదీ 16.02.2002 ద్వారా రూల్స్ జారీ చేశారు.

**ప్రధాన ఉద్దేశ్యాలు :**

- భూగర్భజలాల పరిరక్షణ, వృక్ష జాలములను వృద్ధిపరచుట
- భూగర్భ మరియు ఉపరితల జలాల వినియోగాన్ని క్రమబద్ధీకరించుట
- ప్రకృతి వనరుల పరిరక్షణ నిమిత్తము ప్రభుత్వానికి శాసన, పరిపాలనాపరమైన సూచనలు ఇవ్వడం.
- ప్రకృతి వనరుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం
- పై ఆశయ సాధనకై రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో అథారిటీలను ఏర్పాటు చేయడం.

**ప్రభుత్వ అధికారులు చేపట్టవలసిన చర్యలు :**

భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు (8 నుండి 19 సెక్షను)

- చట్టం అమలులోకి వచ్చిన తేదీ నుండి అన్ని బావులను కుంటలను మరియు రిగ్గులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. (చట్టం సెక్షన్ 8-రూల్ 12)
- క్రొత్త బావుల త్రవ్వకానికి అనుమతి తీసుకోవాలి.
- అత్యధికంగా నీటిని వినియోగించిన ప్రాంతాలలో బావులను, బోర్లను అనుమతి లేకుండా త్రవ్వరాదు.
- ప్రస్తుతమున్న మరియు నూతనముగా నిర్మించిన నివాస, వ్యాపార కట్టడాల వద్ద, బహిరంగ మరియు ఖాళీ ప్రదేశాలలో నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలి.
- పరిశ్రమలు అనుమతించిన దానికంటే ఎక్కువ నీటిని వాడరాదు.
- ఇసుక త్రవ్వకాల మూలంగా భూగర్భ జలాలు నష్టపోతున్న ప్రాంతాలలో త్రవ్వకాలను నిషేధించే అధికారము అథారిటీకి ఉన్నది.

**త్రాగునీరు అందించడానికి చర్యలు :**

- గ్రామ/ఆవాసములో మంచినీటి సరఫరా నిమిత్తము ప్రతి 250 మందికి ఒక గొట్టపు బావిని ఏర్పాటు చేయవచ్చును.
- రెండు బోర్ల మధ్య దూరము కనీసం 100 మటర్లు ఉండునట్లు చూడాలి.
- త్రాగునీటి వనరుకు 250 మీటర్ల వరకు బావులు / బోర్లు వేయరాదు (ప్రజల త్రాగునీటి సౌకర్యము కొరకు తప్ప).
- త్రాగునీటి కొరత ఉన్న ప్రదేశాలలో నీటి సరఫరాకు అనువైన బావులను గుర్తించే అథారిటీ కొంతకాలమునకు గాని లేదా పూర్తిగా గాని ఆధీనంలోకి తీసుకుని నష్టపరిహారము చెల్లించవచ్చు.

**నీరు కలుషితం కాకుండుటకు తీసుకున్న చర్యలు**

- భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవచ్చును. (పరిశ్రమల నుండి వచ్చే వృధా నీరు మొదలగునవి).
- అలాంటి పరిశ్రమలపై నియంత్రణ లేదా నిషేధము విధించవచ్చును.
- పరిశ్రమలు వినియోగించే నీటికి సెస్సు విధించవచ్చును.

**ఇసుక త్రవ్వకము: (సెక్షన్ 23 రూల్ 27)**

- ఇసుక త్రవ్వకము మరియు ఇసుక రవాణా భూగర్భ జలాల కొరత ఏర్పడినచోట నోటిఫైడ్ ప్రాంతాలలో నిషేధింపబడినది.
- లీజుదారులు 500 మీటర్లకు మించి రవాణా చేయరాదు.
- ఒడ్డు నుండి 15 మీటర్లకు మించి రవాణా చేయరాదు.
- ఒడ్డు నుండి 15 మీటర్ల లోపు లేదా నది వెడల్పులో సగం దూరము వరకు మాత్రమే ఇసుక త్రవ్వవచ్చును.
- ఇసుక త్రవ్వేటప్పుడు వాహనాలు, పనిముట్లు మొత్తం సీజ్ చేసి

వారు ఉపయోగించిన వాహనాలను బట్టి పెనాల్టీ విధించవచ్చు.

**చెట్లు (సెక్షన్ 28 రూల్ 24)**

నివాస ప్రాంతాలు, వ్యాపార సంస్థలు మరియు ఇతర సంస్థలలో సంబంధిత సెక్షన్ ప్రకారము చెట్లను నాటాలి.

> 100 చ.మీ - 3 చెట్లు
> 101 నుండి 200 చ.మీ - 5 చెట్లు
> 201 నుండి 300 చ.మీ - 10 చెట్లు

- ఎవరైనా తమ ఆవరణలోని చెట్లు నరకాలని అనుకున్నప్పుడు సంబంధిత తహశీల్దారుకు రుసుము చెల్లించి ఫారం 14లో దరఖాస్తు చేసుకోవాలి. అధికారి తప్పనిసరి అని భావించి సమ్మతించడం/తిరస్కరించడం చేయవచ్చు. ఆ స్థలములో 30 రోజుల లోపల 1:2 నిష్పత్తిలో చెట్లను నాటే పద్ధతిమద 15 రోజుల లోపు పరిష్కరించాలి.

- అదే మొక్కలు నాటడానికి వీలు లేనపుడు ఇతర మొక్కలు ఎక్కువగా నాటి 90 రోజులు లోపల రిపోర్టు తెలియజేయాలి.

- ప్రకృతి కారణాల వలన చెట్లు పడిపోతే 90 రోజుల లోపల చెట్లు నాటి నివేదిక ఇవ్వాలి. (పేపర్ మిల్లులో వాడే సవక, సూబాబుల్ మొదలగు చెట్లకు మెమో నెం.7175/-ఎ/ఆర్.డి./ఎ/2003 ప్రకారము ఈ నియమము వర్తించదు).

**అపరాధములు : (సెక్షన్ 35 రూల్ 26)**

ఎవరైనా చట్టం అతిక్రమిస్తే రూ. 1000/- కు తగ్గకుండా రూ. 5000/- వరకు పెనాల్టీ విధించవచ్చు. చెట్లు నరికినపుడు ఆ చెట్టు విలువకు రెండింతలు, విలువను బట్టి ఐదింతల వరకు ఫైన్ విధించవచ్చు. (సెక్షన్ 37 రూల్ 27)

ఇలాగే బావుల రిజిస్ట్రేషన్, రిగ్గుల రిజిస్ట్రేషన్ చేయని వారికి, అక్రమ ఇసుక త్రవ్వకము మొదలగు నేరాలకు సెక్షన్ 10, 14 మరియు 27 ప్రకారము పెనాల్టీ విధించబడుతుంది.

**అప్పీలు : (రూల్ 29)**

పెనాల్టీ ఆర్డర్ తీసుకున్నవారు 30 రోజుల లోపు జిల్లా అథారిటీకి అప్పీలు చేసుకోవాలి.

ఆతర్వాత 30 రోజుల లోపల రాష్ట్ర అథారిటీకి అప్పీలు చేసుకోవాలి.

రాష్ట్ర అథారిటీ నిర్ణయమే చివరి నిర్ణయం అవుతుంది.

**డి. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ రికవరీ చట్టం - 1864**

- ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ రికవరీ చట్టం 1864, ప్రజల నుండి రావలసిన ప్రభుత్వ బకాయిలు మరియు ఇతర మొత్తాలు రాబట్టుటకు వీలు కలిగిస్తున్నది.

- ఈ చట్టంలోని సెక్షన్ 52(ఎ) ప్రకారము బ్యాంకులకు మరియు నోటిఫైడ్ సంస్థలకు (పబ్లిక్ బాడీస్) చెల్లించవలసిన మొత్తాలు రాబట్టవచ్చును.

- సెక్షన్ 52(బి1) ప్రకారముమొండి బకాయిదారుల నుండి వ్యక్తులకు రావలసిన మొత్తాలు రాబట్టవచ్చును.

సెక్షన్ 52 ప్రకారము రాష్ట్ర ప్రభుత్వమునకు రావలసిన బకాయిలు మొదలగు వాటిని కూడా ఈ చట్టం ద్వారా రాబట్టవచ్చు. స్థానిక సంస్థలకు బకాయిపడిన ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఆస్తి పన్నులు మున్నగు వాటిని కూడా ఈ చట్టం ద్వారా కోర్టులలో దావా వేసి వసూలు చేసుకొనవచ్చును.

1. చరాస్తులు జప్తుచేసి అమ్మడం
2. స్థిరాస్తులు జప్తుచేసి అమ్మడం
3. బకాయిదారుని లేదా జామీనుదారుని అరెస్టు చేయడం

ఆర్థిక సంవత్సరం ఫసలీ ముగింపునాటికి ఎంత బకాయి వున్నదో దానికి 6% వడ్డీతో కలిపి చెల్లించవలసి ఉండును (సె.7).

**చరాస్తుల జప్తు మరియు అమ్మకం (సెక్షన్-8) ప్రకారం ఈ క్రింది నియమాలు పాటించవలెను :**

- బకాయిదారుని ఆస్తులు జప్తుచేయుట కొరకు ఫారమ్ నెం.1లో గ్రామ రెవెన్యూ అధికారికి అధికారమిచ్చుచూ డిమాండు నోటీసు జారీ చేయవలెను.

- నోటీసు జారీ చేసిన వెంటనే బకాయిదారుడు ఫారమ్ నెం.1లో సూచించిన మొత్తం చెల్లించనట్లయితే గ్రామ రెవెన్యూ అధికారి బకాయి రాబట్టుకోగలిగిన విలువ కలిగిన చరాస్తులు జప్తు చేయవచ్చును.

- జప్తు సూర్యోదయం తరువాత సూర్యాస్తమయమునకు ముందు చేయవలెను.

- జప్తు చేయకూడని వస్తువులు

  > బట్టలు, వంటపాత్రలు, పడక వస్తువులు (బెడ్డింగ్), స్త్రీల వ్యక్తిగత ఆభరణములు (మంగళ సూత్రం)

  > నాగళ్ళు, వ్యవసాయ పరికరములు (ట్రాక్టర్) కాడెద్దులు, ఆ సంవత్సర వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు మరియు ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించిన ఇతర వస్తువులు.

- పోలీస్ ఆఫీసర్ సమక్షంలో నివాస గృహం తలుపులు తెరిపించడం, స్త్రీలు గదిలో వున్నచో వారికి సరైన ఏర్పాట్లు చేసిన తరువాత ఆ గది తెరిపించాలి.

- వస్తువులు జప్తు చేసిన వెంటనే ఫారమ్ నెం.2లో జాబితా తయారు చేసి డిమాండు నోటీసు మరియు జాబితా ఇతరత్రా నేరుగా

బకాయిదారునికి అందజేసి వారికి అందజేసినట్లుగా ధృవీకరణ పత్రాలు వెంటనే తహశీల్దారు గారికి పంపవలెను. జప్తు చేసిన వస్తువుల అమ్మకానికి తహశీల్దార్ తేదీ నిర్ణయించును (సెక్షన్9).

జాబితా ఫారమ్ నెం.2 అందుకున్న వెంటనే తహశీల్దార్ వస్తువుల అమ్మకానికి సమయం, తేదీ, స్థలము నిర్ణయిస్తూ నోటీసు జారీ చేస్తారు. ఆ నోటీసు ప్రత్యేకమైన స్థలాల్లో అంటిస్తూ సంబంధిత గ్రామములో దండోరా ద్వారా తెలియజేయవలెను (సెక్షన్ 22) జప్తుకు, వేలమునకు మధ్య 15 (క్లీన్ డేస్) రోజుల వ్యవధి ఉండాలి.

ఒకవేళ బకాయిదారుడు అమ్మకానికి నిర్ణయించిన తేదీ ముందు రోజు సూర్యాస్తమయం లోపల చెల్లించినట్లైతే జప్తుదారు ఆమొత్తం తీసుకుని జప్తు చేసిన వస్తువులు అతనికి అప్పగించవలెను (సెక్షన్ 10).

అలా జరగని పక్షంలో హెచ్చు పాటదారునికి ఇవ్వడం జరుగుతుంది. (సెక్షన్ 23). పాట మొత్తం చెల్లించవలసిన మొత్తం కంటే ఎక్కువ వున్నచో బాకీపోను ఎక్కువగావున్న మొత్తము బకాయిదారునికి చెల్లిస్తారు. ఒకవేళ పాటదారు లేదా కొనుగోలుదారుడు అమ్మకపు నోటీసు నందు నిబంధనల ప్రకారం చెల్లించకపోతే దానిని మొదట పాటదారు ఖర్చులతో తిరిగి అమ్మకానికి పెడతారు. రెండవపాటలో మొదటిపాట కంటే ఎక్కువ మొత్తము వస్తే ఆ మొత్తము మొదటి పాటదారునికి చెందుతుంది (సెక్షన్ 24).

చరాస్తులలో నిర్వహణ అవసరమైన వస్తువులు, (సెక్షన్ 23ఎ) పంటలు, ఇతర వస్తువలు త్వరగా అమ్మడానికి ఏర్పాటు చేయాలి. మరియు నిర్వహణా ఖర్చు యజమానిచేగానీ, (అమ్మిన తరువాత వచ్చే మొత్తం నుండిగాని) భరించబడును (పంటకోత, పశువుల దానా వంటి ఖర్చులు).

### (బి) స్థిరాస్తుల జప్తు మరియు అమ్మకం

చిన్న చిన్న బకాయిల వసూలు సందర్భములో ముందుగా చరాస్తులు జప్తు చేయడం జరుగుతుంది. అవి చాలనపుడు స్థిరాస్తులు (భూములు మొ॥) జప్తు చేయవలసి వచ్చినప్పుడు తహశీల్దార్ భూమి పూర్తి వివరాలతో ఫారమ్ నెం.4 జారీ చేయాలి. సెక్షన్ 27 & బి.ఎస్.వో. 41(15)లో గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలి. ఎవరైనా కౌలుదారు, తనఖాదారు, అనుభవదారు అటాచ్ చేసిన భూమిపై ఆసక్తి కలిగినవారు అమ్మకం ముందురోజు సూర్యాస్తమయానికి పూర్వం బకాయి, వడ్డీ, ఖర్చులు మొత్తం చెల్లించి భూమి విడిపించుకోవచ్చు (సెక్షన్ 35&37).

జడ్జిమెంట్‌కు ముందుగాని తరువాత గానీ కోర్టు అటాచ్‌మెంట్ వున్న భూములు కూడా రెవెన్యూ బకాయిల రికవరీ కొరకు అటాచ్ చేయవచ్చును. అట్టి అటాచ్‌మెంట్ చేయవలసిన భూముల పంటల వివరాలను ముందుగా కోర్టువారికి నోటీసు ద్వారా తెలియపరచాలి.

**రెవెన్యూ అధికారులు అమ్మడానికి ముందే ఈ క్రింది విషయాలు గమనించాలి లేదా జ్ఞప్తిలో వుంచుకోవాలి**

భూమి సర్వీసులో వున్న మిలిటరీ వ్యక్తులకు చెందినవైనచో కమాండింగ్ ఆఫీసర్ ద్వారా తహశీల్దార్ విషయమును సంబంధిత వ్యక్తికి తెలియజేయాలి. రెండు నెలల లోపు బకాయిలు చెల్లించకపోతే భూమి అమ్మడానికి పెట్టవచ్చు. అలాంటి భూమి అమ్మడానికి ముందు కలెక్టర్ గారి నుండి ప్రత్యేక అనుమతి తీసుకోవాలి (బి.ఎస్.వో.4) భూమి రిజర్వు ఫారెస్ట్‌లో వున్నా, సరిహద్దులలో వున్నా జిల్లా ఫారెస్ట్ అధికారి గారికి నోటీస్ ఇవ్వవలెను (బి.ఎస్.వో.42 (ఎ)).

**స్థిరాస్తుల అమ్మకంలో పాటించవలసిన విధానం : (సెక్షన్ నెం. 361-47)**

- భూమి అమ్మకపు నోటీసు ఫారం నెం.7లో ఇంగ్లీషు, తెలుగులో సమయము, తేదీ, స్థలము, అమ్మకపు నియమ నిబంధనలు, విధి విధానాలు తెలియజేస్తూ అమ్మకపు తేదీకి కనీసం ఒక నెల ముందు కలెక్టర్ ఆఫీసు, తహశీల్దార్ కార్యాలయము, పోలీసు స్టేషన్ మరియు అటాచ్ చేసిన భూమిలో స్పష్టంగా కనబడేలాగ నోటీసులు వుంచాలి.
- అమ్మకపు తేదీకి కనీసం 15 రోజుల ముందు ఫారమ్ 7ఎను తహసీల్దార్ జారీ చేయవలెను. అది స్థానిక భాషలో జిల్లా గెజిట్‌లో ప్రచురించవలెను.
- ఒకవేళ బాకీదారు పైతేదీకి ముందే మరణించినట్లైతే ఆ భూమిని చనిపోయిన వ్యక్తికి చెందిన చట్టపరమైన వారసులకు బదిలీ చేయుటకు తక్షణ చర్యలు తీసుకొనవలెను. తరువాత ప్రక్రియ మొదలు పెట్టవలెను (బి.ఎస్.వో.41 (11)).
- భద్రతా కారణాలు, లేదా నిబంధనలు ఉల్లంఘించబడినచో (వేలం) అమ్మకం వాయిదా వేయవచ్చు (సెక్షన్ 47).
- భూమికి రావలసినంత ధర రాదని అనుమానం కలిగి, ఆధారాలు వున్నట్లైతే లేదా విశ్వసనీయంగా తెలిపినట్లైతే కలెక్టరు గారిచే నియమించబడిన అధికారి గవర్నమెంటు తరపున వేలం పాడవచ్చును.
- హెచ్చుపాటదారు నిర్ణయించిన సమయంలోపల డబ్బు చెల్లించకపోతే సంబంధిత పాటదారు ఖర్చులతో తిరిగి వేలం పాట నిర్వహించబడును. ఈ అమ్మకంలో మొదటి అమ్మకము కంటే ఎక్కువ మొత్తం లభిస్తే ఆ మిగులు మొత్తం మొదటి పాటదారునకు చెందుతుంది.

  రెవెన్యూ డివిజనల్ అధికారి ఈ అమ్మకం నిర్వహిస్తారు. ఈ భూమిపై ఆసక్తి కలిగిన వారెవరైనా దానిని రీసేల్ చేయదలచిన తేదీ నుండి 30 రోజుల లోపు కలెక్టర్ గారికి దరఖాస్తు చేయాలి. (సెక్షన్ 27ఎ).
- సబ్ ట్రెజరీలో 5% కొనుగోలు రుసుము డిపాజిట్ చేయాలి.
- రెవెన్యూ వడ్డీ మరియు అమ్మకం విలువకు సరియగు మొత్తాన్ని డిపాజిట్ చేయాలి.

- ఆ వ్యక్తి సెక్షన్ 37(ఎ) క్రింద దరఖాస్తు చేయదలచి, సెక్షన్ 38 క్రింద గతంలో చేసిన దరఖాస్తును ఉపసంహరించుకోవాలి.

అమ్మకాన్ని నిలుపుదల చేయాలని భావించినట్లయితే, అట్టి అమ్మకం జరిగిన 30 రోజుల లోపు, ఆ అమ్మకం చట్టరీత్యా చెల్లదని అందులో అవకతవకలు జరిగాయని సాక్ష్యాధారాలతో రెవెన్యూ డివిజనల్ అధికారికి దరఖాస్తు చేసిన యెడల రెవెన్యూ డివిజనల్ అధికారి విచారణలో అది వాస్తవమని రుజువు అయితే అట్టి లావాదేవీలను నిలుపుదల చేసి, తాజాగా వేలంపాటకు ఆదేశించవచ్చు (సెక్షన్ 38(1) & (2)).

సెక్షన్ 37(ఎ) లేదా సెక్షన్ 38 క్రింద అర్హమైన దరఖాస్తులు లేనప్పుడు కొనుగోలుదారుడు 30 రోజుల గడువు లోపల లేదా పెంచిన గడువు లోపల కొనుగోలు మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. డబ్బు జమ చేసిన తరువాత అట్టి కొనుగోలును ధృవీకరించి, రెవెన్యూ రికార్డులలో నమోదు చేయబడును, మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ఆ కొనుగోలును ధృవీకరిస్తూ సెక్షన్ 38 క్రింద ఫారం - 8లో ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. కొనుగోలుదారు పేరు, కొనుగోలు చేసిన తేదీతో పాటు, ఫారం - 10లో ప్రకటనను సంబంధిత గ్రామంతోపాటు, మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం మరియు జిల్లా గెజిట్ పత్రంలో ప్రచురించాలి.

కొనుగోలును ధృవీకరిస్తూగానీ లేదా రద్దుపరుస్తూగానీ రెవెన్యూ డివిజనల్ అధికారి వెలువరించే ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ తనకు తానుగాకానీ లేదా ఇతరుల అభ్యర్థన మేరకుగానీ జారీ చేయు రివిజన్ ఉత్తర్వులకు లోబడి ఉంటుంది. (బి.ఎస్.వో.41(31).

రాష్ట్ర ప్రభుత్వం గానీ లేదా సి.సి.ఎల్.ఏ.వారు గానీ తమకు తాముగా గానీ లేదా ఇతర వ్యక్తుల అభ్యర్థన మేరకు గానీ అమ్మకపు లావాదేవీల రికార్డులను, పత్రాలను పరిశీలించి సముచిత ఉత్తర్వులను జారీ చేయవచ్చు (సెక్షన్ 67 (ఎ).)

**(సి)బకాయిదారుని లేదా సంబంధిత జామీనుదారుని అరెస్టు లేదా నిర్భందం**

బకాయిదారు నుంచి రెవెన్యూ బకాయిలు మరియు దానిపై వడ్డీ ఇతర రుసుములు, సంబంధిత ఆస్తిని అమ్మకం ద్వారా కూడా రాబట్టే వీలుకాని పక్షంలో, రెవెన్యూ డివిజనల్ అధికారి వారు బకాయిదారుడు కావాలనే బకాయిల ఎగవేతకు ప్రయత్నిస్తున్నట్లు, అతని ప్రవర్తన అనుమానాస్పదముగా వున్నదని భావించినచో బకాయి ఎగవేతదారునికి లేదా అతని జామీనుదారునికి (మహిళ కాకూడదు) ఈ క్రింది నిబంధనలకు లోబడి 2 సం॥ వరకు జైలు శిక్ష విధింపచేయవచ్చు).

- బకాయిలు రూ. 500/-లకు మించకుండా - శిక్ష 6 నెలలకు మించరాదు.
- బకాయిలు రూ. 50/-లకు మించని పక్షంలో - శిక్ష 2 నెలలకు మించరాదు.

కానీ శిక్ష వేసినా కూడా, బకాయిదారుడు బకాయిలను చెల్లించే తీరవలెను. సెక్షన్ 48 క్రింద అరెస్టు గావించినప్పుడు సెక్షన్ 49 క్రింద తెలియపరచిన విధానాన్ని పాటించాలి, ఫారం -2లో వారంట్‌ను జారీ చేయాలి. సెక్షన్ 52 ఎ(2), ఎ.పి.ఆర్.ఆర్. చట్టం క్రింద వసూలు చేసిన సొమ్ముకు, 10% కలెక్షన్ ఛార్జీలను “0029 LK 800 Other Receipts - SH 00 Collection of payment rendered” అను పద్దుకు జమచేయాలి.

**ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సమన్ల చట్టం (యాక్ట్ 3, 1969)**

తమ విచారణలో వున్న ఏదైనా అంశమునకు సంబంధించి సాక్ష్యము ఇచ్చుటకుగాను మరియు సాక్ష్యముతో పాటు, ఏదైనా పత్రాన్ని, రుజువును సమర్పించుటకుగాను సంబంధిత వ్యక్తిని తమ ఎదుట హాజరుకమ్మని ఫారం-1 ద్వారా సమన్లు జారీ చేయు అధికారం కలెక్టర్, సబ్-కలెక్టర్‌కు, అసిస్టెంట్ కలెక్టర్‌కు, తహశీల్దార్‌లకు మరియు డిప్యూటీ తహశీల్దార్‌లకు వున్నది. కేవలం పత్రం లేదా వస్తువును సమర్పించుటకు మాత్రమే అయిన యెడల ఫారం-2లో సమన్ల జారీ చేయాలి. అట్టి సమన్లు పొందిన వ్యక్తి లేదా వ్యక్తులు అనారోగ్యం చేతకానీ, వికలత్వం వలన కానీ లేదా వారి హోదాపరంగా గానీ లేదా వారి లింగపరంగా కానీ స్వయంగా సమన్లు జారీ చేయు అధికారి ముందు హాజరు కాలేని పక్షంలో అట్టి వ్యక్తి లేదా వ్యక్తులు హాజరును మినహాయించి తన ఆధీన అధికారి ద్వారా వారిని విచారించునట్లు ఆదేశించవచ్చు.

మూడవ వ్యక్తి ప్రోద్బలముతో సమన్లు జారీ చేయాల్సి వచ్చిన సందర్భములో అట్టి మూడవ వ్యక్తి తన దరఖాస్తుపై సమన్లు జారీ చేయబడినది ఒక్కరే అయినచో రూ. 1.00 మరియు ప్రతి అదనపు వ్యక్తికి అదే గ్రామంలో అయితే 50 పైసలు కోర్టు ఫీజు స్టాంపులు అంటించాలి.

సాక్ష్యం ఇచ్చుటకు సమన్లు పొందిన వ్యక్తులు హాజరైనపుడు వారికి రానుపోను ఛార్జీలు మరియు అలవెన్సులు ఇవ్వాలి వారు ప్రయాణించు దూరము 8 కి.మీ.లోపు వున్నా మరియు హాజరు అయిన సమయము 6 గం॥ లోపల వున్నా వారికి ఎలాంటి ప్రయాణభత్యం, ఇతర అలవెన్సులు ఇవ్వనవసరం లేదు.

సమన్లు జారీ చేయుటకు దరఖాస్తు చేయు వ్యక్తే సాక్ష్యులకు చెల్లించాల్సిన ప్రయాణభత్యం, ఇతర భత్యాలను సమన్లు జారీ చేయుటకు ముందే డిపాజిట్ చేయాలి.

**సి.డి.పి.ఎ.**

Printed & Published by: G.D. Priyadarshini, Director, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : G.D. Priyadarshini**



**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న రోజువారీ కార్మికులు**




**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గూర్చి భాగవత రీతిలో ప్రచారం చేస్తున్న కళాకారులు - వీక్షిస్తున్న రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు**

Regd. No. HSE/929/2014-2016 Sthanika Palana RNI No. APTEL/27888/2009
Published on 02-06-2014 No. AP/HSE-03/WPP/2013-2014

# సౌరశక్తి వినియోగం గ్రామ వికాసానికి తార్కాణం





తాజా సమాచారం కోసం www.apard.gov.in

మరియు YouTube facebook /amrapard

టోల్ ఫ్రీ నెం.: 1800 425 7070